తెలంగాణ

తెలుగు జాతీయ దినపత్రిక

# తెలుగు-వెలుగు

ప్రతిక్షణం ప్రజల పక్షం






సంపుటి :02, సంచిక : 322 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శనివారం మార్చి 01, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur





- దేశ ప్రగతి, రక్షణకు నూతన ఆవిష్కరణలు అవసరం
- గచ్చిబౌలిలో నేషనల్ సైన్స్‌డే ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

# దేశ రక్షణలో హైదరాబాద్ కీలకం

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలుగు వెలుగు):** దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఎగ్జిబిషన్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి ఏటా లక్షకుపైగా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లు, ముఖ్యంగా కంప్యూటర్ సైన్స్ చదివి, అమెరికాకు వివరాలు 2లో

# కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే

- విభేదాలు అన్నవి ఉత్తిమాటలేనన్న మీనాక్షి
- లేక్‌వ్యూలో మీనాక్షిని మర్యాదపూర్వకంగా కలిసిన సీఎం



**హైదరాబాద్, 28(తెలుగు వెలుగు):** పార్టీలో ఎలాంటి అంతర్గత విభేదాలు లేవు.. మా పార్టీలోనే ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉందని కాంగ్రెస్ పార్టీ కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ అన్నారు. తెలంగాణలో పనిచేసే అవకాశం వచ్చింది.. పీసీసీ చీఫ్, సీఎం, ఇతర నేతలు, కార్యకర్తలను కలుపుకొని పనిచేస్తానన్నారు. పార్టీ పటిష్టతకు, రాజ్యాంగ పరిరక్షణకు అందరం కలిసి పనిచేస్తామన్నారు. పార్టీ అధిష్టానం ఇచ్చిన బాధ్యతలను నెరవేరుస్తానని చెప్పారు. రాహుల్ గాంధీ ఆలోచనలను ప్రజల్లోకి తీసుకెళ్లథానికి కృషి చేస్తానన్నారు. శుక్రవారం లేక్‌వ్యూలో వివరాలు 2లో

# సొరంగ ప్రమాదంలో 8 మంది సజీవ సమాధి

- అత్యాధునిక రాడార్‌తో గుర్తించిన అధికారులు
- బురదలో కూరుకు పోయిన వారి శవాలు
- బయటకు తీసుకుని వచ్చేందుకు శ్రమిస్తున్న సిబ్బంది



**నాగర్‌కర్నూలు,ఫిబ్రవరి28(తెలుగు వెలుగు):** శ్రీశైలం లిఫ్ట్ బకింగ్ కెనాల్ టన్నెల్‌లో చోటుచేసుకున్న ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మృతుల్లో ఆరుగురు కార్మికులు, ఇద్దరు ఇంజనీర్లు ఉన్నారు. ప్రమాదం జరిగినప్పటి నుంచే అధికారులు, రెస్క్యూ బృందాలు రంగంలోకి దిగి క్షతగాత్రుల ఆచూకీ కోసం గాలిస్తున్నారు. మట్టిలో వారు మూడు మీటర్ల లోతులో కూరుకుపోయినట్లు అధునాతన పరికరాలు సూచించాయి. వీరు బతికి వివరాలు 2లో



# 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

**భద్రతా ఏర్పాట్లపై అధికారులతో సిఎస్ సమీక్ష**

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలుగు వెలుగు):** మార్చి 2వ తేదీన రాష్ట్రంలో ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌కడ్ పర్యటిచనున్నారు. ఈ సందర్భంగా తగిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉన్నతాధికారులతో శుక్రవారం సచివాలయంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ అన్ని శాఖలు సమన్వయంతో వివరాలు 2లో

# మామునూరు ఎయిర్‌పోర్టుకు రెక్కలు

- విమానాశ్రయ విస్తరణకు కేంద్రం ఆమోదం
- ఉత్తర్వులు జారీ చేసిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు



**న్యూఢిల్లీ,28(తెలుగు వెలుగు):** వరం గల్ నగర ప్రజలకు కేంద్రం శుభవార్త అందించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఎయిర్‌పోర్ట్ కలనినెరవేర్చింది. వరంగల్ జిల్లాలోని మామూ నూర్‌లో విమానాశ్రయ అభివృద్ధికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి ఇవ్వడంపై సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి కొండ సురేఖ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. శంషాబాద్ నుంచి 150 కిలోమీటర్ల దూరంలో మరో ఎయిర్‌పోర్టు ఉండరాదని జిఎంఆర్ సంస్థ గతంలో ఒప్పందం చేసుకుంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం, రామ్మోహన నాయుడు జరిగిన చర్చల తర్వాత జిఎంఆర్ వివరాలు 2లో

# రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్



**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలుగు వెలుగు):** రాష్ట్రంలో పాలన అస్తవ్యస్తంగా మారిందని, ఏరంగం సంతోషంగా లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్టకు చేరిందని అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదం పొందుతున్నారని కేటీఆర్ నిప్పులు చెరిగారు. హెలికాప్టర్ యాత్రలు చేస్తూ.. చేపకూర విందులతో ఎంజాయ్ చేస్తున్నారంటూ కాంగ్రెస్ మంత్రులపై కేటీఆర్ విరుచుకుపడ్డారు. హాస్టల్ విద్యార్థులకు మాత్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని దుస్థితిలో రేవంత్ ప్రజా ప్రభుత్వం ఉందన్నారు. "అన్నం వండలేదు గుడిలో తినండి" అని నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు ఆదేశాలు ఇవ్వడం దారుణమన్నారు. కొండనాగులలోని ఎస్టీ బాలుర హాస్టల్‌లో శివరాత్రి పండుగ రోజు 380 మందికి గాను 200 మంది వివరాలు 2లో

# మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్


- దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం
- ఫిక్కీ సదస్సులో మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



**హైదరాబాద్,28(తెలుగు వెలుగు):** రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ఎమ్మెల్యేలు, పారిశ్రామికవేత్తలు, అధికారులతో కూడిన ప్రత్యేక బృందాన్ని నియమిస్తాం. వివరాలు 2లో

# కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

- పిటిషనర్ల వినతి స్వీకరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం



# భాజాపా పాలనలో అణచివేత విధానాలు

- పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్



# కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

- ప్రాజెక్టుపై కిషన్‌రెడ్డిని, ప్రధానిని కలిసిన విషయాన్ని గుర్తుచేసిన రేవంత్
- మెట్రో విస్తరణకు ఐదు కారిడార్ల ప్రతిపాదలను చేశామని వివరణ
- తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని లేఖలో పేర్కొన్న సీఎం



**హైదరాబాద్,28(తెలుగు వెలుగు):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి 9 పేజీల లేఖ రాశారు. 'తెలంగాణ రాష్ట్రానికి ప్రాజెక్టుల మంజూరులో కేంద్ర క్యాబినెట్ మంత్రిగా మీ బాధ్యతను గుర్తు చేయడం కోసం లేఖ' అని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రాలకు ప్రాజెక్టుల మంజూరులో సీఎం రేవంత్ రెడ్డి అవగాహన రాహిత్యంతో మాట్లాడుతున్నారన్న వ్యాఖ్యలు పూర్తి బాధ్యతారాహిత్యమని, తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. కేంద్ర మంత్రిగా తెలంగాణకు కిషన్ రెడ్డి ఏం చేశారో వివరాలు 2లో

## హరీశ్‌రావుపై మరో కేసు నమోదు

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలుగు వెలుగు):** బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్‌రావుపై మరో కేసు నమోదు అయింది. బాచుపల్లి పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. హరీష్‌రావు, ఆయన అనుచరులు బెదిరిస్తున్నారని కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ బాచుపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఏ -1 గా వంశీ కృష్ణ, ఏ -2 గా హరీష్‌రావు, ఏ-3 సంతోష్‌కుమార్, ఏ-4గా పరుశురాములు పేర్లు చేర్చారు. బీఎస్ఎన్ యాక్ట్‌ప్రకారం కేసు నమోదు చేసిన బాచుపల్లి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## బాబూ రాజేంద్రప్రసాద్‌కు సిఎం రేవంత్ నివాళి

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలుగు వెలుగు):** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ తొలి రాష్ట్రపతి డాక్టర్ బాబు రాజేంద్ర ప్రసాద్ వర్ధంతి సందర్భంగా జాతి ఆయనకు నివాళి అర్పించింది. రాజ్యాంగపరిషత్ ఛైర్మన్‌గా, స్వతంత్ర భారత తొలి రాష్ట్రపతిగా ఆయన జాతికి సేవ చేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటించారు. ఆబూ సేవలను స్మరించుకున్నారు.

## 2న నగరంలో ఉపరాష్ట్రపతి పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

పని చేస్తూ తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆమె సూచించారు. కాగా ఉపరాష్ట్రపతి హైదరాబాద్ లోని ఐఐటిని సందర్శించి అక్కడి అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులతో ముచ్చటిస్తారని సిఎస్ తెలియజేశారు. అనంతరం నగరంలోని ఓ ప్రైవేట్ కార్యక్రమంలో కూడా పాల్గొని అదే రోజు తిరిగి న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు చేయాలని పోలీసు శాఖకు సి.ఎస్ సూచించారు. ఆర్ అండ్ బి శాఖ, పోలీసు శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వైద్యారోగ్య శాఖకు అర్హులైన వైద్యులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. అదేవిధంగా, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని ఇంధన శాఖకు చెప్పారు. ఈ సమావేశంలో హోం స్పెషల్ చీఫ్ సెక్రటరీ రవిగుప్తా, ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, పొలిటికల్ సెక్రటరీ రఘునందన్ రావు, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎస్ హరీష్, హైదరాబాద్, సంగారెడ్డి కలెక్టర్లు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయి.

## రాష్ట్రంలో అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన : కేటీఆర్


(మొదటి పేజీ తరువాయి)

విద్యార్థులు ఉన్నారు. అయితే మధ్యాహ్న భోజనం గుడిబండ శివాలయంలో చేసే అన్నదానానికి వెళ్ళి తినాలని, రాత్రి భోజనం కోసం వీరం రామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని విద్యార్థులకు చెప్పి హాస్టల్ సిబ్బంది వంట చేయడం మానేశారని కేటీఆర్ తెలిపారు. భోజనం కోసం అంత దూరం నడిచి వెళ్ళే ఓపిక లేక విద్యార్థులు పస్తులు ఉన్నారని కేటీఆర్ పేర్కొన్నారు. పండగ పూట విద్యార్థులకు కనీసం భోజనం పెట్టకుండా, అన్ని కిలోమీటర్లు నడుచుకుంటూ వెళ్ళి తినమని చెప్పడం ఏంటి అని విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పండగపూట విద్యార్థులను పస్తులుంచడమే ప్రజాపాలనా అని కేటీఆర్ ప్రశ్నించారు.

## భాజాపా పాలనలో అణచివేత విధానాలు

### - పిసిసి విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలుగు వెలుగు):** సమాజంలో అన్ని వర్గాలకు స్వేచ్ఛ, స్వాతంత్య్రం ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. భాజపా పాలనలో దేశంలో అన్ని విధాలుగా అణచివేత కొనసాగుతోందని ఆరోపించారు. గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన పీసీసీ విస్తృత స్థాయి సమావేశంలో ఉత్తమ్ మాట్లాడారు. ఇప్పుడు జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమం అవసరమని వివరించారు. రాష్ట్రంలో కులగణన, ఎస్సీ వర్గీకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. కుటుంబ సర్వేలో పాల్గొనని కేసీఆర్ కుటుంబం కూడా సామాజిక న్యాయం గురించి మాట్లాడుతోందని ఎద్దేవా చేశారు. ఏడాది కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని.. ప్రచారం చేయడంలో కొంత వెనుకబడిపోయామని తెలిపారు. దేశం మొత్తంలో తెలంగాణలోనే ఈ ఏడాది ఎక్కువ ధాన్యం పండించినట్లు పేర్కొన్నారు. అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని.. ఇవన్నీ జనంలోకి తీసుకెళ్లి ప్రచారం చేసుకోవాలని వివరించారు. పీసీసీ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు పాల్గొన్నారు.



## దేశ రక్షణలో హైదరాబాద్ కీలకం

(మొదటి పేజీ తరువాయి)

వెళ్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. వారిలో దేశభక్తితో, దేశ రక్షణ ప్రాధాన్యతనలు వివరించడానికి ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణ నుంచి కేవలం ఐటీ ప్రొఫెషనల్స్ మాత్రమే అమెరికాకు వెళ్లకుండా, దేశ రక్షణ రంగానికి అవసరమైన సమర్థవంతమైన ఇంజినీర్లు అందించేందుకు ప్రయత్నిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. దేశ రక్షణ కోసం అవసరమైన ఇంజినీర్లను తయారుచేయడం మరింత ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. స్వాతంత్ర్యానికి ముందు, ఆ తర్వాత కూడా హైదరాబాద్‌లో బీడీఎల్, హెచ్ఏఎల్, మిదాని, డీఆర్‌డీఓ వంటి అనేక సంస్థలు దేశ రక్షణ కోసం ఉత్పత్తి రంగంలో విశేషంగా పని చేస్తున్నాయని తెలిపారు. దేశ రక్షణ రంగానికి హైదరాబాద్, బెంగళూరు ముఖ్య కేంద్రాలుగా ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. గతంలో మీతో చర్చించినట్లుగా హైదరాబాద్-బెంగళూరు డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌గా ప్రకటించాలని.. తద్వారా భారీగా పెట్టుబడులు వస్తాయని అన్నారు. రాకెట్ తయారీ సహా ఆకాశ మార్గం (స్కై రూట్) వంటి స్టార్టప్‌లు అభివృద్ధి చెందుతాయని.. అందుకోసం కేంద్ర ప్రభుత్వ సహకారం, మద్దతు అవసరమని తెలిపారు. రక్షణ రంగంలో భారతదేశాన్ని నంబర్ వన్ స్థాయికి తీసుకెళ్లేందుకు తాము ప్రయత్నిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కాంగ్రెస్‌లో అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువే

(మొదటి పేజీ తరువాయి)

బసలచేసిన ఆమెను సిఎం రేవంత్, మంత్రి పొన్నంలు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీలో అంతర్గత రాజకీయాలు లేవు.. ప్రజాస్వామ్యం కాంగ్రెస్ లో ఎక్కువ..పార్టీలో భిన్నాభిప్రాయాలు ఉంటాయి.. అందరి అభిప్రాయాలకు సముచితస్థానం కల్పిస్తూ ముందుకెళ్తామన్నారు. తెలంగాణను సోనియా గాంధీ ఏ ఉద్దేశ్యంతో ఏర్పాటు చేశారో..ఆ లక్ష్యాన్ని ముందుకు తీసుకెళ్తామన్నారు. ఇక కొత్త ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ చాలా సాదా సీదా వ్యక్తి. దిల్ కుష్ తో కార్యాలయ బయట కార్యకర్తలను కలిసి విష్ చేశారు. బొకేలు ఇస్తుంటే నిరాకరించారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్ బ్రహ్మచారిణి. చాలా సాదా సీదాగా ఉంటారు. అత్యవసర మీటింగులకు, రాహుల్ ఇతర రాష్ట్రాల్లో ఉన్నప్పుడు అత్యవసర పిలుపు వస్తే మినహా ఆమె విమాన ప్రయాణం చేయరని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ఆమె ఇడ్లీయే ఆమె బ్రేక్ ఫాస్ట్, లంచ్, డిన్నర్ అని తెలుస్తోంది. కేవలం రెండు జతల బట్టలే వాడుతారని అంటున్నారు. స్వాగతాలు, సన్మానాలు, బొకేలకు చాలా దూరంగా ఉంటారు. శనివారం మౌన వ్రతం పాటిస్తారు. గాంధేయ సిద్ధాం తంలో భాగం. ఆ రోజు ఎవరితో మాట్లాడరని, కేవలం సంజ్ఞల తోనే నడిపిస్తారని అంటున్నారు. కాన్వాయ్ ప్రయాణానికి దూరం సాధారణంగా ఆమె ఆటోలో వెళ్లేందుకు ప్రయార్టీ ఇస్తారు. ఎక్కడై నా రాత్రి బస చేయాల్సి వస్తే సొంత ఖర్చులతో మాజీ ఎంపీ హోదాలో ప్రభుత్వ అతిథి గృహంలో ఉంటారు. ఈ నేపథ్యంలో ఇవ్వాళ రాత్రి కూడా దిల్ కుశా గెస్ట్ హౌస్ లో ఆమె బస చేయ నున్నారు. ఇందుకోసం ఆమె నేరుగా ఆన్ లైన్ లోనే రూ. 50 చెల్లించి ఓ గదిని బుక్ చేసుకున్నారు. గ్రూప్ మీటింగులు తప్ప పర్సనల్ మీటింగ్స్ కు దూరం. సమయ పాలన కచ్చితంగా పాటిస్తారు.

## మామునూరు ఎయిర్‌పోర్టుకు రెక్కలు

(మొదటి పేజీ తరువాయి)

సంస్థ కూడా ఎలాంటి అభ్యంతరం లేదని తెలపింది. దీంతో విమానాశ్రయ పనులు చేపట్టేందుకు పౌర విమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ పరిధిలో 696 ఎకరాల స్థలం ఉంది. ఆ భూమికి అదనంగా మరో 253 ఎకరాల భూమి కొంత రన్‌వే విస్తరణ, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నేవిగేషన్ ఇన్‌స్ట్రుమెంట్ ఇన్‌స్టలేషన్ నిర్మాణాలు చేపట్టనున్నారు. ఈ మేరకు భూసేకర జరిపేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లను విడుదల చేసింది. రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు మామూనూరు ఎయిర్ పోర్ట్ ఆపరేషన్స్‌కి కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. జీఎంఆర్ అంగీకారం తెలపడంతో విమానాశ్రయం పనులు చేపట్టేందుకు పౌరవిమానయాన శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టాలని ఎయిర్ పోర్ట్ అథారిటీని రామ్మోహన్ నాయుడు ఆదేశించారు. మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అడ్డంకిగా ఉన్న 150 కి.మీ. ఒప్పందాన్ని జీఎంఆర్ సంస్థ విరమించుకుంది. నిజాం కాలంలో మామునూరు నుంచి వాయుదూత్ విమానాలు నడిచేవి. భారత్, చైనా యుద్ధ సమయంలో కీలక సేవలందించాయి. దాదాపు 32 ఏళ్ల కిందట మూతపడిన మామునూరు విమానాశ్రయానికి మళ్లీ 'రెక్కలు' రానున్నాయి. అప్పుడప్పుడు శిక్షణ ఎయిర్‌క్రాఫ్ట్‌లు నడుస్తున్న ఈ విమానాశ్రయం నుంచి మళ్లీ విమానం ఎగరనుంది. రాష్ట్ర ప్రభుత్వం చొరవతో మామునూరు ఎయిర్‌పోర్టు కల సాకారమైందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రావడంతో ఎయిర్‌పోర్టు పనులు వేగవంతం అవుతాయన్నారు. మామునూరు ఎయిర్‌పోర్టుకు కేంద్రం అనుమతి తెలపడం పట్ల మంత్రి కొండా సురేఖ హర్షం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డితో పాటు కేంద్ర పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు.

## కేబీఆర్ పార్కు విస్తరణ పనులపై హైకోర్టులో విచారణ

### ● పిటిషనర్ల వినతి స్వీకరించి తగు నిర్ణయం తీసుకోవాలని ఆదేశం

**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలుగు వెలుగు):** నగరంలోని కేబీఆర్ పార్కురహదారి విస్తరణకు సంబంధించి తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. రహదారి విస్తరణ వల్ల 306 ఇళ్లు, వ్యాపార సముదాయాలు కోల్పోతున్నామని రోడ్డు నెం 92లో ఉన్న కాలనీవాసుల పిటిషన్ వేశారు. 100 నుంచి 120 ఫీట్ల వరకు విస్తరణ చేపడుతున్నారనట్లు పిటిషనర్లు తెలిపారు. విరంచి ఆస్పత్రి చౌరస్తా నుంచి కేబీఆర్ పార్కు మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు విస్తరణ చేయాలని నిర్ణయించారని, రహదారి విస్తరణపై సీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చామని కాలనీవాసులు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇళ్లకు, వ్యాపార సముదాయాలకు మార్కింగ్ వేస్తూ భయాందోళనకు గురిచేస్తున్నారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రహదారికి మరోవైపు ప్రభుత్వ భూమియే ఉందన్నారు. అటువైపే పూర్తిగా విస్తరణ చేపడితే నష్టం తగ్గుతుందని పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. దీనిపై విచారించిన హైకోర్టు.. మరోసారి జీహెచ్ఎంసీ కమిషనర్‌కు వినతిపత్రం ఇవ్వాలని పిటిషనర్లను ఆదేశించింది. పిటిషనర్ల వినతిపత్రాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్‌కు న్యాయస్థానం ఆదేశిస్తూ.. పిటిషన్లపై విచారణ ముగించింది.



## 6న తెలంగాణ కేబినేట్ భేటీ

### ● పలు కీలక అంశాలపై చర్చ



**హైదరాబాద్,ఫిబ్రవరి28(తెలుగు వెలుగు):** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం మార్చి 6వ తేదీన నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశం జరుగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నారు. రాష్ట్రంలో రెండో దఫా కులగణన నిర్వహించిన నేపథ్యంలో వాటికి సంబంధించిన గణాంకాలపై కేబినెట్ చర్చించనుంది. అలాగే బిసిలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ మేరకు మార్చిలో ప్రత్యేకంగా అసెంబ్లీని సమావేశపరుస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే ఈ అంశాలపై కూడా మంత్రి మండలి చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అలాగే రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వారికి కొత్త రేషన్ కార్డుల పంపిణీ చేపట్టాలని సిఎం అధికారులను ఆదేశించారు. ఎన్నికల కోడ్ కారణంగా పలు జిల్లాల్లో ఈ విషయంలో తర్జనభర్జన జరుగుతోంది. మార్చి 3వ తేదీతో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుంది. దీంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై కేబినెట్‌లో చర్చించే అవకాశం ఉందని సమాచారం. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లుగా తెలిసింది.

## సొరంగ ప్రమాదంలో 8 మంది సజీవ సమాధి

(మొదటి పేజీ తరువాయి)

ఉంటారన్న ఆశతో చేపట్టిన పనులకు అవరోధాలు కలిగినా ముందుకు సాగారు. గ్రౌండ్ పెనట్రేటింగ్ రాడార్ మెషీన్ ద్వారా మట్టిలో కూరుకుపోయిన 5 మృతదేహాలు గుర్తించారు. ఈ 5 మృతదేహాలను వెలికి తీయడానికి మరి ంత సమయం పడుతుందని, కొన్ని మీటర్ల లోతు మట్టిలో మృతదేహాలు కూరుకు పోయి నట్లు తెలుస్తోంది. మిగతా ముగ్గురి మృత దేహాల కోసం గాలిస్తున్నారు .ప్రమాద స్థలం లో రక్షణ చర్యలను వేగవంతం చేసేందుకు నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రంగంలోకి దిగింది. భూమిలో కూరుకు పోయిన వారి స్థితిని తెలుసుకు నేందుకు ఆధునిక టెక్నాలజీని ఉపయోగి స్తోంది. జీరో గ్రావిటీ పెనట్రేటింగ్ రాడార్ టెక్నాలజీని ఉపయోగించి, భూమిలోకి తొలగిపోయిన వారిని గుర్తించేందుకు ప్రత్యేక బృందం శ్రమిస్తోంది. మిషన్ ఆధారంగా ఎన్జీఆర్ఐ బృందం టన్నెల్‌ను పూర్తిగా స్కాన్ చేసింది. దీని సాయంతో టన్నెల్‌లో ఐదు అనుమానాస్పద ప్రదేశాలను గుర్తించింది. ఈ ప్రాంతాల్లో శరీర నిఘా కోసం మార్కింగ్ నిర్వహించారు. రక్షణ బృందాలు ఆచూకీని కనుగొని, బాధితుల మృతదేహాలను వెలికితీసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి.

## మహిళల కోసం మినీ ఇండస్ట్రియల్ పార్క్

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక బృందం ఇచ్చే నివేదిక ఆధారంగా దళిత పారిశ్రామికవేత్తలకు మరింత ప్రయోజనం కలిగేలా చర్యలు తీసుకుంటామని శ్రీధర్‌బాబు తెలిపారు. ఫిక్కిలో నిర్వహించిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఎస్సీ, ఎస్టీ ఎంటర్‌ప్రైజెస్ సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో ఎస్సీ, ఎస్టీ మహిళా పారిశ్రామికవేత్తలకు 10 శాతం ప్రత్యేకంగా కేటాయిస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీలు ఎదిగితేనే సమాజం అభివృద్ధి చెందుతుంది. చేవెళ్ల డిక్లరేషన్‌లో దళితులకు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం కచ్చితంగా నెరవేరుస్తుంది. దళితుల అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేసే పార్టీ కాంగ్రెస్ మాత్రమే. ఓవైపు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతూనే.. మరోవైపు సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించాం. పారిశ్రామికవేత్తలకు రాయితీగా అందాల్సిన బకాయిలు రూ.4500 కోట్లకు పైనే ఉన్నాయి. వీటిలో రూ.2,200 కోట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకే రావాల్సి ఉంది. మేం అధికారంలోకి రాగానే ఈ బకాయిల చెల్లింపుపై దృష్టి సారించాం. వచ్చే నెలలో రూ.300 కోట్లు చెల్లిస్తాం. ఎక్కువ మంది కార్మికులకు ఉపాధి అందించే ఎంఎస్ఎంఈ ప్రత్యేక పాలసీ తీసుకొచ్చాం. స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేసి పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యమున్న మానవ వనరులను అందిస్తాం. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే వారికి ప్రభుత్వం అండగా ఉంటుంది. రుణాలు పొందటంలో ఔత్సాహిక ఎస్సీ, ఎస్టీ పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరిస్తాం. తమిళనాడు, కర్ణాటకలో పారిశ్రామిక విధానాలపై అధ్యయనం చేయడానికి కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు.

## కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి 9 పేజీల లేఖ

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి హైదరాబాద్ మెట్రో ఫేజ్, ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్), మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రైలు, డ్రైపోర్ట్ ఏపీలోని బందరు సీ పోర్టుకు గ్రీన్ ఫీల్డ్ రహదారి కీలకమని అన్నారు. వాటి నిర్మాణాలకు సంబంధించి అనుమతుల కోసం కేంద్ర ప్రభుత్వ విధివిధానాలను పూర్తిగా పాటిస్తున్నామని తెలిపారు. ఆయా ప్రాజెక్టుల సాధన కోసం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులతో పాటు మిమ్మల్ని (కిషన్ రెడ్డి) కలిసిన విషయాన్ని గుర్తు చేస్తున్నానని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మెట్రో ఫేజ్ -1 69 కి.మీ. నిర్మాణాన్ని ఉమ్మడి రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. మెట్రో రాకతో హైదరాబాద్ నగరంలో అభివృద్ధి పరుగులు పెట్టిందని, గత పదేళ్లలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో ఫేజ్-1 ప్రాజెక్ట్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, సీఎంగా తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత హైదరాబాద్ మెట్రో ఫేజ్-11 ప్రాజెక్టుపై పూర్తి స్థాయిలో దృష్టి సారించామని తెలిపారు. మెట్రో సేవలను విస్తరించడమే లక్ష్యంగా అయిదు కారిడార్లను ప్రతిపాదించామన్నారు. నాగోల్- రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం (36.8 కి.మీ.), రాయదుర్గం-కోకాపేట నియోపొలిస్ (11.6 3.2.), ఎంజీబీఎస్- చాంద్రాయణగుట్ట (7.5 కి.మీ.), మియాపూర్-పటాన్ చెరు (13.4 కి.మీ.), ఎల్‌బీనగర్- హయత్ నగర్ (7.1 కి.మీ.). ఈ ఐదు కారిడార్ల నిర్మాణానికి రూ. 24,269 కోట్లతో ప్రతిపాదనలు ఆమోదించాలని నాటి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీకి (2024, జనవరి 4వ తేదీ) వినతిపత్రం అందజేశామని చెప్పారు. 2024, అక్టోబరు ఏడో తేదీన ప్రస్తుత కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్కు ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. 2024, నవంబరు నాలుగో తేదీన రాష్ట్ర ప్రభుత్వం నుంచి కేంద్ర పట్టణాభివృద్ధి శాఖకు మెట్రో ఫేజ్- 11 డిటైయిల్డ్ రిపోర్ట్ సమర్పించామని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. 2024, డిసెంబరు 12వ తేదీన ఢిల్లీలో తాను మీతో (కిషన్ రెడ్డి) సమావేశమై హైదరాబాద్ మెట్రో ప్రాజెక్ట్‌కు సంబంధించిన వివరాల లేఖను అందజేశానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసినప్పుడు 2025, ఫిబ్రవరి 26వ తేదీన ఇదే అంశంపై లేఖ అందజేశానన్నారు. మెట్రో ఫేజ్-కు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టాలని అన్ని లేఖల్లో స్పష్టంగా వివరించినట్లు ఆయన తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టుకు సహకరించాలని కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను 2024, జులై 22న కలిసి వివరాలతో కూడిన లేఖను అందజేశామన్నారు. మీతో (కిషన్ రెడ్డి) సమావేశమైన రోజు మూసీ పునరుజ్జీవన ప్రాధాన్యాన్ని వివరించడంతో పాటు సమగ్ర వివరాలతో లేఖను అందజేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ నెల 21వ తేదీన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బీ అధికారుల బృందం మిమ్మల్ని కలిసి మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని వివరించారన్నారు. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మూసీ పునరుజ్జీవంపై లేఖను అందజేశానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# దుర్గమ్మ తల్లిని దర్శించిన ఎమ్మెల్యే కుటుంబం



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి,కుటుంబ సభ్యులు విజయవాడ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు.శుక్రవారం ప్రసిద్ధ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మహాలక్ష్మి దంపతులు,యువనేత,నూతన దంపతులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి సుమేఘరెడ్డి దర్శించుకుని వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు.అనంతరం ఏపి శాసన సభ సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# పంచశీల పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేట పంచశీల స్కూల్ లో శుక్రవారం జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు ,విజ్ఞాన శాస్త్రానికి సంభందించిన ఆకృతులను ప్రదర్శించచదం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పంచశీల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు విజ్ఞాన శాస్త్రము పట్ల జిజ్ఞాస ఉండాలన్నారు. విద్యార్థినీ విద్యార్థులను అనేక రకాల వైజ్ఞానిక అన్వేషణలు చేసేలా పాఠశాలలు ప్రోత్సహించాలని సూచించారు. సర్ సివి రామన్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహా అన్నదానంలో మాజీ ఎమ్మెల్యే సత్తి దంపతులు





**తెలుగు – వెలుగు తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి) :** అనపర్తి మండలం పొలమూరు ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ వద్ద జరిగిన మహా అన్నదానంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు పాల్గొని అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. జడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, సర్పంచ్ గుడాల ధనలక్ష్మి వెంకటరావు, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి, ఎంపీటీసీ సత్తి కనకారెడ్డి, సత్తి దొరబాబు, తమలంపూడి ఆదిరెడ్డి, సత్తి భాస్కర్ రెడ్డి, చందూ ఉన్నారు.

# ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్లు సత్తి, జి ఎస్ ఎల్ కు సత్కారం

**తెలుగు – వెలుగు తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి) :**అనపర్తి మండలం కాపవరం శివారు రాతింగల మెట్టపై పాస్టర్ కె జయబాబు ఆధ్వర్యంలో బైబిల్ మిషన్ 15వ వార్షికోత్సవ సువార్త సభ ఘనంగా నిర్వహించబడింది.శుక్రవారం ప్రత్యేక ఆహ్వానితులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, రాయవరం చాణక్య హాస్పిటల్ అధినేత డాక్టర్ జి యస్ ల్ రెడ్డిని పూలతో ఘనంగా స్వాగతించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి, డాక్టర్ జీఎస్ఎల్ రెడ్డికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. సర్పంచ్ సత్యంశెట్టి వెంకట రమణ, ఎంపీటీసీ సభ్యులు మారెళ్ళ భీష్ముడు, నిడదవోలు శ్రీనివాస్, వార్డు సభ్యులు మామిడాల హైమావతి,పసకాడి వీర్రాజు,ఆనంద్ రావు, మారెళ్ళ శ్రీను, కచ్చ రమేష్, మంచినీళ్ళ భద్రం పాల్గొన్నారు.



# శాంతినికేతన్‌లో సైన్స్ దినోత్సవం







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** సదాశివపేట పట్టణం నందు శాంతినికేతన్ విద్యాలయంలో జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరిగింది. పాఠశాల విద్యార్థులు రకరకాలుగా సైన్స్ పరికరాలను ప్రాజెక్టులను తయారుచేసుకొచ్చి పాఠశాల యందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి మాలిపటేల్ అరవిందశ్రీ మాట్లాడుతూ ఈరోజు సర్ సివి రామన్ గారికి భౌతిక శాస్త్ర విభాగం నందు నోబెల్ బహుమతి వరించిన రోజు కాబట్టి ఈరోజు ను జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటాం. నేటి బాలలే రేపటి సైంటిస్టులు కాబట్టి ఇలాంటి జాతీయ విధానాలు, జాతీయ భావాలు, జాతికి ఉపయోగపడే కార్యక్రమాలు చేసే మహనీయుల కార్యక్రమాలను పాఠశాలల యందు జరుపుకోవాలి అప్పుడే విద్యార్థుల్లో దేశభక్తి ,జాతీయ భావాలు ఏర్పడతాయి. నేడు జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మన పాఠశాల యందు విద్యార్థులు ఎంతో చక్కటి ప్రదర్శనలు ప్రదర్శించడం వారి స్థాయికి మించి విద్యార్థులు ఇలాంటి ప్రదర్శనలు చేయడం నిజంగా వారిని అభినందించాల్సి నటువంటి విషయం కాబట్టి వచ్చే సైన్స్ దినోత్సవానికి మరింత ఉత్సాహంగా ప్రతి విద్యార్థి పాల్గొనేలా ప్రయత్నించాలి అని అన్నారు. విద్యార్థులకు ఒక సైంటిస్ట్ ఏ కాదు అన్ని రంగాల్లో కూడా ఎదగాలి కాబట్టి ఇలాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# పర్వేద ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం




**తెలుగు వెలుగు ఫిబ్రవరి 28:** జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా పర్వేద ఉన్నత పాఠశాలలో క్విజ్ , నాటకాలు, నృత్య ప్రదర్శన వంటి వివిద కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతులు ప్రకటించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింగ్ రావు మాట్లాడుతూ భారత సైంటిస్టులు ఆవిష్కరించిన అంశాలను తెలుసుకొని జ్ఞానాన్ని పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు.మవిజ్ఞాన శాస్త్రం మన జీవితంలో ఒక భాగని విజ్ఞాన శాస్త్రం లేకుండా మన జీవితాన్ని విడదీయలేమని విజ్ఞాన శాస్త్రం యొక్క ఆవశ్యకతను సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి కార్యక్రమం నిర్వహణలో వివరించారు. ప్రకృతికి అభివృద్ధికి మనం తోడ్పడితే ఆ ప్రకృతి మనల్ని రక్షిస్తుందని అన్నారు. ప్రకృతిని ఎలా కాపాడుకోవాలి ప్రకృతిని కాపాడనట్లైతే మనకొచ్చే అనర్థాలను నృత్య రూపకంగా వివరించారు. 9వ తరగతి విద్యార్థులచే విద్యార్థుల బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించి వారి వారి బ్లడ్ గ్రూపులను తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విశ్వనాథ్, బసవరాజ్, కవిత, కాంచన లక్ష్మి, రాజేందర్, నందు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# హత్యా కేసులో నిందితులకు జీవిత ఖైదు: జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 తెలుగు వెలుగు :**ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన హత్యా నేరం లోని ఏ1,ఏ3,ఏ4 మరియు ఏ6 నిందితులకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి చొప్పున 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విదిస్తూ ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ %ఽ% సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు తీర్పు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి తెలిపినారు.

అట్టి కేసుకు సంబంధించిన వివరాలు క్రింది విదంగా ఉన్నాయి.తేది 22.04.2018 రోజున ఉదయం అందజా 09.00 గంటలకు పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు) భర్త పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) తన స్వంత గ్రామం మైలారం లో పొలం పనులు చూసుకొని వస్తానని తనకు తెలిసిన హరిదాస్ పల్లి గ్రామానికి చెందిన వినోద్ కుమార్ అనే వ్యక్తిని వెంట తీసుకొని వెళ్ళినాడు. పొలం పనులు చూసుకొని తిరిగి ఇంటికి వచ్చే క్రమంలో ఉదయం 11.30 గంటలకు మైలారం గ్రామానికి చెందిన 7 మంది పాత కక్షలు రాజకీయ కక్షలు మనస్సులో పెట్టుకొని వేట కొడవలి,కర్రలతో వెంబడించి దాడి చేయగా పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు)తలకు , మెడకు,చెవికి బలమైన గాయాలతో మృతి చెందాడు అని పెండ్యాల శ్రీనివాస్ (మృతుడు) ని కొడుతుండగా వినోద్ కుమార్ అక్కడి నుండి పారిపోయి పెండ్యాల యాదమ్మ (ఫిర్యాదురాలు)కు సమాచారం అందించినాడు అని ఫిర్యాదురాగ అప్పటి ధారూరు ఎస్‌హెచ్ఓ డి.రాజు, ఏఎస్ఐ కేసు నమోదు చేయగా ఐఓ అప్పటి ధారూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి వికారాబాద్ డిఎస్‌పి శిరిష రాఘవేందర్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్ట్ నందు అప్పటి వికారాబాద్ డిఎస్‌పి శిరీష రాఘవేందర్ ఛార్జ్ షీట్ ను సమర్పించగా వాదోపవాదనలు విన్న డిస్ట్రిక్ట్ %ఽ% సెషన్స్ జడ్జి శ్రీ డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఈ రోజు నిందితులు ఏ1)మదులపల్లి దాసు, ఏ3)మదులపల్లి ప్రశాంత్ కుమార్ , ఏ4)మదులపల్లి అరుణ్ కుమార్ మరియు ఏ6)మదులపల్లి భాస్కర్ లకు జీవిత ఖైదు మరియు ఒక్కొకరికి 1000 రూపాయల జరిమానా, నేరస్థులు ఒకవేళ 1000 రూపాయల జరిమానా కట్టకపోతే 4 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది. జిల్లా ఎస్పీ తెలిపినారు.ఇట్టి కేసులో నిందితునికి శిక్ష పడే విధంగా స్పెషల్ పీపీ పి.సమరసింహ రెడ్డి, ఇన్వెస్టిగేషన్ అధికారులు అప్పటి వికారాబాద్ డీస్పీ శిరీష రాఘవేందర్, ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ జే.ఉపేందర్, అప్పటి ధారూర్ ఎస్‌హెచ్ఓ ఏఎస్ఐ రాజు, ఇట్టి కేసు బ్రీఫింగ్ ఆఫీసర్లు అప్పటి ధారూరు ఇన్స్పెక్టర్ రామకృష్ణ, ప్రస్తుత ధారూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సిహెచ్.రఘురాములు, ప్రస్తుత ధారూర్ ఎస్‌హెచ్ఓ అనిత, సిడిఓలు షబ్బీర్ పాషా , జె,శంకర్, లైజనింగ్ ఆఫీసర్ బి.వీరన్న పనిచేయడం జరిగింది. ఇట్టి అధికారులకు జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి అభినందించడం జరిగింది.

# విద్యార్థులు శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలి





**తెలుగు వెలుగు ఫిబ్రవరి 28:** జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈరోజు షాబాద్ మండలంలోని మన్మర్రీ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవన్ని నిర్వహించి విద్యార్థులకు శాస్త్ర సాంకేతికత పట్ల అవగాహన కలిగించుటకు మానవ శరీరంలో ఊపిరితిత్తులు పనిచేసే విధానం,పవన విద్యుత్ వర్కింగ్ మోడల్,ఆక్సిజన్ సహాయంతో కొవ్వొత్తులు వెలిగే విధానం,గాలి పీడనాన్ని కలిగి ఉంటుందనే విశయాన్ని ప్రయోగాలతో చూయించి, వర్షపాతాన్ని సెంటీమీటర్లలో కొలిచే విధానం,మ్యాజిక్ చేసి చేతి వేళ్లను విరిచి అతికించే విధానం తదితర విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన అంశాల పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించి నిజ జీవితంలో సైన్సును మంచి పనులకు ఉపయోగించుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ ఉపాధ్యాయులు వెంకటమ్మ మరియు మర్పల్లి అశోక్ వివరించడం జరిగింది.శాస్త్ర సాంకేతికత ఇంతగా అభివృద్ధి చెందినప్పటికిని ఇంకా కూడా మూఢనమ్మకాలు,అంద విశ్వాసులతో అమాయక గ్రామీణ ప్రజలను కొందరు మంత్ర,తంత్రాలతో మోసం చేసి డబ్బులను,ధనాన్ని దొంగలిస్తున్నారని తెలిపి,ఎవరు కూడా వాటిని నమ్మకుండ మోసగాళ్ల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని విద్యార్థులకు వివరించడం జరిగింది.

# జిల్లాలో నెల రోజులపాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు: జిల్లా యస్.పి. శ్రీ సిహెచ్. రూపేష్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు (మార్చ్ 1వ తేది నుండి 31 వరకు) జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. శ్రీ చెన్నూరి రూపేష్ ఐపియస్. గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా సూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి భారీ భహిరంగ సభను విజవంతం చేద్దాం

- రూ.1000 కోట్లతో వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి శ్రీకారం
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగాపూర్ రాంచంద్రా రెడ్డి



**తెలుగు వెలుగు పెబ్బేరు:** ఆదివారం వనపర్తి నియోజకవర్గ పర్యటనకు విచ్చేస్తున్న గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు పాలమూరు ముద్దుబిడ్డ శ్రీ యనమల రేవంత్ రెడ్డి పర్యటనను సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు రంగాపూర్ రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నియోజవర్గ చరిత్రలో ఎప్పుడు కనివిని ఎరగని రీతిలో రూ.1000 కోట్ల నిధులతో అభివృద్ధి కార్యక్రమాలకు ఆదివారం శ్రీకారం చుట్టనున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరు ప్రజా పాలనకు ప్రజా పరిపాలకునికి అండగా నిలిచి వారి యొక్క పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, రైతు బాంధవులకు ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది.

# గాంధేయ సిద్ధాంతాలతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది....

- నిజమైన గాంధేయ వాదానికి ప్రత్యక్ష నిదర్శనం రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్...
- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** గాంధేయ సిద్ధాంతాలతో కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందనీ,నిజమైన గాంధేయ వాదానికి ప్రత్యక్ష నిదర్శనం రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అని టీపిసిసి అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. టీపీసీసీ విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ కి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఘన స్వాగతం పలికారు. గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రదేశ్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ , ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , ఏఐసీసీ కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరైనారు. అలాగే ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు సహా పలువురు పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జాతీయ రాజకీయాలతోపాటు పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించరు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్ సీనియర్ నాయకురాలని, పార్టీలో అనేక హోదాలలో వారు పనిచేశారని, మీనాక్షి నటరాజన్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా మారాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి అని అన్నారు.

# బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే ఎవరినీ వదిలిపెట్టం

- సీఎం సొంత జిల్లా నుంచి చెబుతున్నా... కచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం
- పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం
- SLBC సహాయక చర్యలను వదిలేసి కాంగ్రెస్ పార్టీ మీటింగ్ కు మంత్రులు వెళ్లడం సిగ్గుచేటు
- కార్మికుల ప్రాణాలంటే కాంగ్రెస్ కు లెక్క లేదా ?
- బీసీ రిజర్వేషన్ల పెంపునకు మూడు వేర్వేరు బిల్లులను పెట్టాలి
- కుల సర్వే నివేదికను బహిర్గతం చేయలి
- నాగర్ కర్నూల్ జిల్లాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి గున్నాల అనిల్ రెడ్డి: నాగర్ కర్నూల్ :** బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధించే వారు ఎంత పెద్ద నాయకులైనా, అధికారులైనా వదిలిపెట్టేలేదే లేదని ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హెచ్చరించారు. "సీఎం సొంత జిల్లా నుంచి చెబుతున్నా... కచ్చితంగా పింక్ బుక్కు మైంటైన్ చేస్తాం. పింక్ బుక్కులో అందరి చిట్టా రాసుకుంటాం. మాకూ టైమ్ వస్తుంది... అప్పుడు అందరి సంగతి చెప్తాం" అని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు.తెలంగాణ జాగృతి అధ్వర్యంలో బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొనడానికి శనివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్సీ కవిత సింగోటంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవాలయాన్ని సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ కార్యకర్తలను తీవ్రంగా వేధిస్తున్నారని, చిన్న విమర్శ చేసినా, ప్రశ్నించినా అక్రమ కేసులు పెట్టిస్తున్నార మండిపడ్డారు. శ్రీధర్ రెడ్డి అనే కార్యకర్తను దారుణంగా చంపేసినప్పటికీ పోలీసులు కేసు దర్యాప్తును ముమ్మరం చేయడం లేదని, కాంగ్రెస్ నాయకులు హంతకులకు కొమ్ముకాస్తున్నారని ధ్వజమెత్తారు. "మా మీటింగు కోసం ఫ్లెక్సీలు కడితే పరమేశ్వర్ అనే కార్యకర్తపై మంత్రి జూపల్లి దాడి చేయించారు. ఇదేమి రాజ్యం ? కాంగ్రెస్ నాయకులు ఎందుకు భయపడుతున్నారు ? బీఆర్ఎస్ పార్టీని చూస్తేనే కాంగ్రెస్ నాయకులకు భయం పుడుతోంది" అని వ్యాఖ్యానించారు. కొల్లాపూర్ నియోజక వర్గానికి జూపల్లి కృష్ణారావు టూరిస్ట్ మంత్రిగా వ్యవహరిస్తున్నారని, ఎప్పుడో ఒకసారి మాత్రమే ఆయన నియోజకవర్గానికి వస్తున్నారని విమర్శించారు. సన్న వడ్లకు బోనస్ అని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం బోగస్ చేసిందని, రైతు భరోసా, రుణమాఫీ గ్రామాల్లో సగం మందికి కూడా రాలేదని ఎండగట్టారు.మరోవైపు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కవిత విలేకరులతో మాట్లాడుతూ... కల్వకుర్తి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి లక్షల ఎకరాలకు సాగునీటిని అందించిన ఘనత కేసీఆర్ దని, పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టులు కేసీఆర్ హాయంలో 60 శాతానికి పైగా పూర్తయ్యాయని గుర్తు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం నార్లాపూర్ వద్ద పంప్ హౌజ్ ను కూడా ప్రారంభించిందని, ఇప్పుడున్న ప్రభుత్వం నిజంగా నీళ్లు ఇవ్వాలనుకుంటే 8 టీఎంసీల నీటిని ఎత్తిపోయడానికి వ్యవస్థ సిద్ధంగా ఉందని తెలిపారు. గత 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టుల్లో ఒక తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని ఎండగట్టారు.కొడంగల్ – నారాయణపేట్ ఎత్తిపోతల పథకం వల్ల పాలమూరు రంగారెడ్డి కంపోనెంట్స్ తీసివేయడం వల్ల 4.5 లక్షల ఎకరాలకు నష్టం జరుగుతుందని, ఈ ప్రాజెక్టుకు బీమా నుంచి కాకుండా జూరాల నుంచి నీటిని తీసుకుంటే మంచిదని ఇంజనీర్లు చెబుతున్నారని, ప్రభుత్వం ఈ సూచనను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు.కేసీఆర్ ఉన్నప్పుడు సక్రమంగా, సకాలంలో రైతులకు యూరియా లభించేదని, కానీ ఇప్పుడు ఎందుకు రైతులకు యూరియా అందుబాటులో లేదు ? అని ప్రశ్నించారు. కేంద్రంతో కొట్లాడి కేసీఆర్ రాష్ట్రానికి ఎంత మేర యూరియా అవసరం అవుతుందో ముందే తెప్పించేవారని, ఇప్పుడు ప్రభుత్వం ఏదీ పట్టనట్టు వ్యవహరిస్తున్నదని విమర్శించారు.కేసీఆర్ హయాంలో ఎస్ఎల్బీసీ టన్నెల్ ను 11.5 కిమీ తవినప్పుడు ఒక్క ప్రమాదం కూడా జరగలేదని, కేవలం ప్రభుత్వ నిర్లక్షం కారణంగా ప్రమాదం జరిగినట్లు కార్మికులు చెబుతున్నదాన్ని బట్టి అర్థమవుతోందన్నారు. మట్టి, రాళ్లు పడుతున్నాయని కార్మికులు చెబుతున్నా ఏం కాదని చెప్పి పని చేయించారని అన్నారు. 8 మంది ప్రాణాలు ఎస్ఎల్బీసీ సొరంగంలో కొట్టుమిట్టాడుతుంటే ఢిల్లీ నుంచి కాంగ్రెస్ దూత వచ్చారని మంత్రులు సంఘటనా స్థలం నుంచి వెళ్లిపోయారని తెలిపారు. ఒక్క మంత్రి కూడా సంఘటనా స్థలం వద్ద లేరంటే ప్రాణాలంటే కాంగ్రెస్ నాయకులకు లెక్కలేనితనమో అర్థమవుతోందని చెప్పారు.తక్షణమే మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు నెలకు 2500, ఆడపిల్లలకు స్కూటీలు ఇవ్వాలని చేశారు. హాస్టళ్లలో కనీసం సరైన భోజనం పెట్టడం కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి చేతకావడం లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మన బిడ్డలు చనిపోవడం మొదలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఫీజు రియింబర్స్ జరగక చదువులు ఆగిపోయే పరిస్థితి ఏర్పడిందని, అంబేద్కర్ ఓవర్ సిస్ స్కాలర్ షిప్ విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నరని ఆందోళన వ్యక్తం చేశారు. మెఘా కృష్ణా రెడ్డి వంటి కాంట్రాక్టర్లకు నిధులు మంజూరు చేస్తున్న ప్రభుత్వం .... ప్రజలను నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దవాళ్లవైపే చూస్తుంది... ప్రజల వైపు కాదని స్పష్టం చేశారు.అలాగే, నాగర్ కర్నూల్ లో జరిగిన బీసీ సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే పూర్తి నివేదికను బయటపెట్టాలని, గ్రామాల వారీగా కులాల వారీగా జనాభాను బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో 46 శాతం రిజర్వేషన్లకు వేర్వేరు బిల్లులను పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు. ఒకటే బిల్లు పెడితే మొదటికే మోసం వస్తుందని తొలి నుంచీ తాను వాదిస్తున్నానని,దాంతో మూడు బిల్లులను పెట్టాలని ప్రతిపాదించామని, మూడింటికి ఒకే బిల్లు పెడితే కోర్టుల్లో నిలవదని వివరించారు.కాంగ్రెస్ చేపట్టిన కుల సర్వే తప్పుడు తడఖగా ఉందని ఎండగట్టారు. 2014 కేసీఆర్ జరిపిన సర్వేలో బీసీలు 52 శాతం ఉన్నట్లు తేలిందని, ఇప్పుడు కాంగ్రెస్ చేసిన సర్వేలో 46 శాతం బీసీలు ఉన్నట్లు తేలిందని, ఈ వ్యత్యాసం ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీల జనాభాను కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ చూపిస్తున్నదని విమర్శించారు.స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడిచినా బీసీ హక్కులకు రాజ్యాంగ రక్షణ రాకపోవడం బాధాకరమని, చట్టసభల్లో బీసీలు ఎంత మంది ఉన్నారో చూస్తే పరిస్థితి అర్థమవుతోందని తెలిపారు. బీసీలకు రాజ్యాంగ రక్షణ కల్పించి ఉంటే అభివృద్ధిలో ఇండియా అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. రాజ్యాంగ రక్షణ కలగాలంటే బీసీల కులాల జనాభాను లెక్కబెట్టడం అవసరమని, దేశవ్యాప్తంగా జరిగే జనగణనలో బీసీ కులగణన జరగాలని ఆకాంక్షించారు.



## అంబేడ్కర్ భవనంలో తాత్కాలికంగా శంకర్పల్లి పోలీస్ స్టేషన్: DCP శ్రీనివాస్

**తెలుగు వెలుగు ఫిబ్రవరి 28:** శంకర్పల్లి పోలీస్ స్టేషన్ భవనం శిథిలావస్థలో ఉండటంతో తాత్కాలికంగా అంబేడ్కర్ భవనంలో పోలీస్ స్టేషన్ కార్యకలాపాలు కొనసాగనున్నాయి. ఈ విషయాన్ని రాజేంద్రనగర్ DCP శ్రీనివాస్ వెల్లడించారు.శంకర్ పల్లి బస్ స్టాప్ వెనకాల, ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నిర్మించిన అంబేడ్కర్ భవనంలో శంకర్పల్లి పోలీస్ స్టేషన్ను తాత్కాలికంగా ఏర్పాటు చేసి, ఈరోజు నుంచి అక్కడి నుంచే విధులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. కొత్త పోలీస్ స్టేషన్ భవనం నిర్మాణం పూర్తయ్యే వరకు ఇక్కడే కార్యకలాపాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. నార్సింగ్ ఏసీపీ వెంకటరమణ గౌడ్, శంకర్పల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్, డిఐ సమరం రెడ్డి, మొకిలా సిఐ వీరబాబు గౌడ్, ఎస్ఐ లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## మాజీ శాసనసభ్యుని పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** గుండె శస్త్ర చికిత్స అనంతరం, కోలుకుంటున్న నర్సాపూర్ మాజీ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి గారిని హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి పరామర్శించిన మాజీమంత్రి హరీష్ రావు, నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మాణిక్ రావు, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్. మదన్ రెడ్డి గారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన సెంట్రల్ మెడికల్ టీమ్



**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి బంట్వారం: ఫిబ్రవరి 28:** సెంట్రల్ టీం వారి ఆధ్వర్యంలో పనిచేస్తున్న డాక్టర్ రాజేష్, డాక్టర్ సురేష్ కుమార్, బృందము శుక్రవారం రోజు బంట్వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు, వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు గురించి చర్చించి క్షేత్రస్థాయిలో అమలవుతున్న విధానం గురించి పరిశీలించడానికి,బంట్వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చారని డాక్టర్ మజీద్ ఖాన్ తెలిపారు, ఈ సందర్భంగా వారు జాతీయ ఆరోగ్య కార్యక్రమాలైన అసంక్రమిత వ్యాధులు ఎన్సిడి ట్యూబర్కులోసిస్ వ్యాధిగ్రస్తుల గుర్తింపు చికిత్స తదనంతర ఫాలోప్ సేవలు. అవసరమైన వారికి రిఫరల్ సేవలు మాతా శిశు సంరక్షణ సేవలు చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలు గర్భవతులు బాలింతలకు సరైన సమయంలో నమోదు అవసరమైన సేవలు ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలు జరిగేలా చూడడం సామాజిక ఆరోగ్య కేంద్రాలలో.అత్యవసర మరియు ప్రమాదకర లక్షణాలు కలిగిన గర్భవతులలో సిజేరియన్ ప్రసవాలుజరిగేలా చూడడం స్కానింగ్ సౌకర్యము వంటి వివిధ సౌకర్యాల గురించి పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. క్షేత్రస్థాయిలో సేవలు అందించడంలో కొన్ని సూచనలు చేశారు.అనంతరం హాస్పటల్ సంబందించిన రికార్డు లు హాస్పిటల్ ఆవరణం డెలివరీ రూమ్ను పరిశీలించారు. ఈ బృందంతో పాటుగా డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ జీవరాజ్ ప్రోగామ్ ఆఫిసర్లు.డాక్టర్ బుచ్చిబాబు డాక్టర్ పవిత్ర డాక్టర్ బిబిజానీ హాస్పిటల్ మెడికల్ ఆఫీస్ మజీద్ ఖాన్ ల్యాబ్ టెక్నీషియన్ రవి నాయక్ హాస్పిటల్ సిబ్బంది పాషా తదితరులు పాల్గొన్నారు.

## వేసవి దృష్ట్యా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు



**తెలుగు – వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):** వేసవి దృష్ట్యా ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా ప్రజలకు అవగాహన కల్పించేందుకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి మార్టిన్ లూథర్ కింగ్ చెప్పారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లూథర్ కింగ్ మాట్లాడుతూ జిల్లాలో నిడదవోలు, రాజమహేంద్రవరం రూరల్ అగ్నిమాప కేంద్రాలకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. నిడదవోలు, రాజమహేంద్రవరం రూరల్ అగ్నిమాపక కేంద్రాలు డబల్ ఇంజన్ స్టేషన్ గా అప్ గ్రేడ్ చేసేందుకు చెరో రూ.1.80 కోట్లు నిధులు మంజూరు చేసి అగ్నిమాపక భవన నిర్మాణ పనులు చేపట్టడం, మోడ్రన్ స్టేషన్ గా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని లూథర్ కింగ్ చెప్పారు. ఏప్రిల్ 14 నుండి 20 వరకు జాతీయ అఖిల్ మాపక వారుచోల నిర్వహిస్తామని అగ్నిమాపక ప్రమాదాలపై పరిశ్రమలు, విద్యాసంస్థల్లో, గృహాలకు, వివిధ వర్గాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్టు ఆయన తెలిపారు. గ్యాస్ సిలిండర్ పై భాగంలో సీల్ తీసి నీళ్లు పోస్తే బుడగలు వస్తుంటే గ్యాస్ లీక్ అవుతున్నట్టని లూథర్ కింగ్ వివరించారు. జిల్లాలో అనపర్తి అగ్నిమాపక కేంద్రం ఆదర్శంగా ఉందని ఫైర్ అధికారి జి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో సిబ్బంది సహకారంతో మోడల్ గా తీర్చిదిద్దారని,పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల లూథర్ కింగ్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనపర్తి అగ్నిమాపక అధికారి జి శ్రీనివాసరెడ్డి జిల్లా అగ్నిమాపక అధికారి లూథర్ కింగ్ ప్రత్యేకంగా అభినందించారు. నిరంతరం సిబ్బందికి శిక్షణ ఇవ్వడంతో పాటు శ్రమదానంతో అగ్నిమాపక కేంద్రాన్ని మోడల్గా తీర్చిదిద్దినందుకు ప్రశంసించారు.

## విద్యార్థులకు పరీక్షా మెటీరియల్ పంపిణీ



**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** క్షత్రియ యూత్ ఫెడరేషన్ సమకూర్చిన పదవ తరగతి పరీక్షా మెటీరియల్ బుక్స్ బిక్కవోలు మండలం ఇల్లపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అనపర్తి నియోజకవర్గ బిజెపి కన్వీనర్, రాష్ట్ర యువమోర్చ ప్రధాన కార్యదర్శి ఎం శివరామకృష్ణంరాజు చేతుల మీదుగా అందజేశారు. శుక్రవారం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ (విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన) సందర్శించి ఎంఎస్ఆర్ కె రాజు విద్యార్థులను అభినందించారు.అనంతరం సైన్స్ ఉపాధ్యాయులను సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు హరి,సాయి, సందీప్, విశ్వేస్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చకు బిజెపి సమావేశం

**తెలుగు – వెలుగు, తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజా సమస్యలు, చర్చించవలసిన వివిధ అంశాలపై విజయవాడ వెస్ట్ ఎమ్మెల్యే సుజనా చౌదరి నివాసంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణారావు, ఎంపీ సీఎం రమేష్,బిజెపి రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్ జి, ఇంకా బిజెపి ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.









## విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలి: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని తనిఖీ చేసిన కలెక్టర్. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకోవాలని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి అన్నారు.సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియం సమీపంలోని శివాజీ నగర్ లో ఉన్న షెడ్యూల్ కులాల బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో కిచెన్ షెడ్డును, డైనింగ్ హాల్ను, స్టోర్ రూమ్ లో నిత్యవసర వస్తువులను పరిశీలించారు. వసతి గృహంలో విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున చదువుపై విద్యార్థులు దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యార్థులతో కలిసి రాత్రి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

శనివారం,
01 మార్చి 2025



## శివపార్వతుల కళ్యాణానికి ముస్తాబైన గురుపాదుగుట్ట ఆలయం







**తెలుగు వెలుగు న్యూస్ పెద్ద శంకరంపేట్ ఫిబ్రవరి 28:** పెద్ద శంకరంపేట మండల పరిధిలోని గురుపాదుగుట్ట శ్రీ మల్లికార్జున భ్రమరాంబిక స్వామివారి కళ్యాణ మహోత్సవానికి ముస్తాబయింది శనివారం నుండి ఉత్సవాలు ప్రారంభం అవుతాయని ఆలయ కమిటీ అధ్యక్షులు గజ్జరి కనక రాజు తెలిపారు సుమారు 100 సంవత్సరాల నుండి పూర్వికులు నుంచి ఇక్కడ ఘనంగా జాతర బండ్లు ఊరేగింపు జరుగుతున్నాయని ఇప్పటి కూడా అలాగే కొనసాగిస్తున్నామని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున బండ్ల ఊరేగింపు తో మల్లికార్జున భ్రమరాంబిక స్వామి వారిని దర్శించుకోవటనికి ప్రజలు తరలివస్తారని ఇట్టి కార్యక్రమం 1వ తేదీన శనివారం రోజున సస్య శ్రీ పుణ్యా వచన శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామికి రుద్రాభిషేకం ఆకు పూజ అన్నపూజ గణపతి హవన జరుపబడును 2వ తేదీన ఆదివారం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున కళ్యాణ మహోత్సవం అన్నదాన వితరణ బండ్లు ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు ఈ దైవ కార్యక్రమానికి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందగలరని గ్రామ పెద్దలు ఆలయ కమిటీ సభ్యులు కోరారు

## చికిత్స పొందుతూ గర్భిణీ మృతి



**సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన సిద్రవేని సోని అనే గర్భిణి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చికిత్స కోసం ఆమె హైదరాబాద్ లోని ఓ హాస్పిటల్‌లో చేరింది. హాస్పిటల్లో చికిత్స పొందుతూ హాస్పిటల్ లోనే తుదిశ్వాస విడిచిందని కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితురాలి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు

## ఆర్ఎంపీలపై మెడికల్ కౌన్సిల్ కేసులు నమోదు

**హైదరాబాద్:** తెలంగాణలో నకిలీ ఆర్ఎంపి, పీఎంపిలకు మెడికల్ కౌన్సిల్ అధికారులు షాకిచ్చారు. నకిలీ వైద్యులపై తరచూ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఆర్ఎంపి లు వారి వద్దకు వచ్చే రోగులకు ఇష్టారీతిన యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్, ఇంజెక్షన్స్ ఇవ్వడం ద్వారా ప్రజారోగ్యానికి పెనుముప్పు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 400 మందికి పైగా కేసులు నమోదు చేసినట్లు మెడికల్ కౌన్సిల్ ప్రకటించింది.

## ప్రశాంతంగా రంజాన్ నిర్వహణకు ఏర్పాట్లు: కలెక్టర్

**పెద్దపల్లి:**రంజాన్ మాసం ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు వేణు, అరుణశ్రీలతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, డిసిఎస్ఓ రాజేందర్, డిపిఓ వీరబుచ్చయ్య, ఏసీపి కృష్ణ పాల్గొన్నారు

## ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ ఆద్వర్యంలో ప్రపంచ దర్జీ శ్రామికుల దినోత్సవం

**కోరుట్ల ఫిబ్రవరి 28:** అబుధభి లో ప్రపంచ దర్జీ శ్రామి కుల దినోత్సవ మేరు కులస్థులకు టైలర్స్ డే శుభాకాంక్షలు.తెలిపిన ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దర్జిలను గుర్తించలి అనిఅన్నారు. ఇపుడు ఉన్న పరిస్థితులలో రెడీ మేడ్ డ్రెస్సుల వైపు ప్రజలు చూ స్తున్నారు దిని వల్ల ఉపాధి అవ కాశాలు లేక దర్జీలు శ్రామికులు గల్ఫ్ బాట పట్టారు కావున ప్రభు త్వం దుకాణాలకు ఉచిత విద్యు త్ తక్కువ వడ్డీకి బ్యాంకు రుణా లు ప్రభుత్వపాఠశాలలకు విద్యార్థు ల దుస్తులు కుట్టటానికి దర్జిలకే అ వకాశము ఇవ్వాలి అని ప్రవాసి మి త్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ అ న్నారు.అదేవిధంగ తెలంగాణ లో టెక్స్ స్టైల్ పార్క్ లు ఏర్పాటు చే సి రెడీ మేడ్ వస్త్ర పరిశ్రమలో ఉ ద్యోగాలు ఉపాధి అవకాశాలు క ల్పించాలి పరిశ్రమ కాలనీలు ఏ ర్పాటు చేసి సొసైటీ ఏర్పాటు చే యాలి అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షు లు బత్తిని రాజా గౌడ్ ప్రభుత్వాన్ని కొరారు. ఈ కార్యక్రమంలో అలి రఘు మణి మాణిక్యం కార్తీక్ సో యాలు పాల్గొన్నారు

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా జిల్లా అదనపు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్





**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 తెలుగు వెలుగు** :మంగళవారం ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ అమలు పై ఉన్నతాదికారులతో కలసి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్ లు, వివిధ శాఖల అధికారులతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతకుమారి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాల్లో త్రాగునీరు, సకాలంలో బస్సులు, వైద్య , మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు అనుమతించకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలు చేయడంతో పాటు జీరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని ఆమె తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఎల్ఆర్ఎస్ ప్రక్రియను చేపట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అధికారులకు సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లేఅవుట్లను, ప్లాట్లను పరిశీలించి ఎల్ఆర్ఎస్ ను వేగవంతం చేయాలని ఆమె అధికారులకు సూచించారు.కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్న అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్చ్ 5 నుండి మార్చ్ 25 వ తేదీ వరకు జరిగే పరీక్షలను ఎటువంటి సమస్యలు తలెత్తకుండా నిర్వహించాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన అధికారులకు సూచించారు.పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్ , త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో ఆర్డిఓ వాసు చంద్ర, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి ఎం.శంకర్ నాయక్, విద్యుత్ శాఖ ఎస్.ఇ. నీలావతి, వైద్య,పోస్టల్ సిబ్బంది, మున్సిపల్ కమిషనర్ లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ డే వేడుకల జరుపుకున్న ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బ్యూలా





**వికారాబాద్ జిల్లా బంట్వారం మండలం తెలుగు వెలుగు ప్రతినిధి బంట్వారం: ఫిబ్రవరి 28:** బంట్వారం మండల కేంద్రంలో శుక్రవారం రోజు ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ బ్యూలా ఆధ్వర్యంలో ఘనంగా సైన్స్ దినోత్సవం జరుపుకున్నారు , ఈ కార్యక్రమంలో ముఖ్య అధికా, మండల ఎంఈఓ వెంకట్రావు పాల్గొన్నారు విద్యార్థులకు సమస్యలపై తెలుసుకొని విద్యార్థులకు ఎలాంటి సమస్యలున్న నా దృష్టికి తెలిస్తే వెంటనే స్పందిస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చాడు, అనంతరం ఆయన మాట్లాడుతూ,సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్ వెంకటరామన్ 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ఆ తేదిని జాతీయసైన్స్ దినంగా ప్రభుత్వం ప్రకటించింది. 1888 నవంబరు 7 న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు రామన్ జన్మించారు.ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా ఎందుకు?జాతీయ సైన్స్ దినోత్సవంగా ఫిబ్రవరి 28 న జరుపుకుంటాం. ప్రముఖ భౌతికశాస్త్ర పరిశోధకుడు, నోబెల్ బహుమతి గ్రహీత సీవీ రామన్ ఈ రోజునే రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు.సీవీ రామన్‌గా పేరుగాంచిన ప్రముఖ భౌతికశాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్ వెంకటరామన్ 1928 ఫిబ్రవరి 28 న రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తుగా ఆ తేదిని జాతీయసైన్స్ దినంగా ప్రభుత్వం ప్రకటించింది. 1888 నవంబరు 7 న తమిళనాడులోని తిరుచిరాపల్లిలో చంద్రశేఖర్ అయ్యర్, పార్వతి అమ్మాళ్ దంపతులకు రామన్ జన్మించారు.ఫిబ్రవరి 28 నే జాతీయ సైన్స్ దినోత్సవంగా ఎందుకు?విశాఖపట్నంలో ప్రాథమిక విద్యను పూర్తిచేసిన రామన్ చిన్ననాటి నుంచే విజ్ఞాన శాస్త్ర విషయాలపై అమితాసక్తిని ప్రదర్శించేవారు. తండ్రి కూడా భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు కావడంతో దానిపై మరింత కుతూహలం పెంచుకున్నారు. తెలివైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్న రామన్ తన 12వ ఏట మెట్రిక్యులేషన్ పూర్తి చేసి ఫిజిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించాడు. ఆ తర్వాత మద్రాస్ యూనివర్సిటీ నుంచి ఫిజిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఆ సబ్జెక్టులో గోల్డ్ మెడల్ సాధించిన తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు.

## చదువుతోపాటు సోషల్ రెస్పాన్సిబిలిటీ నేర్పించండి

- టీవీ ఫోన్లతో ఏకాగ్రత లోపిస్తుంది
- వినటంతో ఏకాగ్రతతో పాటు నాలెడ్జ్ బిల్డ్ అవుతుంది: ఉమెన్ పోలీస్ స్టేషన్ సిఐ







**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28 తెలుగు వెలుగు:**విద్యార్థులకు చదువుతో వికారాబాద్ పట్టణ కేంద్రంలోని సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉమెన్ పోలీస్ స్టేషన్ సీఐ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు చదువుతోపాటు సమాజంపై సాంఘిక బాధ్యత కలిగుండేలా తయారుచేయాలని తెలిపారు. ప్రస్తుత తరుణంలో పిల్లలకు ప్రతి విషయం టీవీ ఫోన్లు ఐపాడ్లు ఇచ్చి నేర్పించడంతో పిల్లలకు ఏకాగ్రత లోపిస్తుందని అన్నారు. ప్రతి విషయము తెలుసుకోవాలన్న సాంఘిక మాధ్యమాలపై ఆధారపడవలసి వస్తుందని గుర్తుంచుకునే కెపాసిటీ తగ్గుతుంది అన్నారు. పిల్లలకు ఓపికగా ప్రతి విషయాన్ని వినడం నేర్పించాలని దీంతో ఏకాగ్రత పెరిగి ప్రతి విషయంపై నాలెడ్జ్ నిర్మాణం అవుతుందని అన్నారు. మహాభారత రచనలో వ్యాస మహర్షి చెప్పిన విషయాన్ని సరైన రీతిలో వినటంతో వినాయకుడు అంత పొద్దికగా మహాభారత రచన చేశాడని అన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు ఉదయం సరైన సమయానికి లేపే అలవాటు నేర్పాలని దాంతోనే సరైన క్రమశిక్షణ అలవాటు పడుతుందని అన్నారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించడం కూడా మంచి ఆరోగ్యానికి ఏకాగ్రతకు సహకరిస్తుందని దాంతో మెరుగైన విద్యార్థులను తయారు చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులను ఉద్దేశించి ప్రధాన ఉపాధ్యాయురాలు ఉషారాణి మాట్లాడారు. వార్షికోత్సవంలో ప్రతి తరగతిలోని విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. మెరుగైన ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ముఖ్య అతిథి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీలు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- సెల్ ఫోన్లను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించొద్దు
- పరీక్షా కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు
- వీ.సీ ద్వారా కలెక్టర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సీ.ఎస్ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ, ఎలాంటి పొరపాట్లకు, కాపీయింగ్ కు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని, చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్ లతో పాటు కేంద్రాలను తనిఖీ చేసేందుకు వెళ్లే అధికారులు సైతం సెల్ ఫోన్ లు తీసుకెళ్లకూడదని ఆదేశించారు. ప్రతి ఒక్కరినీ క్షుణ్ణంగా తనిఖీలు చేసిన తరువాతనే లోనికి అనుమతించాలన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ క్రాంతి వల్లూరు పరీక్షల నిర్వహణపై వివిధ శాఖల అధికారులకు కీలక సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలు తీసుకురావడం మొదలుకుని, పరీక్షలు ముగిసిన మీదట ఆన్సర్ షీట్లను నిర్ణీత పాయింట్ కు తరలించేంతవరకు ఎంతో జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రతి కేంద్రంలోనూ పరీక్షల నిర్వహణ తీరును చీఫ్ సూపరింటెండెంట్ లు నిశితంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఏఎన్ఎం లు, ఆశా వర్కర్ లతో పాటు ఏ ఒక్కరు కూడా పరీక్షా కేంద్రాల్లోకి సెల్ ఫోన్లు తీసుకెళ్లకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. పరీక్షలు ప్రారంభం కావడానికి ముందే కేంద్రాలను సందర్శించి తాగునీటి వసతి, సరిపడా ఫర్నీచర్, టాయిలెట్స్ వంటి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేవా అన్నది పరిశీలించాలని తహశీల్దార్లకు సూచించారు. పరీక్షా సమయాలకు అనుగుణంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా చూడాలని ట్రాన్స్ కో ఎస్.ఈ రవీందర్ కు సూచించారు. నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేర్చాలన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు చేయాలని, తగిన సంఖ్యలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను నియమించి, కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అన్నారు. విద్యార్థులు సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, వార్షిక పరీక్షలకు సంబంధించి వారికి ఏవైనా సమస్యలు, సందేహాలు ఉంటే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని డీఐఈఓ ను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ మాధురి, అదనపు ఎస్పీ సంజీవ్ రావు, , డీఈఓ వెంకటేశ్వర్లు, ఇంటర్మీడియట్ విద్యాధికారి గోవింద రామ్, సంబంధిత శాఖల అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు చేయూత: గొట్టిముక్కల వెంకటేశ్వరరావు

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు చేయూత లభిస్తుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న పోల మనస్విని తకాయసు ఆర్థరైటిస్ తో బాధపడుతూ నిమ్స్ హాస్పిటల్ లో చేరడం జరిగింది. వారి తండ్రి శంకర్ కూకట్పల్లి లోని గొట్టిబుక్కల వెంకటేశ్వరరావు



కార్యాలయం లో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి దరఖాస్తు చేయడం జరిగింది. వారికి రెండో దఫా 2 లక్షల రూపాయలు మంజూరు అయ్యింది. గతంలో వారికి ఇంతకు ముందు 29 అక్టోబర్ 2024 రోజున 2,50,000.రూపాయల అందజేయగా ఇట్టి లెటర్ ను శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ గొట్టుముక్కల వెంకటేశ్వర రావు చేతుల మీదుగా మనస్విని తల్లి శకుంతల కి అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జగదీశ్వర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు.

## చికిత్స పొందుతూ గర్భిణీ మృతి



**సిరిసిల్ల:** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామానికి చెందిన సిద్రవేని సోని అనే గర్భిణి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చికిత్స కోసం ఆమె హైదరాబాద్ లోని ఓ హాస్పిటల్‌లో చేరింది. హాస్పిటల్లో చికిత్స పొందుతూ హాస్పిటల్ లోనే తుదిశ్వాస విడిచిందని కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితురాలి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు

## ఆర్ఎంపీలపై మెడికల్ కౌన్సిల్ కేసులు నమోదు



**హైదరాబాద్:** తెలంగాణలో నకిలీ ఆర్ఎంపి, పీఎంపిలకు మెడికల్ కౌన్సిల్ అధికారులు షాకిచ్చారు. నకిలీ వైద్యులపై తరచూ తనిఖీలు చేసి కేసులు నమోదు చేస్తున్నామని అన్నారు. ఆర్ఎంపి లు వారి వద్దకు వచ్చే రోగులకు ఇష్టారీతిన యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్స్, ఇంజెక్షన్స్ ఇవ్వడం ద్వారా ప్రజారోగ్యానికి పెనుముప్పు చేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో ఇప్పటి వరకు 400 మందికి పైగా కేసులు నమోదు చేసినట్లు మెడికల్ కౌన్సిల్ ప్రకటించింది.

## ప్రశాంతంగా రంజాన్ నిర్వహణకు ఏర్పాట్లు: కలెక్టర్



**పెద్దపల్లి:**రంజాన్ మాసం ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం పెద్దపల్లి కలెక్టరేట్ లో రంజాన్ మాసం ఏర్పాట్లపై అదనపు కలెక్టర్లు వేణు, అరుణశ్రీలతో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి రంగారెడ్డి, డిసిఎస్ఓ రాజేందర్, డిపిఓ వీరబుచ్చయ్య, ఏసీపి కృష్ణ పాల్గొన్నారు

## ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ ఆద్వర్యంలో ప్రపంచ దర్జీ శ్రామికుల దినోత్సవం

**కోరుట్ల ఫిబ్రవరి 28:** అబుధభి లో ప్రపంచ దర్జీ శ్రామి కుల దినోత్సవ మేరు కులస్థులకు టైలర్స్ డే శుభాకాంక్షలు.తెలిపిన ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దర్జిలను గుర్తించలి అనిఅన్నారు. ఇపుడు ఉన్న పరిస్థితులలో రెడీ మేడ్ డ్రెస్సుల వైపు ప్రజలు చూ స్తున్నారు దిని వల్ల ఉపాధి అవ కాశాలు లేక దర్జీలు శ్రామికులు గల్ఫ్ బాట పట్టారు కావున ప్రభు త్వం దుకాణాలకు ఉచిత విద్యు త్ తక్కువ వడ్డీకి బ్యాంకు రుణా లు ప్రభుత్వపాఠశాలలకు విద్యార్థు ల దుస్తులు కుట్టటానికి దర్జిలకే అ వకాశము ఇవ్వాలి అని ప్రవాసి మి త్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షుడు బత్తిని రాజాగౌడ్ అ న్నారు.అదేవిధంగ తెలంగాణ లో టెక్స్ టైల్ పార్క్ లు ఏర్పాటు చే సి రెడీ మేడ్ వస్త్ర పరిశ్రమలో ఉ ద్యోగాలు ఉపాధి అవకాశాలు క ల్పించాలి పరిశ్రమ కాలనీలు ఏ ర్పాటు చేసి సొసైటీ ఏర్పాటు చే యాలి అని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ అధ్యక్షు లు బత్తిని రాజా గౌడ్ ప్రభుత్వాన్ని కొరారు. ఈ కార్యక్రమంలో అలి రఘు మణి మాణిక్యం కార్తీక్ సో యాలు పాల్గొన్నారు



# మార్చి 2న కంది ఐఐటి హైదరాబాద్‌కు భారత ఉపరాష్ట్రపతి జగదీష్ దన?డ్ రాక

**• ఉపరాష్ట్రపతి రాక సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి:** మార్చి రెండవ తేదీన భారత ఉపరాష్ట్రపతి జగదీష్ కంది శివారులోని ఐఐటి హైదరాబాద్ కు రానున్నట్లు జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. భారత ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా జిల్లా ఉన్నత అధికారులతో శు క్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరం కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఉపరాష్ట్రపతి పర్యటన సజావుగా జరిగేలా అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఉపరాష్ట్రపతి పర్యటన విజయవంతానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు ఇతర ఏర్పాటలో ఇలాంటి లో టుపాట్లు జరగకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఉప రాష్ట్రపతి రాక సందర్భంగా ఐఐటి హైదరాబాద్ ప్రాంతాన్ని నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలని జిల్లా ఎస్పీకి కలెక్టర్ ఆదేశించారు. ఉపరాష్ట్రపతి వచ్చి వెళ్లే వరకు ఐఐటి ప్రాంగణంలో డ్రోన్ కెమెరాలు ఇతర ఫ్లయింగ్ పరికరాల వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా భద్రతా ఏర్పాట్లు ట్రాఫిక్ నియంత్రణ వాహనాల సౌకర్యం వేదిక ఏర్పాటు వంటి విషయాలను ఆయా శాఖల అధికారులు ప్రత్యేకంగా పరిగణించాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ, రవాణా శాఖ కలిసి పూర్తిస్థాయి భద్రతా ప్రణాళికను సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఐఐటి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, పోలీసు శాఖ ఆధ్వర్యంలో భద్రత ఏర్పాట్లు ట్రాఫిక్ నియంత్రణ ప్రోటోకాల్ పాటించేలా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అత్యవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు .మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో పరిశుభ్రత పర్యటన దేశాలను పరిశుభ్రంగా ఉంచడం పర్యావరణహిత ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఐఐటి హైదరాబాదులో నిర్వహించనున్న కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను కలెక్టర్ సమీక్షించారు కార్యక్రమానికి హాజరై అధికారులకు ప్రత్యేక గైడ్లైన్ సిద్ధం చేయాలని సూచించారు. ఆహార భద్రత వైద్యశాఖ అధికారులు తీసుకోవాల్సిన చర్యలు కలెక్టర్ వివరించారు. అగ్నిమాపక నివారణకు ఐఐటి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో పైరేట్స్ సేఫ్టీ చెక్ నిర్వహించాలని ఫైర్ టెండర్లు సిద్ధంగా ఉంచాలనిఆదేశించారు. ముఖ్యంగా వేదిక వద్ద వాహన పార్కింగ్ ప్రాంతాల్లో అత్యవసరమైన మార్గాలను పరిశీలించాలన్నారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో విఐపి రూపంలో ప్రధాన రహదారులు మరమ్మతులు వెంటనే చేయాలని బారికేడింగ్ ఐఐటి క్యాంప్ పాస్ రోడ్లలో తగిన చోట్ల భారికేట్లు సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా అవసరమైన ఇంటర్నెట్ కమ్యూనికేషన్స్ సదుపాయాలు ముఖ్యమైన వేదిక వద్ద సౌండ్ సిస్టం కమ్యూనికేషన్ లైన్లో సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో పరిశీలించాలని ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా నిబంధనలు కచ్చితంగా పాటించాలని అధికారిక ఆహ్వానితుల లిస్ట్ సమీక్ష జరపాలని హాజరయ్యే విఐపి లకు గుర్తింపు కార్డులు ముందుగానే అందించాలని సమావేశాలు జరిగే ప్రాంతాల పరిశుభ్రత ఐఐటి క్యాంపస్ రవాదారుల వెంట స్వచ్ఛత చర్యలు చేపట్టాలని సూచించారు. ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం సిద్ధంగా ఉంచడం ఆకస్మిక పరిస్థితుల నివారణ కోసం రెవెన్యూ అధికారులు బృందం వేగంగా స్పందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆహార భద్రతా శాఖ ఆధ్వర్యంలో ఆహార నాణ్యత తనిఖీలు విఐపి లాంజ్ ,క్యాటరింగ్ సర్వీస్ ప్రాంతాల్లో ఆహార నాణ్యత తనిఖీ చేసి ధ్రువీకరించాలని ఆహార నమూనాల పరిశీలన ప్రధానంగా ఉపరాష్ట్రపతి ఇతర విఐపి లకు అందించబోయే ఆహార పదార్థాలను ముందుగా టెస్టు చేసి అప్రూవ్ చేయాలని ఆదేశించారు.తాగునీటి నాణ్యత బాటిల్ వాటర్ ను తాగునీటి వనరుల ను ల్యాబ్లో టెస్టు చేసి అనుమతి తీసుకోవాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో రెండు అత్యవసర అంబులెన్సు ఏర్పాటు చేయాలని ఒక మొబైల్ హెల్త్ యూనిట్ సిద్ధంగా ఉంచాలని వైద్యులు ,నర్సింగ్ సిబ్బంది స్టాండ్ బై ఉండాలని ఎమర్జెన్సీ ప్రోటోకాల్ ప్రకారం గుండెపోటు, గ్యాస్ ట్రబుల్ లకు తక్షణ వైద్య సేవల కోసం స్పెషల్ మెడికల్ టీం అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు అత్యవసరమైతే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ప్రైవేట్ ఆసుపత్రిలో రెడీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. భద్రతాధికారులు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డిజిపి కేంద్ర బలగాలతో సమన్వయం చేసుకోవాలని అన్ని భద్రతా నియమాలు పాటించాలని సూచించారు . వీఐపీలు ఎవరికి ఎలాంటి అనుమతులు అవసరమో ముందుగానే నిర్ణయించాల న్నారు. ఐఐటి ప్రాంగణంలో సీసీటీవీ ల మానిటరింగ్ ముఖ్యమైన ప్రాంతాల్లో హై రిజల్యూషన్ కెమెరాల ఏర్పాటు తదితర పనులు చేపట్టాలని అధికారులకు సూచించారు. విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ఉదయం నుంచి నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని ఉప రాష్ట్రపతి పర్యటన జరిగే ప్రాంతంలో ఏమాత్రం అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరిగేలా చూడాలని బ్యాకప్ పవర్ అందుబాటులో ఉంచడం ప్రాథమిక విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడితే జనరేటర్లు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ఉపరాష్ట్రపతి పర్యటన సందర్భంగా విద్యుత్ లైన్ ల తనిఖీ, పర్యటనకు ముందు ట్రాన్స్ఫార్మర్లు మేజర్ విద్యుత్ లైన్ లను సబ్ స్టేషన్ లను సక్రమంగా పని చేస్తున్నాయో లేదో చెక్ చేసుకోవాలి అన్నారు ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీం లను ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు అవసరమైన సేఫ్టీ కిట్లు అందుబా టులో ఉంచాలని అధికారులకు సూచించారు. సం బంధిత శాఖల అధికారులు, పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

---

# విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగడానికి సైన్స్ ఫెయిర్‌లు దోహద పడతాయి

**• నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు**



**కోరుట్ల ఫిబ్రవరి 28:** విద్యార్థులు భవిష్యత్ తరాలకు చెందిన శాస్త్రవేత్తలుగా ఎదగడా నికి సైన్స్ ఫెయిర్‌లు ఎంతగానో దోహదపడతాయని నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు బీజేపీ సీనియర్ నేత ప్రముఖ వై ద్యులు చిట్నేని రఘు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్ట ణంలోని నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ లో శుక్రవారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా పాఠశాల ఆ ధ్వర్యంలో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్ ఫో కార్యక్రమానికి ఆయన విశిష్ట అతిథిగా హాజర య్యారు.విద్యార్థులు రూపొందిం చిన పలు సైన్స్ ప్రదర్శనలను తిల కించారు. అనంతరం ఆయన మా ట్లాడుతూ ఈ విధమైన సైన్స్ ఫెయి ర్ కార్యక్రమాన్ని నిర్వహించడం అ నేది చాలా గొప్ప విషయం అన్నా రు. ఇందులో దాదాపు 1000కి పై గా ప్రాజెక్టులు నిర్వహించడం అభి నందనీయమన్నారు. ఈ ఆధునిక కాలంలో వినూత్న ఆలోచనలతో ముందుకు వచ్చే విద్యార్థులను పా ఠశాల యాజమాన్యం ఉపాధ్యా యులు మరింత ప్రోత్సహించాలని కోరారు. సైన్స్ ఎంతో అభివృద్ధి చెం దిన ఈ రోజుల్లో ప్రజలు మిడిమిడి నమ్మకాలను నమ్మకుండా నిరోధిం చడంలో ఇలాంటి సైన్స్ ఫెయిర్ కా ర్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయ ని అన్నారు. అదే విధంగా నిఖిల్ భరత్ కాన్వెంట్ హైస్కూల్ యాజ మాన్యం 25 సంవత్సరాలుగా ఇక్క డి విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనను అందిస్తున్నారన్నారు. జగిత్యాల జిల్లాలోనే నెంబర్ వన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలగా గు ర్తింపు పొంది ఎంతోమంది విద్యార్థు ల భవిష్యత్తుకు బంగారు బాటను వేసిందన్నారు.ఇప్పటివరకు సుమా రు రెండు వేలకు పైగా విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యను అభ్యసిం చడం విశేషమని ఇక్కడ చదువు కున్న వారిలో సుమారుగా 85 మం ది విద్యార్థులు వైద్య వృత్తిలో100 వందమంది విద్యార్థులు ఇంజనీ ర్లుగా సేవలు అందిస్తూ ఉండడం అభినందనీయమన్నారు. ఐఏఎస్ ఐపీఎస్ లో కూడా ఇక్కడ చదువు కున్న విద్యార్థులు ఎంపికవడం చా లా గొప్ప విషయమని సోషల్ వెల్ఫే ర్ జిల్లా అధికారిగా మరో విద్యార్థి పనిచేస్తుండడం విశేషమని అన్నా రు. అంతేకాకుండా అమెరికా లండ న్ జర్మనీలాంటి దేశాల్లో సైతం ఇక్క డి విద్యార్థులు వివిధ విభాగాల్లో పనిచేస్తుండడం హర్షణీయమ న్నారు. ఇప్పటివరకు పాఠశాలలో 100% ఉత్తీర్ణత సాధించడం పాఠ శాల యొక్క గుర్తింపును రెట్టింపు చేస్తుందని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. కాగా విద్యార్థుల ప్రతిభను గుర్తిం చేందుకు ఈ సైన్స్ ఫెయిర్ ఉప యోగపడుతుందన్నారు. సైన్స్ ఫే యిర్ ద్వారా విద్యార్థుల క్రియేటి విటీ వెలికి వస్తుందన్నా రు.విద్యా ర్థులకు ఉపాధ్యాయులు బోధిం చిన పాఠ్యాంశాలపై నైపుణ్యాన్ని వెలికి తీయడమే లక్ష్యంగా పని చేయాలని ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్ర ద్ధ వహించి నాణ్యమైన విద్యను అందించాలన్నారు. విద్యార్థుల ప్ర తిభను గుర్తించడం గురువుల బా ధ్యత అని విద్యార్థులు ఇక్కడే కా కుండా జిల్లా రాష్ట్ర జాతీయ స్థా యిలో కూడా సైన్స్ ఫెయిర్ ప్రద ర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర చాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థులు ఇప్పటి నుంచే జీవి తంలో పెద్ద పెద్ద గోల్స్ క్రియేట్ చేసు కుని వాటిని సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఇప్పుడు కష్టపడి ఇష్టపడి చదువుకుంటేనే భవిష్య త్తు బంగారు బాటవుతుందని 25 సంవత్సరాలు ఇష్టపడి చదివితే మిగతా 75 సంవత్సరాలు మంచి జీవితాన్ని పొందవచ్చన్నారు. ఇత ర రంగాల్లో విజయం సాధించిన వా రిని విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకొ ని కష్టపడి చదివితే అనుకున్న ల క్ష్యాలను ఈజీగా సాధించవచ్చన్నా రు. అనంతరం పాఠశాల నిర్వాహ కులను నిత్యసాయి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘు ఘనంగా సన్మానించారు. శా లువా కప్పి సత్కరించారు.కాగా ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హా జరైన నిత్యసాయి చారిటబుల్ ట్ర స్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ చిట్నేని రఘుని పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. శాలువా లతో సత్కరించారు. ఈ కార్యక్ర మంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సం జయ్ పాఠశాల వ్యవస్థాపకులు మండల విద్యాధికారి మేకల చంద్ర శేఖర్ ప్రధానోపాధ్యాయులు వీ.బీ మహర్షి మాజీ ఎంపీపీ మారు సా యిరెడ్డిన్యాయవాది ఆకుల ప్రవీణ్, నాయకులు జియా హుల్ హక్ మా ర్గం హన్మాండ్లు అంగడి పురుషో త్తం బర్ల రమేష్ పాఠశాల ఉపా ధ్యాయులు విద్యార్థులు విద్యార్థు ల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొ న్నారు.

# పెళ్లిళ్లలో ప్రీ వెడ్డింగ్ షూట్, డీజే నిషేధం సంప్రదాయానికి పట్టం!



**ఆదిలాబాద్ :**పెళ్లి అనేది రెండు మనసుల మధ్యన మాత్రమే కాదు.. రెండు కుటుంబాల మధ్యన కూడ అనుబంధాన్ని పెంచే పవిత్ర మైన బంధం. అయితే ఆధునికత పెరిగిన కొద్దీ వివాహ వేడుకల్లో పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఎక్కువైంది. ఫోటోషూట్లు, డీజే డాన్సులు, హల్దీ వంటి పాశ్చాత్య కార్య క్రమాలు పెళ్లిళ్లలో విస్తృతంగా చోటు చేసుకు న్నాయి. అయితే తెలంగాణలోని ఆదిలా బాద్ జిల్లా ఉట్నూర్ మండలానికి చెందిన శ్యాం నాయక్ తండా వాసులు తమ సంప్రదాయాలను కాపాడుకునేందుకు కీలక నిర్ణయం తీసుకున్నారు.– సంస్కృతిని పరిరక్షించేందుకు కీలక నిర్ణయంశివరాత్రి సందర్భంగా గ్రామస్థులు సమావేశమై, తమ ఆచారాలను, సంప్రదాయాలను గౌరవిస్తూ వివాహ వేడుకల్లో కొన్ని మార్పులు చేయాలని నిర్ణయించారు. అందులో ముఖ్యంగా ప్రీ వెడ్డింగ్ షూట్, డీజే మ్యూజిక్, హల్దీ వంటి పాశ్చాత్య సంస్కృతికి చెందిన కార్యక్రమాలను పూర్తిగా నిషేధించారు. ఈ నిర్ణయం గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఏకగ్రీవంగా తీసుకోవడం విశేషం.– సాంప్రదాయ పద్ధతిలోనే పెళ్లి వేడుకలుశ్యాం నాయక్ తండా వాసులు తమ సంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ, పెళ్లి వేడుకలను సంప్రదాయరీతిలో జరుపుకోవాలని నిర్ణయించారు. వధువు, వరుడు తమ కుటుంబ పెద్దల ఆశీస్సులతో, సంప్రదాయ దుస్తుల్లో, గ్రామ పెద్దల సమక్షంలో వివాహ బంధాన్ని గౌరవంగా కొనసాగించాలని తీర్మానించారు. ఆధ్యాత్మికతకు ప్రాముఖ్యత ఇస్తూ, సంగీత బంద్ కాకుండా సంప్రదాయ బృందాలతో పెళ్లి వేడుకలు జరపాలని నిర్ణయించారు.– తరం మారినా, సంప్రదాయం మారకూడదుఆధునికత పెరుగుతున్నా, మాతృసంస్కృతిని మరిచిపోవద్దని గ్రామస్థులు నొక్కిచెప్పారు. ఈ నిర్ణయం తండా యువతకు కూడా నచ్చింది. ఈ విధంగా తరం మారినా, తమ పూర్వీకుల సంప్రదాయాలను కొనసాగిస్తూ, కొత్త తరం పిల్లలకు సాంప్రదాయ విలువలను నేర్పించాలనే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నామని గ్రామ పెద్దలు తెలిపారు.– సాంప్రదాయాలకు ప్రాధాన్యంఈ నిర్ణయం ద్వారా పెళ్లిళ్లు అంత పాశ్చాత్యబద్ధంగా కాకుండా, సాంప్రదాయబద్ధంగా జరిపే అవకాశం కలుగుతుంది. డీజే మ్యూజిక్ వల్ల కలిగే శబ్ద కాలుష్యం తగ్గటమే కాకుండా, ఆర్థిక వ్యయం కూడా తగ్గుతుందని గ్రామస్థులు పేర్కొన్నారు.సంస్కృతి కాపాడుకోవాలన్న సంకల్పంతో ఆదిలాబాద్ జిల్లా శ్యాం నాయక్ తండా వాసుల నిర్ణయం, ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలవనుంది.

# ఎస్ఎల్బీసీ టన్నెల్లో ఇరుకున్న 8 మంది 100 శాతం బతికే అవకాశం లేదు

## : మంత్రి జూపల్లి



**హైదరాబాద్ :**తెలంగాణలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాజెక్టులో ఇరుక్కున్న 8 మంది కార్మికులు, అధికారులను కాపాడే అవకాశాలు అసాధ్యమని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. రెస్క్యూ ఆపరేషన్ లో నిమగ్నమైన అధికారులు, సహా యక బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ, ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే వారి ప్రాణా లను కాపాడడం సాధ్యం కాని పరిస్థితి ఏర్ప డిందని ఆయన తెలిపారు.(సుచియార్ లిఫ్ట్ బ్యారేజీ కెనాల్) టన్నెల్లో నిర్మాణ పనుల సమయంలో ఘోర ప్రమాదం జరిగింది. గుండ్లకొండ దగ్గర జరిగిన ఈ ప్రమాదంలో 8 మంది కార్మికులు లోపల చిక్కుకుపోయారు. తొలుత వీరిని సురక్షితంగా బయటకు తీసుకురావడానికి సహాయక చర్యలు వేగంగా ప్రారంభించారు. అయితే, టన్నెల్లో నీరు చేరడంతో పరిస్థితి మరింత క్లిష్టమైందని అధికారులు వెల్లడించారు.– పరిస్థితి పూర్తిగా చేజారిపోయినట్లు సమాచారంమంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ "ప్రస్తుత పరిస్థితులను చూస్తే లోపల ఉన్న కార్మికులు బ్రతికి బయటపడే అవకాశం లేదు. అన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఆక్సిజన్ కొరత, నీటి ప్రవాహం, ప్రమాద స్థితిలో ఉన్న టన్నెల్ గోడలు రెస్క్యూ ఆపరేషన్‌ను మరింత కష్టతరం చేశాయి" అని అన్నారు.– మృతదేహాల కోసం సెర్చ్ ఆపరేషన్ప్రస్తుతం రెస్క్యూ బృందాలు మృతదేహాలను వెలికితీసేందుకు ప్రయత్నిస్తున్నాయి. అవసరమైన యంత్రాలను ఉపయోగించి శిథిలాలను తొలగించడానికి చర్యలు కొనసాగుతున్నాయి.–మృతుల కుటుంబాలకు ప్రభుత్వం సహాయంఈ ప్రమాదంలో మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే, బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని వెల్లడించారు. ఈ ఘటన పట్ల రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తమవుతోంది. ప్రమాదానికి గల కారణాలను పరిశీలించి బాధ్యులను శిక్షించేందుకు ప్రభుత్వం దర్యాప్తు చేపట్టింది. మరోవైపు, ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అవసరమైన భద్రతా చర్యలను కఠినంగా అమలు చేయాలని అధికారులపై ఒత్తిడి పెరుగుతోంది.

# కేరళలో మాస్ మర్డర్స్...

## ఐదుగురు ఫ్యామిలీ మెంబర్స్ ని చంపేశాడు!

**కేరళ :**కేరళలోని తిరువనంతపురం శివారులోని పోలీస్ స్టేషన్ లోకి అఫాన్ అనే 23 ఏళ్ల వ్యక్తి వెళ్లి.. అక్కడున్న పోలీసు అధికారికి ఓ విషయం చెప్పాడు. అదేమిటంటే... తాను తన తల్లి, అమ్మమ్మ, స్నేహితురాలు, సోదరుడు సహా ఆరుగురు వ్యక్తులను హత్య చేసినట్లు పేర్కొన్నాడు. దీంతో.. పోలీసులు తొలుత కాస్త సందేహంగా చూడగా.. ఎవరెవరిని ఎక్కడెక్కడ ఎలా చంపిందీ వివరించడంతో షాకయ్యారని అంటున్నారు.అవును.. కేరళలో అత్యంత ఘోరమైన ఘటన వెలుగులోకి వచ్చింది. ఇందులో భాగంగా... అఫాన్ అనే వ్యక్తి ఇంట్లో తల్లి, అమ్మమ్మ, స్నేహితురాలు, తమ్ముడు, మామ, అత్త ఇలా ఆరుగురిపై అత్యంత పాశవికంగా దాడి చేశాడు. ఈ దాడిలో ఐదుగురు మృతి చెందగా.. అతడి తల్లి మాత్రం ప్రస్తుతం ఆస్పత్రిలో పోరాడుతోందని చెబుతున్నారు. ఈ విషయం ఇప్పుడు సంచలనంగా మారింది.

నివేదికల ప్రకారం... దుబాయ్ లో బిజినెస్ చేస్తున్న తన తండ్రి రూ.75 లక్షల అప్పులు చేశాడని.. దీనివల్ల తాము ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నామని అఫాన్ చెబుతున్నాడంట. ఈ సమయంలో కుటుంబ సభ్యులు ఎవరూ తనకు సహాయం చేయడానికి అంగీకరించలేదని.. దీంతో అందరిపైనా ఆగ్రహంతో దాడి చేశాడని చెబుతున్నారు. ఈ క్రమంలో తన స్నేహితురాలిని చంపడం గమనార్హం.



ఈ సమయంలో తీవ్ర ఆగ్రహంలో ఉన్న అఫాన్.. మొదట తన ఇంట్లో ఉన్న తల్లి, అతని స్నేహితురాలిపై పదునైన వస్తువుతో దాడి చేశాడని తెలుస్తోంది. అనంతరం.. తన తమ్ముడు (13)ని సుత్తితో కొట్టి చంపాడని చెబుతున్నారు. అనంతరం తన ఇంటి నుంచి బయలుదేరిన అఫాన్.. తన మామ ఇంటికి వెళ్లాడు. ఈ సందర్భంగా అక్కడ తన మామ, అత్తలతో కాసేపు వాదన చేశాడు!

అనంతరం ఇద్దరినీ చంపాడని చెబుతున్నారు. ఆ తర్వాత తన మామ ఇంటి నుంచి బయలుదేరి.. తన అమ్మమ్మ ఇంటికి వెళ్లి.. అక్కడ ఆమెను కూడా చంపాడు. అయితే... ఈ ఆరుగురిలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న అఫాన్ తల్లి మాత్రం ప్రస్తుతం ప్రాణాలతో పోరాడుతుండగా.. మిగిలిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు చెబుతున్నారు.ఈ సందర్భంగా స్పందించిన పోలీసులు... తన తండ్రి అప్పు విషయంలో ఇంట్లో గొడవ జరిగిందని.. దీంతో, ఎవరూ బతకకూడదని నిర్ణయించుకున్నట్లు అఫాన్ తెలిపాడని అన్నారు. ఈ సమయంలో సహాయం కోసం తన తల్లి, అమ్మమ్మ,

బంధువులను సంప్రదించగా.. సాయం చేయడానికి ఎవరూ ముందుకు రాలేదని చెప్పాడని తెలిపారు.అయితే... అఫాన్ ఇంటి పొరుగువారు స్పందిస్తూ... మంచి స్వభావం గల వ్యక్తి, మృదువుగా మాట్లాడే వ్యక్తిగా అతడిని అభివర్ణించారు. ఈ సందర్భంగా అతని తమ్ముడిని చంపడాన్ని చూసి షాకైనట్లు చెప్పారని అంటున్నారు. అతను అలా చేశాడంటే నమ్మలేకపోతున్నాం అనేది ఇరుగుపొరుగువారి మాటగా చెబుతున్నారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతుందని పోలీసులు వెల్లడించారు!

# ప్రశాంత్ కిశోర్ కి ఎమ్మెల్యేగా గెలిచే సత్తా ఉందా. ?



**బీహార్ :**శకునాలు చెప్పే బల్లి కుడితెలో పడిందని ఒక ముతక సామెత. ఎన్నికల వ్యూహకర్త రాజకీయ పార్టీ అధినేతగా కొత్త అవతారం ఎత్తిన ప్రశాంత్ కిశోర్ అలియాస్ పీకే పరిస్థితి కూడా అలాగే ఉందా అన్న దాని మీద పొలిటికల్ గా సెటైర్లు పడుతున్నాయి.పీకే జన సూరజ్ అని ఒక పార్టీ పెట్టారు. ఆ పార్టీ బీహార్ లో ఏమీ పెద్దగా రాజకీయ ప్రదర్శన చేసింది లేదు. అయితే అసెంబ్లీ ఎన్నికల్లో సంచలనాలు సృష్టిస్తామని చెబుతోంది. అంతే కాదు బీహార్ సీఎం నితీష్ కుమార్ ని మాజీ సీఎం అవుతారని పీకే జోస్యం చెబుతున్నారు.నిజానికి చూస్తే బీహార్ ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ చాలా కాలంగా పాలిస్తున్నారు. ఆయన 2005 నుంచి మధ్యలో కొద్ది నెలలు తప్పించి మొత్తంగా బీహార్ కి సీఎంగా పాలిస్తున్నారు. ఇంతలా సుదీర్ఘంగా బీహార్ ని పాలించిన నేత మరొకరు లేరు.

ఏడున్నర పదుల వయసుకు చేరువ అవుతున్న నితీష్ ఈసారి కూడా గెలిస్తే మళ్ళీ సీఎం అవుతారని ఆయన పార్టీ జేడీయూ నేతలు చెబుతూంటారు. అయితే నితీష్ 1977 ఎమర్జెన్సీ నుంచి విద్యార్ధి రాజకీయాల్లో మొదలెట్టి ఈ ఈ రోజు దాకా కొనసాగుతున్నారు.దాంతో ఆయన రాజకీయంగా విశ్రాంతి తీసుకుని కుమారుడిని వారసుడిగా ముందుకు తెస్తారు అన్న టాక్ ఒక వైపు ఉంది. మరో వైపు ఆయన కేంద్రంలోకి వెళ్తారని కూడా ఉంది. అవేవీ లేదు ఆయనే మళ్ళీ సీఎం అని జేడీయూ నేతలు బల్ల గుద్దుతున్నారు. ఈ నేపథ్యంలో నితీష్ కుమార్ వయోభారంతో ఉన్నారని ఆయన సీఎం సీటు ఎక్కేందుకు ఫిట్ గా లేరని ఒక బాంబు పేల్చారు జన సూరజ్ పార్టీ అధినేత ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ అలియాస్ పీకే.ఆయన తాజాగా నితీష్ కుమార్ గురించి చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. నితీష్ కుమార్ శారీరకంగానే కాదు మానసికంగా పూర్తిగా అలసిపోయారు అని అని అంటున్నారు. పైగా ఆయన రిటైర్ అయిపోయారు అని కూడా పీకే స్టేట్మెంట్ ఇచ్చేశారు.నితీష్ రాజకీయ పలుకుబడి మీద బలం మీద కూడా పీకే సెటైర్లు వేశారు. నితీష్ పార్టీకి ఎపుడూ బీహార్ గద్దెని ఏలేందుకు పూర్తి మెజారిటీ రాలేఅని అయిత్గే ఆయన పొత్తులతోనే సీఎం గా అలా కంటిన్యూ అయ్యారని నిందించారు.ఇలా రెండు దశాబ్దాలుగా బీహార్ ని ఎదురులేకుండా పాలించిన నితీష్ కుమార్ రాజకీయ జీవితం ఈ ఏడాది అక్టోబర్ లో జరిగే ఎన్నికలతో ముగియబోతోంది అని పీకే జోస్యం చెప్పేశారు. ఆయన మాజీ సీఎం కాబోతున్నారు అని కూడా సంచలన ప్రకటన చేశారు.

బీహార్ ఎన్నికల్లో జేడీయో ఓటమి ఖాయమని పీకే బల్ల గుద్దుతున్నారు. అంతే కాదు పీకే సొంత పార్టీ జనసూరజ్ వచ్చే ఎన్నికల్లో సంచలనం సృష్టిస్తుందని కూడా ఆయన చెప్పుకుంటున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ లో జనసూరజ్ పార్టీ భారీ ఎత్తున ర్యాలీ చేపడుతుందని ఆయన చెప్పారు.ఒకనాడు నితీష్ కి ప్రియ మిత్రుడిగా ఎన్నికల సలహాలు ఇచ్చిన వ్యూహకర్తగా ఆంతరంగికుడిగా మెలిగిన పీకే ఇపుడు నితీష్ కుమార్ ని మాజీ సీఎం కాబోతున్నారని చెబుతున్నారు. అంతే కాదు నితీష్ కుమార్ ఇప్పటికే రిటైర్ అయిపోయారని అంటున్నారు. మరి ఇది నిజమా గ్రౌండ్ లెవెల్ రియాలిటీ అలాగే ఉందా లేక పీకే సొంతంగా చేసిన సర్వేలో తేలిందా లేక పీకే ప్రత్యర్ధి పార్టీ కాబట్టి ఇలా నిప్పులు చెరుగుతున్నారా అంటే ఆలోచించాల్సిందే అని అంటున్నారు.ఇవన్నీ అలా ఉంచితే పీకేకి ఎమ్మెల్యేగా తానుగా గెలిచి అసెంబ్లీకి వెళ్ళే సత్తా ఉందా అన్న చర్చ సాగుతోంది. పీకే రాజకీయ సర్వేలు జోస్యాలు ఆయనకు ఏ మాత్రం సరిపడవని ఆయనను అందలం ఎక్కించలేవని అంటున్నారు. అంతే కాదు పీకే పొలిటికల్ లీడర్ మెటీరియల్ కాదని కూడా ప్రత్యర్ధులు అంటూంటారు. ఆయన గెలిచే పార్టీల తరఫున వకాల్తా పుచ్చుకుని వారిని గెలిపించిన క్రెడిట్ ని తన ఖాతాలో వేసుకుంటూంటారు అన్న విమర్శలు ఉన్నాయి.పీకే బిగ్ పొలిటికల్ లీడర్ ఇమేజ్ ని తానుగా క్రియేట్ చేసుకున్నారు తప్ప నిజానికి ఆయనకు అంత సీన్ ఉందా అన్నది పెద్ద ప్రశ్న. బీహార్ లో ఆయన పార్టీ ఈసారి ఎన్ని చోట్ల డిపాజిట్లు సాధిస్తుంది అన్నది కూడా మరో ప్రశ్న. ఇంతకీ పీకే ఒకే ఒక్కడుగా అయినా నెగ్గి అసెంబ్లీకి వస్తే ఆయన పార్టీ అక్కడికి సంచలనాలు సృష్టించినట్లే అని అంటున్నారు. నితీష్ కుమార్ వంటి వరిష్ట నేత మీద విమర్శలు చేసే ముందు పీకే తన రాజకీయ స్థాయి చూసుకోవాలి కదా అని జేడీయూ నేతలతో పాటు అంతా అంటున్నారు అంటే పీకే పొలిటికల్ గా చాలా నేర్చాల్సి ఉంది మరి.

# గోరంట్ల మాధవ్ కు నో గ్యాప్.. తాజాగా మరో బిగ్ షాక్!



**విజయవాడ :**మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అత్యాచార బాధితుల పేర్లు బహిర్గతం చేసిన కేసులో.. గురు వారం సాయంత్రం అనంతపురంలోని మాధవ్ ఇంటికి చేరు కున్న పోలీసులు నోటీసులు జారీ చేశారు. అనంతరం మాధవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దీంతో.. ఆ వ్యాఖ్యలపై తాజాగా మరోకేసు నమోదైంది.అవును... వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ కు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా మార్చి 5వ తేదీ ఉదయం 10 గంటలకు విజయవాడ సూర్యారావుపేటలోని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొన్నారు.ఈ సందర్భంగా స్పందించిన మాధవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు చేసుకుంటూపోతే రాష్ట్రంలో కచ్చితంగా అంతర్యుద్ధం రావడానికి ఎంతో దూరం లేదని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో.. రాష్ట్రంలో రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను కూటమి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేస్తోందని అన్నారు.ఈ సందర్భంగా... నేరస్థులను అరెస్ట్ చేయకుండా.. నేరం జరిగిన విధానాన్ని ప్రశ్నిస్తే కేసులు నమోదు చేయడం ఎంత వరకూ సమంజసమని ప్రశ్నించారు. ఏది ఏమైనా... పోలీసులకు తను కచ్చితంగా సహకరిస్తానని మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ తెలిపారు. ఈ నేపథ్యంలోనే తాజాగా అనంత పురంలో మరోకేసు నమోదైంది.ఇలా తనకు విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు నోటీసులు ఇచ్చిన అనంతరం స్పందిస్తూ... వైసీపీ నేతలను అక్రమంగా అరెస్ట్ చేస్తున్నారని.. ఇలానే చేసుకు ంటూపోతే రాష్ట్రంలో అంతర్యుద్ధం మొదలవుతుందని చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో... అతనిపై చర్యలు తీసుకోవాలని కూటమి నేతలు అనంతపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాగా... గత ఏడాది అక్టోబర్ 21న గోరంట్ల మాధవ్ అనంతపురంలోని తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ.. కొన్ని ప్రాంతాల్లో అత్యాచారం, హత్యకు గురైన బాధితుల పేర్లు బహిర్గతం చేశారు! ఈ నేపథ్యంలోనే రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ అదే ఏడాది నవంబర్ లో విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులకు మాధవ్ పై ఫిర్యాదు చేశారు.

దీంతో... సెక్షన్ 23(4), ఆఫ్ పోక్సో, బీ.ఎన్.ఎస్.ఎస్. 72, 79 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు పోలీసులు. ప్రస్తుతం ఇదే కేసులో సైబర్ క్రైమ్ పోలీసులు విచారించనున్నారు. మరి తాజాగా అనంతపురంలో అందిన ఫిర్యాదును ఏ మేరకు సీరియస్ గా తీసుకుంటారనేది వేచి చూడాలి!

# బద్రీనాథ్ లో పెను ప్రమాదం... మంచుచరియల కింద 47 మంది!



**ఉత్తరాఖండ్ :**ఉత్తరాఖండ్ లో పెను ప్రమాదం చోటుచేసుకుంది. ఇందులో భాగంగా... గత కొన్ని రోజులుగా ఇక్కడ భారీగా మంచు కురుస్తుండటంతో శుక్రవారం ఉదయం మంచు చరియలు విరిగిపడ్డాయి. బద్రీనాథ్ ధామ్ లోని నేషనల్ హైవేపై ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ సమయంలో 47 మంది ఆచూకీ ఆందోళనకరంగా మారింది!అవును... ఉత్తరాఖండ్ లోని బద్రీనాథ్, దాని పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. చమేలీ బద్రీనాథ్ రహదారిపై మంచు చరియలు విరిగిపడ్డాయి. ఈ సమయంలో ఆ మంచు చరియల కింద సుమారు 57 మంది రోడ్డు నిర్మాణ కార్మికులు చిక్కుకున్నారని.. అయితే, అందులో 10 మందిని రక్షించారని తెలుస్తోంది.మానా గ్రామం సమీపంలో జరిగిన ఈ ఘటనలో మిగిలిన 47 మంది కార్మికుల ఆచూకీ తెలియలేదని అంటున్నారు. వీరంతా మంచు కింద చిక్కుకున్నారని చెబుతున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ సమయంలో... బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ (బీ.ఆర్.వో) బృందలు సంఘటనా స్థలానికి చేరుకున్నాయి!ఇదే సమయంలో ఎస్.డీ.ఆర్.ఎఫ్, ఎన్.డీ.ఆర్.ఎఫ్. లతో పాటు ఇండో టిబెటన్ బోర్డర్ ఫోర్స్ (ఐటీబీపీ) సహాయక చర్యల్లో పాల్గొన్నారని అంటున్నారు. ఈ సందర్భంగా స్పందించిన బీ.ఆర్.వో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్.. మూడు నుంచి నాలుగు అంబులెన్స్ లను సంఘటనా స్థలానికి పంపినట్లు తెలిపారు. భారీ మంచు కారణంగా సహాయక చర్యలు ఆలస్యం అయ్యాయని అన్నారు.మరోపక్క... ఉత్తరాఖండ్ తో సహా అనేక కొండ ప్రాంతాలకు భారత వాతావరణ శాఖ (ఐ.ఎం.డీ) ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇందులో భాగంగా... శుక్రవారం అర్ధరాత్రి వరకూ సుమారు 20 సెం.మీ. వరకూ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. ఈ నేపథ్యంలో ఆ 47 మంది ఆచూకీపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయని అంటున్నారు.

# కూటమి ప్రభుత్వంలో రెండు రెడ్‌బుక్‌లు.. ఒకటి లోకేష్.. రెండోది...?



**విశాఖ:**రెడ్ బుక్ అనే పేరు ఏపీలో పొలిటికల్‌గా మంచి హీట్ పెంచుతోంది. వైసీపీ నేతలు అయితే రెడ్ బుక్ రాజ్యాంగం ఏపీలో అమలు చేస్తున్నారని.. రెడ్ బుక్ పాలనే ఏపీలో నడుస్తోందని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచే తీవ్ర ఆరోపణలు చేస్తోన్న సంగతి తెలిసిందే. రెడ్ బుక్‌ను అడ్డం పెట్టుకుని వైసీపీ నేతలను.. ఆ పార్టీ సానుభూతి పరులను రకరకాలుగా వేధిస్తున్నారని వైసీపీ వాళ్లు ఆరోపణలు చేస్తున్నారు.తాజాగా మాజీ వైసీపీ నేత.. సినీనటుడు పోసాని కృష్ణ మురళి అరెస్టు అయ్యారు. దీంతో మరోసారి రెడ్‌బుక్ రాజ్యాంగం మీద వైసిపి తీవ్ర ఆరోపణలు చేస్తుంది. వైసీపీ నేతలు అందరూ రెడ్‌బుక్ రాజ్యాంగంతోనే ఆంధ్రప్రదేశ్లో పాల న నడుస్తుంది అంటూ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ఈ క్రమంలోనే విశాఖ దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే.. వైసీపీ నేత వాసుపల్లి గణేష్ కుమార్ రెడ్‌బుక్ మీద తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన గతంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నేత. తాజాగా ఆయన మాట్లాడుతూ మండిపడ్డారు.

# గుడివాడ తమ్ముళ్ల డిమాండ్ విన్నారా బాబూ!

**గుడివాడ :**రాష్ట్రంలో అరెస్టుల పర్వం కొనసాగుతోంది. వైసీపీ హయాంలో నోరు పారేసుకుని దూషణలతో విరుచుకు పడిన వారిని వరుస పెట్టి.. అరెస్టు చేస్తున్న విషయం తెలిసిందే. కొందరిని సోషల్ మీడియా కేసుల్లో అరెస్టు చేస్తుంటే.. మరికొందరిని ఇతర కేసుల్లోనూ అరెస్టు చేస్తున్నారు. గత వారంలో రెండు కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. గతంలో నారా కుటుంబంపై తీవ్ర ఆరోపణలు చేసిన వల్లభనేని వంశీని అరెస్టు చేశారు. కారణం ఏదైనా ఆయన జైల్లో ఉన్నారు.దీంతో గన్నవరం నియోజకవర్గంలోని టీడీపీ శ్రేణులు సంబరాలు చేసుకున్నాయి. అరెస్టు తర్వాత.. అంతో ఇంతో తమకు సానుభూతి వస్తుందని అనుకున్నా.. నాయకులకు అలాంటిదేమీ చిక్కలేదు. ఇక, ఇప్పుడు పోసాని కృష్ణమురళి అరెస్టు., దీనిపై కూడా.. టీడీపీ నాయకులు సహాజనసేన నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పాపం అమాయకుడు.. అంటూ వైసీపీ నేతలు చేసిన వ్యాఖ్యలకు కౌంటర్లు ఇస్తున్నారు.



గతంలో పోసాని చేసిన వ్యాఖ్యల వీడియోలను వైరల్ చేస్తున్నారు.కట్ చేస్తే.. ఇప్పుడు గుడివాడ తమ్ముళ్లు ఆవేదనలో ఉన్నారు. ఇక్కడ నుంచి గతంలో విజయందక్కించు కుని వైసీపీ హయాంలో మంత్రిగా పనిచేసిన కొడాలి నాని అరెస్టు కోసం చాలా మంది ఎదురు చూస్తున్నా రు. చంద్రబాబు, నారా లోకేష్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేయడంతోపాటు.. చంద్రబాబును వాడు.. వీడు అంటూ ఆయన వ్యాఖ్యానించిన విషయాలను వారు ప్రస్తావిస్తున్నారు. ఇన్ని నెలలు అయిపోయినా.. గుడివాడ నానిపై ఎవరూ ఫిర్యాదులు చేయలేదా? లేక చేసినా.. మౌనంగా ఉన్నారా? అనేది పెద్ద చర్చగా మారింది. పెట్టాలంటే అనేక కేసులు..!గుడివాడ నానీపై పెట్టాలంటే.. అనేక కేసులు ఉన్నాయని టీడీపీ వర్గాల్లో చర్చ సాగుతోంది. గతంలో నేరుగా చంద్రబాబుపైనా.. నారా లోకేష్‌లపైనా చేసిన దూషణలను ప్రస్తావిస్తున్నారు. అలాగే.. తన సొంత నియోజకవర్గంలో పెద్ద ఎత్తున వేదికలు నిర్మించి.. క్యాసినో వంటివి ఆడించిన విషయాన్ని కూడా ప్రస్తావి స్తున్నారు. ఇక, దురుసు ప్రవర్తన, నియోజకవర్గంలో టీడీపీ నేతలపై దాడులు ఉండనే వున్నాయి. అయినప్పటికీ.. నానీ విషయంలో ఎందుకో ఉదాసీనంగా ఉన్నారంటూ.. గుడివాడ నేతలు గుసగుసలా డుతుండడం గమనార్హం.

# మరో దారుణం భార్య వేధింపులకు భర్త ఆత్మహత్య.. కన్నీటితో సెల్ఫీ వీడియో!



**బెంగళూరు:**గత ఏడాది డిసెంబర్ లో బెంగళూరులో టెకీ అతుల్ సుభాష్ ఆత్మహత్య వ్యవహారం దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో అతుల్.. ఆత్మహత్యకు ముందు సుమారు 40 పేజీల లేఖతో పాటు 80 నిమిషాల వీడియో కూడా రికార్డ్ చేశాడు! బెంగళూరులోని ఓ ప్రైవేటు సంస్థలో సీనియర్ ఎగ్జిక్యూటివ్ గా పనిచేస్తున్న అతుల్ సుభాష్.. తన భార్య, ఆమె కుటుంబ సభ్యులు విపరీతంగా వేధించినట్లు తెలిపాడు. ఈ సమయంలో.. ఆ ఘటనను గుర్తుకు తెచ్చేలా మరో టెక్కీ ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. ఆత్మహత్యకు ముందు.. ఇతడు కూడా ఒక భావోద్వేగ వీడియో రికార్డ్ చేసి, అందులో తన భార్యపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. దీంతో... ఈ ఘటన తీవ్ర సంచలనంగా మారింది. ఈ సందర్భంగా.. బెంగళూరులో అతుల్ సుభాష్ ఘటన జ్ఞప్తికి తెస్తున్నారు నెటిజన్లు. అవును... ఉత్తరప్రదేశ్ లోని ఆగ్రా డిఫెన్స్ కాలనీకి చెందిన మానవ్ శర్మ (35) ఐటీ కంపెనీలో రిక్రూట్మెంట్ మేనేజర్ గా పనిచేస్తున్నారు. ఈ సమయంలో తాజాగా తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. అంతకంటే ముందు.. ఓ భావోద్వేగ వీడియో రికార్డ్ చేసి, అందులో తన భార్యపై తీవ్ర ఆరోపణలు చేశారు. ఆ వీడియోలో శర్మ కన్నీటి పర్యంతమవుతూ మాట్లాడారు! ఈ సందర్భంగా... తన భార్య తనను విపరీతంగా వేధించి ందని.. తనతో తరచూ దురుసుగా ప్రవర్తించేదని.. ఆమె నడవడికపైనా తనకు అనుమానం వచ్చిందని.. ఈ క్రమంలో ఇది వరకే తాను ఆత్మహత్య చేసుకోవాలని ప్రయత్నించానని.. రోజు రోజుకీ తన భార్య వల్ల మరింత మానసిక క్షోభకు గురవు తున్నానని.. అందువల్లే అంతిమంగా ఈ నిర్ణయం తీసు కున్నానని వెల్లడించారు!ఇదే వీడియోలో మానవ్ తన తల్లి తండ్రులకు క్షమాపణలు చెప్పారు. ఇందులో భాగంగా.. పాపా, మమ్మీ, అక్కా.. సారీ.. ఇక నేను వెళ్లిపోతున్నా" అని అన్నారు. ఈ సందర్భంగా.. సమాజంలో పురుషుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఉండా ల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎవరో ఒకరు దయచేసి మగవారి గురించి గొంతు విప్పాలని మానవ్ కోరుతూ... ఉరి బిగించుకున్నారు!ఈ వ్యవహారంపై మానవ్ తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా.. తన కుమారుడికి గత ఏడాది వివాహం అయ్యిందని.. పెళ్లి తర్వాత ఉద్యోగరీత్యా తనతో పాటు తన భార్యను ముంబైకి తీసుకె ళ్లాడని.. అయితే, అక్కడ తరచూ గొడవలు జరిగేవని.. కుటుంబాన్ని తప్పుడు కేసుల్లో ఇరికించేందుకు ఆమె బెదిరి ంచేదని తెలిపారని తెలు స్తోంది. ఇదే సమయంలో... తమ కోడలు, కుటుంబ సభ్యులతో కలిసి తన కుమారుడిని విపరీ తంగా బెదిరించారని.. అందు వల్లే మానవ్ తీవ్ర మానసిక ఒత్తి డికి గురై ఆత్మహత్య చేసు కున్నారని తెలిపారని అంటు న్నా రు. ఈ ఘటన.. భార్య వేధిం పులు తాళలేక అంటున్నారు.

# డ్రోన్లు.. కుక్కలతో పూణె రేప్ కేస్ నిందితుడ్ని పట్టేశారు


**పూణె:**దేశ వ్యాప్తంగా సంచలనంగా మారిన పూణె రేప్ కేస్ నిందితుడ్ని పోలీసులు పట్టుకున్నారు. అక్కా అంటూ మాయమాటలు చెప్పి.. మహారాష్ట్ర ఆర్టీసీ బస్సులోకి తీసుకెళ్లి రేప్ చేసిన వైనంపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తమవుతోంది. ఈ కేసులో నిందితుడ్ని 75 గంటల్లోనే పోలీసులు పట్టుకున్నారు. నిందితుడ్ని గుర్తించేందుకు జాగిలాలు.. డ్రోన్లను కూడా రంగ ంలోకి దించారు. మొత్తానికి పోలీసుల ప్రయత్నాలు ఫలి ంచాయి. మహారాష్ట్రలోని పూణె నగరంలో చోటు చేసుకున్న ఈ అత్యాచార ఘటన పెను సంచలనంగా మారింది. అత్యంత రద్దీగా ఉండే బస్ స్టేషన్లలో ఒకటైన స్వర్ గేట్ లో మంగ ళవారం ఉదయం ఆరు గంటల వేళలో ఈ దారుణం చోటు చేసుకుంది. సొంతూరుకు వెళ్లేందుకు ఒక యువతి బస్టాండ్ కు చేరుకుంది. 'అక్కా' అంటూ ఆమెతో మాటలు కలిపిన నిందితుడు ఆమె వెళ్లాల్సిన ఊరికి చెందిన బస్సు వేరే చోట ఉందని నమ్మించాడు. ఆ బస్సు బస్ స్టేషన్ కు కాస్త దూరంలో ఉందని చెప్పాడు.అతడి మాటల్ని నమ్మిన ఆ యువతి.. కాస్త



దూరంలో ఎవరూ లేని చోట ఆగి ఉన్న బస్సును చూపించాడు. మహారాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన బస్ దగ్గరకు ఆమెను తీసుకెళ్లాడు. ఎవరూ లేరు కదా? అంటే.. బస్సు లోపల నిద్ర పోతుంటారని.. లైట్లు వేసుకోలేదని నమ్మించాడు. బస్సులోపలకు వెళ్లినంతనే ఖాళీగా ఉండటం.. ఆ వెంటనే బస్సు డోర్ మూసిన దుర్మార్గుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. అత్యాచారానికి కేవలం వంద మీటర్ల దూరంలోనే పోలీస్ స్టేషన్ ఉండటం.. ఈ అత్యాచార ఘటనపై తీవ్ర నిరసన వ్యక్తమైంది.దీంతో అలెర్టు అయిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడు దత్తాత్రేయ రామదాస్ గా గుర్తిం చారు. గతంలో అతడిపై పలు నేరాల మీద కేసులు న్నాయి. 2019 నుంచి బెయిల్ మీద ఉన్న అతన్ని పట్టుకు నేందుకు 13 స్పెషల్ టీంలను ఏర్పాటు చేశారు. నిందితుడ్ని అదుపులోకి తీసుకునే విషయాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు.. నింది తుడి ఆచూకీ కోసం డ్రోన్లు.. జాగిలాల్ని స్వ తం రంగంలోకి దించారు.ఇతగాడి ఆచూకీ తెలిపిన వారికి రూ.లక్ష రివార్డు ప్రకటించారు. శ్రీరూర్ చెరుకు తోటలో దాక్కు న్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. గురువారం అర్థ రాత్రి నిందితుడికి ఆకలేసి ఒక ఇంటికి వెళ్లాడు. వారు ఇతన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చా రు. వెంటనే స్పం దిం చిన పోలీసులు ఆ ప్రాంతానికి చేరుకొని రామ్ దాస్ ను అరెస్టు చేశారు. వీడిని కఠినంగా శిక్షించాలన్న డిమాండ్ వస్తోంది.

# మాది మూలధన వ్యయం..
## వైసీపీది వ్యక్తిగత వ్యయం పయ్యావుల

**అమరావతి:**ఏపీ బడ్జెట్ సమావేశాల్లో శుక్రవారం 2025-26 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మూల ధన వ్యయం(క్యాపిటల్ ఎక్స్ పెడించర్) గురించి మాట్లాడుతూ.. తాము మూల ధనవ్యయం అనే పదానికి నిర్దిష్ట అర్థంలో నిధులు ఖర్చు చేస్తున్నట్టు చెప్పారు. కానీ, వైసీపీ ఇదే పేరుతో వ్యక్తిగత వ్యయానికి ప్రజాధనాన్ని ఖర్చుచేసిందని విమర్శించారు. దీనిని మూల ధన వ్యయం ఎలా అంటారో తెలియదన్నారు.మంత్రి ఏమన్నారంటే..గతంలో ఎన్నడూ లేని విధంగా క్యాపిటల్ ఎక్స్ పెడించర్ గురించి ఎక్కువగా చర్చ జరుగుతోంది. క్యాపిటల్ ఎక్స్ పెడించర్ అంటే ఏంటనేది సామాన్యుని భాషలో చెప్పాలంటే.. ఒక రైతు భూమి కొనడం క్యాపిటల్ ఎక్స్ పెడించర్. ఆ భూమిని సాగు చేసుకోవడానికి అవసరమైన బావి తవ్వడం.. బోరు వేయడం క్యాపిటల్ ఎక్స్ పెడించర్. సాగునీటి ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాలు వంటి వాటిపై ఖర్చు చేస్తే.. తిరిగి అవి ఆదాయాన్ని కల్పిస్తాయి. ఇదే నిజమైన మూలధన వ్యయ లక్ష్యంఅని మంత్రి వివరించారు.మూల ధన



వ్యయానికి ప్రధాన ఉదాహరణ పట్టిసీమ ప్రాజెక్టేనని మంత్రి చెప్పారు. 1600 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి.. కట్టిన పట్టిసీమ ప్రాజెక్టు ఈ రాష్ట్ర రైతాంగానికి ఐదేళ్లల్లో 44 వేల కోట్ల రూపాయలను సంపా దించే అవకాశాన్ని కల్పించిందని వివరించారు. అయితే.. వైసీపీ హయాంలో మూల ధన వ్యయం అంటే.. వందల కోట్లతో సముద్ర తీరాన ప్యాలెస్సులు(రుషి కొండపై) కట్టుకోవడంగా మార్చేశారని ఆక్షేపించారు.అంతేకాదు.. సర్వే రాళ్లపై బొమ్మల(జగన్) కోసం రూ.650 కోట్లు తగలపెట్టారని.. కానీ ఇది.. ప్రజలకు ఉపయోగపడే క్యాపిటల్ ఎక్స్ పెడించర్ కాదని పయ్యావుల విమర్శించారు.

# అద్భుతంగా, కాకతీయుల కీర్తికి సాక్షిగా వరంగల్ రైల్వేస్టేషన్.. ప్రైడ్ ఆఫ్ అమృత్ భారత్!



**వరంగల్:**భారతీయ రైల్వే ప్రగతి పథంలో దూసుకుపోతోంది. ప్రయాణికులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలన్న ఉద్దేశంతో అమృత్ భారత పథకంలో భాగంగా రైల్వే స్టేషన్ల పునర్ అభివృద్ధి పనులు చేస్తూ దేశవ్యాప్తంగా చాలా రైల్వేస్టేషన్లో అధునాతన వసతులతో అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతోంది. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 40రైల్వే స్టేషన్ లను 2,737 కోట్ల అంచనా వ్యయంతో ఆధునిక వసతులతో ప్రయాణికులకు సౌకర్యాలను అందించడానికి రైల్వే ఆధునికీకరణ పనులను చేస్తుంది.రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులుఇదే క్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ రైల్వే స్టేషన్ ను కూడా ఆధునీకరించడానికి యుద్ధ ప్రాతిపదికన పనులను చేస్తుంది. దాదాపు వరంగల్ రైల్వే స్టేషన్ పనులు సగానికి పైగా పూర్తయ్యాయని చెప్పాలి. ఓరుగల్లు జిల్లాకు ఉన్న గొప్ప చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను తెలియజేసేలా అద్భుతమైన నిర్మాణాలతో ఆధునిక సౌకర్యాలతో రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులను చేపట్టింది.ఈ పనులలో భాగంగా కాకతీయ వాస్తు శిల్పం నుండి ప్రేరణ పొంది కాకతీయ కీర్తి తోరణాన్ని ప్రతిబింబిస్తూ రైల్వే స్టేషన్ ఎంట్రన్స్ రూపొందించారు. స్టేషన్ భవనం ముఖద్వారాన్ని అభివృద్ధి చేయడం మాత్రమే కాకుండా ఆకర్షణీయమైన ప్రవేశ ద్వారాన్ని ఏర్పాటు చేశారు. ప్రయాణికుల సౌకర్యం కోసం 12 మీటర్లు వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని చేశారు. అంతేకాదు మూడు లిఫ్టులు, నాలుగు ఎస్కలేటర్లను ఏర్పాటు చేశారు.గొప్ప అనుభూతి కలిగించేలా వరంగల్ రైల్వే స్టేషన్‌ప్లాట్ఫామ్ ల వద్ద కూడా మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నారు. రైల్వే స్టేషన్ గోడలు, టాయిలెట్స్ అందమైన రంగులతో తీర్చిదిద్దారు. వెయిటింగ్ హాల్ తో పాటు రైల్వే స్టేషన్ ఆవరణలో పచ్చదనాన్ని పెంచడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. రైల్వే స్టేషన్ అంటే ఒక ఆహ్లాదకరమైన ప్రాకృతిక అనుభవాన్ని కలిగించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.ఇప్పటివరకు 50 శాతం పనులు పూర్తి కాగా, మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ పనులను పూర్తి చేయాలని రైల్వే లక్ష్యంగా పెట్టుకుంది.ఇదిలా ఉంటే వరంగల్ రైల్వే స్టేషన్ నుండి ప్రధాన ప్రాంతాలకు నిత్యం రైళ్ళు తిరుగుతూ ఉంటాయి.వరంగల్ రైల్వే స్టేషన్ చాలా స్పెషల్‌భారతదేశంలోని వివిధ ప్రాంతాలను కలుపుతూ ఉన్న వరంగల్ రైల్వే స్టేషన్ కు చాలా ప్రాధాన్యత ఉంది . ఇది భారీ సంఖ్యలోనే ప్రయాణికులకు సేవలను అందిస్తుంది. కాజీపేట విజయవాడ సెక్షన్ లో ఉన్న ఈ రైల్వే స్టేషన్ 41.09 కోట్ల వార్షిక ఆదాయంతో రోజుకు దాదాపు 32 వేల మంది ప్రయాణికుల రాకపోకలతో సేవలను అందిస్తుంది. అటువంటి రైల్వే స్టేషన్ శోభాయమానంగా అమృత్ భారత్ పథకంలో భాగంగా తీర్చిదిద్దబడుతుంది.

# నాగర్‌కర్నూల్ జిల్లాలో హాస్టల్ సిబ్బంది నిర్వాకం.. అన్నదానం వద్దకు వెళ్లి తినాలని హుకుం



**నాగర్‌కర్నూల్ :**అది ఒక ఎస్టీ బాలుర వసతి గృహం. సాధారణంగా హాస్టల్స్ లో పరిస్థితులు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. అయితే ఈసారి మాత్రం ఘన కార్యానికి ఒడిగట్టారు హాస్టల్ సిబ్బంది. దాదాపు 380 మంది విద్యార్థులు ఉన్న ఆ హాస్టల్ లో శివరాత్రి సందర్భంగా 180 మంది తమ స్వగ్రామాలకు వెళ్ళగా.. 200 మంది మాత్రమే హాస్టల్ లో ఉన్నారు. అయితే ఆ 200 మందికి అన్నం వండకుండా శివరాత్రి సందర్భంగా గుడి దగ్గరకు వెళ్లి అన్నదానం వద్ద తినాలని సూచించారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ దారుణ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం కొండనాగులలో చోటు చేసుకుంది.హాస్టల్ లో ఉన్న 200 మంది విద్యార్థులకు బుధవారం నాడు ఉదయం అల్పాహారంగా అన్నం, చారు వడ్డించారు. అంతా వరకు బాగానే ఉన్న మధ్యాహ్నం, రాత్రి భోజనం కోసం దేవాలయం వద్దకు వెళ్లి అన్నదానం వద్ద తినాలని హుకుం జారీ చేశారు. హాస్టల్ కి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న గుడిబండ శివాలయంలో మధ్యాహ్నం నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి వెళ్లాలని.. రాత్రికి వీరంరాజుపల్లి రోడ్డులోని గంగమ్మ దేవాలయం వద్ద పెట్టే భోజనం తినాలని విద్యార్థులకు చెప్పి వంట చేయడం మానేశారు.అయితే విధిలేక ఆలయాల వద్దకు వెళ్లిన విద్యార్థులకు చేదు అనుభవమే ఎదురైంది. భక్తులు తిన్నాకే తినాలని ఆలయ నిర్వాహకులు చెప్పడంతో విద్యార్థులకు షాక్ తగిలింది. భక్తులు తినే వరకు ఆగి కొందరు పెట్టింది తినగా... సగం మందికి పైగా విద్యార్థులు తినకుండా మిగిలిపోయినట్టు చెబుతున్నారు. ఈ క్రమంలోనే గురువారం ఉదయం పాఠశాలలో విద్యార్థులు నీరసంగా కనిపించడంతో ఉపాధ్యాయులు ఆరా తీయడంతో విషయం బయటపడింది.200 మంది విద్యార్థులు హాస్టల్ లో ఉన్నప్పుడు భోజనం వండకుండా.. అన్నదానం వద్ద తినమని పంపించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. భోజనం కోసం కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆలయానికి విద్యార్థులను నడుచుకుంటూ వెళ్లాలని చెప్పడమేంటని ఫైర్ అవుతున్నారు. ఈ ఘటనపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సదరు హాస్టల్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# శుభవార్త.. ఇకపై రైల్వేస్టేషన్లలో తెలంగాణా ఉత్పత్తులు, వారికి పండుగే!



**ఖమ్మం:**తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాలలో పనిచేస్తున్న మహిళలకు ఊతమిచ్చేందుకు సిద్ధమైంది. స్వయం సహాయక బృందాలలో ఉండే మహిళలు ఉపాధి పొందే లాగా సరికొత్త నిర్ణయాన్ని తీసుకుంది. త్వరలో రానున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం కానుకగా మహిళలకు శుభవార్త చెప్పింది తెలంగాణ ప్రభుత్వం.తెలంగాణా మహిళలకు శుభవార్తతెలంగాణ రాష్ట్రంలోని రైల్వే స్టేషన్లలో మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తులకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. మొదటి విడతలో 14మహిళా స్టాల్స్ ను, రెండవ విడతలో 36మహిళా స్టాళ్లను ప్రారంభించాలని రాష్ట్రప్రభుత్వం ఒక ప్రణాళికను రూపొందించింది. తెలంగాణ రాష్ట్రంలో మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించడం కోసం సచివాలయం, కలెక్టరేట్లు, పర్యాటక ప్రాంతాలలో మహిళా ఉత్పత్తుల స్టాల్స్ ను ఏర్పాటు చేసి కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.రైల్వే స్టేషన్ లలో మహిళా స్టాల్స్ ఏర్పాటుకు మంత్రి సీతక్క ఆదేశంతాజాగా రైల్వే స్టేషన్లలో కూడా వీటిని ఏర్పాటు చేసి రైలు ప్రయాణికులకు తెలంగాణ ఇంటి వంటలు రుచి చూపించాలని, మహిళల ద్వారా తయారవుతున్న అనేక చేనేత ఉత్పత్తులను కూడా అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ మేరకు స్టాల్స్ ను ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. తెలంగా ణాలో ఈ రైల్వే స్టేషన్ లలో స్టాల్స్‌రైల్వే శాఖ అధికారులతో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సీఈవో దివ్య దేవరాజన్ సంప్రదింపులు జరిపారు. రైల్వే శాఖ అధికారులు కూడా అనుమతి ఇవ్వడంతో ప్రాథమికంగా త్వరలో కొన్ని స్టేషన్లో వీటిని ప్రారంభించనున్నారు. సికింద్రాబాద్ లో పిండి వంటల ఉత్పత్తులను స్టాల్స్ పెట్టనున్నారు. ఖమ్మంలోనూ, సిర్పూర్ లోను పిండి వంటల ఉత్పత్తులు, భద్రాచలంలో పచ్చళ్ళు, వరంగల్లో చిరుధాన్యాలు, కరీంనగర్ లో చిరుధాన్యాల ఉత్పత్తులు, ఘనపూర్లో చేతి ఉత్పత్తుల స్టాల్స్ పెట్టనున్నారు.తెలంగాణా ఉత్పత్తుల ఖ్యాతి దేశానికి తెలిసేలా ప్లాన్‌శంకర్పల్లి లో జూట్, క్లాత్ బ్యాగ్ లు, చర్లపల్లి లో మట్టి కప్పులు, నీళ్ల సీసాలు, కడాయిలు వంటి ఉత్పత్తులు జనగామలో టవల్స్, చేతిరుమాళ్ళు, పోచంపల్లిలో చేనేత ఉత్పత్తులు, వికారాబాద్ లో గాజులు, పూసలు, హారాల ఉత్పత్తులు స్టాల్స్ పెట్టనున్నారు. ఇక ఈ స్టాల్స్ ద్వారా రైలు ప్రయాణికులకు వీటిని అందించగలడం మాత్రమే కాకుండా తెలంగాణ ఉత్పత్తుల యొక్క ఖ్యాతి దేశ ప్రజలు అందరికీ తెలిసే అవకాశం ఉంటుంది.మహిళలకు స్వయం ఉపాధివివిధ రాష్ట్రాల నుంచి ఇక్కడ మహిళా సంఘాల ఉత్పత్తులకు ఆర్డర్లు వచ్చే అవకాశం కూడా ఉంటుంది. తద్వారా మహిళల ఆదాయం కూడా పెరుగుతుందని తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఏది ఏమైనా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభవార్త చెప్పనున్న తెలంగాణ ప్రభుత్వం రైల్వే స్టేషన్లో తెలంగాణ ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చి అండగా ఉండాలని నిర్ణయించింది.



## రాష్ట్రంలో మరో ఎయిర్పోర్టుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్!

**హనుమకొండ, ఫిబ్రవరి 28 :** వరంగల్‌లో మామూనూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనిపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటికే ఎయిర్ పోర్టు భూసేకరణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.205 కోట్లు విడుదల చేసింది. ఇప్పటికే 696 ఎకరాల భూ సేకరణ పూర్తవ్వగా మరో 253 ఎకరాలు సేకరించాల్సి ఉంది. కేంద్రంతాజాఉత్తర్వులతోనిర్మాణపనులు ముమ్మరం కానున్నాయి.

## మార్చి 8న జాతీయ లోక్ అదాలత్...



**కరీంనగర్,ఫిబ్రవరి28:** జాతీయ,తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో మార్చి 8న జాతీయ లోక్ అదాలత్లు నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి వెంకటేష్ తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్లో శుక్రవారము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో21వేల పైగా కేసులు కోర్టుల్లో పెండింగ్లో ఉన్నాయని వాటిలో లోక్ అదాల లలో రాజీ చేయదగిన 3120 కేసులను గుర్తించి వాటిలోని 3120 కేసులలో కక్షిదారులకు నోటీసుల జారీ చేసినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్లో రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, బ్యాంక్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద కేసులు కూడా పరిష్కరించనున్నట్లు తెలిపారరు . ఈ లోక్ అదాలత్ లో రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే అప్పీలు ఉండదని సమయం, డబ్బు వృథా కాకుం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజమార్గంగా కక్షిదారులు ఈ లోక్ అదాలత్లను సద్వినియోగ పరి చుకొని వారిపై కేసులను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## అంగరంగ వైభవంగా శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి అమ్మవార్ల రథోత్సవ శోభాయాత్ర



**జగిత్యాల,ఫిబ్రవరి 28 :** మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలో భాగంగా శుక్రవారం శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి రథం పై ఆసీనులను చేశారు. రథాన్ని పలు పుష్పాలతో చక్కగా అలంకరించారు. రథంపై శ్రీ దుబ్బ రాజేశ్వర స్వామి వారిని ఆసీనులు చేసి ప్రత్యేక పూజ నిర్వహించారు, భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకు న్నారు. స్వామి అమ్మవార్ల రథాన్ని గ్రామ వీధుల గుండా ఈ రథాన్ని ఊరేగించారు. విశేష సంఖ్యలో జిల్లా నుంచి భక్తులు పాల్గొని తాళ్లతో లాగుతూ స్వామి అమ్మవార్ల శోభాయాత్రలో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ ఏర్పాటు చేశారు.

## వ్యాపారులు తూకంలో మోసం చేస్తే కఠిన చర్యలు

**జగిత్యాల,ఫిబ్రవరి 28 :** వ్యాపారులు తూకంలో మోసాలకు



పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా తూనికలు కొలతల శాఖ అధికారి అజీజ్ పాషా హెచ్చరించారు. శుక్రవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవలజగిత్యాలలోని రైతు బజార్ ను తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా తూకం వేసే బాటుకు బదులు బండలు వాడుతున్న వ్యాపారులకు జరిమానా విధించామన్నారు. పెట్రోల్ బంకులు కూడా తరచుగా తనిఖీ చేస్తున్నామని వివరించారు.

## పటాన్చెరు పట్టణంలో MPR బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ - సీజన్ 1

**• గ్రాండ్ ఫినాలేలో ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు నగదు బహుమతిని అందజేసిన మాదిరి పృథ్వీరాజ్**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28:** సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పట్టణంలో జరిగిన MPR బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ – సీజన్ 1 గ్రాండ్ ఫినాలే ఘనంగా జరిగింది. ఈ ముగింపు వేడుకలో బీఆర్ఎస్ యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్ ముఖ్య అతిథిగా హాజరై, విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలో Niranjan7 జట్టు విజేతగా నిలవగా, SMR7 రన్నరప్‌గా నిలిచింది.ఈ సందర్భంగా మాట్లాడిన పృథ్వీరాజ్, క్రీడలు యువతలో శారీరక, మానసిక ఉత్సాహాన్ని పెంచడమే కాకుండా, క్రమశిక్షణ, సహనాన్ని అలవర్చుతాయి అని తెలియజేశారు. విజయాలు, ఓటములు సహజమే అయినా స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ అనేది మరింత ముఖ్యమని ఆయన ఆటగాళ్లకు సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి టోర్నమెంట్లకు తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. నిర్వాహకులు మాదిరి పృథ్వీరాజ్ గారిని సన్మానించి, క్రీడా అభివృద్ధికి ఆయన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## వివేకానంద విద్యాలయంలో ఘనంగా CV రామన్ సైన్స్ ఎగ్జిబిషన్ వేడుకలు







**గంగాధర, ఫిబ్రవరి 28:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు.విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన పెంపొందించేందుకు విద్యా,వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ ప్రదర్శనలతో ఆకర్షించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గంగాధర ఏం.ఇ.ఓ ప్రభాకర్ రావు కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థులకు సైన్స్ దినోత్సవం గురించి వివరించారు.పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఆధునిక ప్రపంచంలో సైన్స్ లేని జీవితం ఊహించలేమని ,జీవితంలో సైన్స్ పాత్ర కీలకం మరియు ఈ ప్రపంచాన్ని శాసిస్తున్నది,నడిపిస్తున్నది సైన్స్ మాత్రమే అని ,కొత్త పరిశోధనలు ప్రగతికి బాటలు వేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిల్లల తల్లితండ్రులు పాఠశాల డైరెక్టర్ అనంతరెడ్డి ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు మరియు అధ్యాపకబృందం పాల్గొనడం జరిగింది.

## విద్యార్థుల నైపుణ్యానికి సైన్స్ దోహదం చేస్తుంది

**• ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్**

**• శ్రీచైతన్య టెక్నో స్కూల్లో ఘనంగా "నేషనల్ సైన్స్ డే" వేడుకలు**



**ఖమ్మం, ఫిబ్రవరి 28 :** విద్యార్థుల నైపుణ్యానికి సైన్స్ దోహదం చేస్తుందని శ్రీచైతన్య టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ అన్నారు. ఖమ్మం నగరంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీచైతన్య టెక్నో స్కూల్ లో 'నేషనల్ సైన్స్ డే' వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వారు తయారుచేసిన సైన్స్ ఎగ్జిబిట్స్ ను పాఠశాల ఆవరణలో స్వతాహాగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనిబిసెంట్ కాలేజ్ ఫిజిక్స్ శాస్త్ర విభాగ లెక్చరర్ జి. కిషోర్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ఎగ్జిబిట్స్ అన్ని కూడా చాలా బాగున్నాయని, విద్యార్థులు అద్భుతమైన నైపుణ్యం ప్రదర్శించారన్నారు. పొల్యూషన్ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గుండెలో రక్తనాళాలు మూసుకుపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గ్యాస్ డిటెక్టర్, అటామిక్ మోడల్, కార్బన్ ప్యూరిఫైడ్ ఇన్ ఎయిర్, తక్కువ ఖర్చుతో సోలార్ విద్యుత్తు మీద తయారుచేసిన ఎగ్జిబిట్స్ తనను బాగా ఆకట్టుకున్నాయని, ఇలాంటి ప్రయోగాల వల్ల విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థులు ఎంతో చురుగ్గా పాల్గొని తక్కువ సమయంలో ఎక్కువ ఎగ్జిబిట్స్ తయారు చేశారు. అందులో ప్రతిదీ విలువైనదని, వాటిని తయారు చేసినందుకు విద్యార్థులను ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ నివేదిత, డీన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## మైనారిటీలను పూర్తిగా విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



**గంగాధర ఫిబ్రవరి 28 :** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం బోయిన్పల్లి మండలంలో కేసీఆర్ హయాంలో అన్ని మతాల పండుగలు ఘనంగా జరుపుకున్నాయి మహ్మద్ ఆజ్జు మాజీ మండల కో-ఆప్షన్ సభ్యులు.బోయినిపల్లి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతున్న ఇప్పటివరకు మైనార్టీ శాఖకు మంత్రి పదవి ఇవ్వకపోవడం బాధాకరం అని బోయినిపల్లి మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ ఆజ్జు విమర్శించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు మైనార్టీ డిక్లరేషన్ లో ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పటివరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేని పరిస్థితి నెలకొందని, షాదీ ముబారక్ చెక్కులు సకాలంలో అందక పేద ముస్లిం కుటుంబాలు ఇబ్బందులకు గురవుతున్నాయని పేర్కొన్నారు.రంజాన్ మాసం త్వరలో ప్రారంభం కాబోతున్నా ఇప్పటి వరకు నిధులు కేటాయించలేదని, ఎలాంటి సమీక్ష సమావేశం నిర్వహించలేదు. ఎన్నికల వేళ ముస్లిం మైనారిటీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేసారు.ముస్లింలు పవిత్రంగా జరుపుకునే రంజాన్ పండుగను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదని,ముస్లిం సోదరుల కుటుంబాలకు ఎలాంటి గిఫ్టులు ఇవ్వలేదని మండిపడ్డారు. కానీ, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని, అన్ని మతాల పండుగలు ఘనంగా జరుపుకునేలా నిధులు కేటాయించారని గుర్తు చేశారు.

## గులాం అహ్మద్ హుస్సేన్ సేవలు అభినందనీయం

**• నేటి ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరండి.. • దారుస్సలాంలో బెలూన్లు ఎగురవేసిన ఎంఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శి అహ్మద్ పాషా ఖాద్రి...**



**కరీంనగర్ :** నేటి ఏఐ ఎంఐఎం పార్టీ 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు వేలాదిగా తరలిరావాలని, శనివారం 10గంటలకు దారుస్సలామ్ లో ఉండేట్లుగా ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని ఎంఐఎం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎంఐఎం 67వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని హైదరాబాద్ దారుస్సలాంలో ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా ఎగురవేసే గ్యాస్ బెలూన్ల కార్యక్రమాన్ని, ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ వైసీ ఆదేశాల మేరకు పాషా ఖాద్రి, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పాషా ఖాద్రీ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా నిరాటంకంగా కరీంనగర్ ఎంఐఎం అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ప్రతి ఏడాదికి రెండుసార్లు, పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున ఓసారి, జల్సా రహమతుల్ లిల్ ఆలమీన్ (మీలాద్ నబీ) సందర్భంగా మరోసారి, తన సొంత ఖర్చుతో ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయంలో దారుస్సలాం హెడ్ క్వార్టర్ లో, ఈ బెలూన్ ఎగరవేసే కార్యక్రమం ఆనవాయితీగా వస్తుందన్నారు. గులాం అహ్మద్ హుస్సేన్, ఎంఐఎంపార్టీ పట్ల అంకితభావంతో, అధినేత అసదుద్దీన్ ఒవైసీ, అక్బరుద్దీన్ ఒవైసీ పట్ల అమితమైన అభిమానంతో, ఉదార స్వభావాన్ని ప్రదర్శిస్తారని, ఎమ్మెల్యే పాషా ఖాద్రీ సంతోషం వ్యక్తం చేస్తూ.. గులాం అహ్మద్ హుస్సేన్ ను ఈసందర్భంగా ప్రత్యేకంగా అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం.. అంకిత భావంతో అహర్నిశలు శ్రమించే వారికి పార్టీలో ఖచ్చితంగా గుర్తింపు ఉంటుందన్నారు. నేడు పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంఐఎం నాయకులు యునూస్, సయ్యద్ గౌస్ మొహియుద్దీన్, ఘాలేబ్, ఫహీం, షాకిర్ నహ్దీ, అబ్దుల్లా ఖాన్, షకీలోద్దీన్, తబ్రేజ్, తన్వీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

**• మండల విద్యాధికారి భొనగిరి ప్రభాకర్**

**వెల్గటూర్ :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పాశిగామా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాశిగామ ప్రాథమిక పాఠశాల జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైజ్ఞానిక శాస్త్రానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు తయారుచేసిన అబ్బురపరిచే వర్కింగ్ మోడల్స్ విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆకర్షించాయి. భౌతిక రసాయన జీవశాస్త్ర అంశాలకు సంబంధించి వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థు లు తయారుచేసి ప్రదర్శించారు. వాటి గురించి వివరించారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందని తద్వారా, వివిధ రకాల నైపుణ్యాలు మండల విద్యాధికారి పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ నిర్వహణకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్, ఉపాధ్యాయులు మహేష్ లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సురేందర్ స్వామి, బందెల అనిల్ కుమార్, గుగ్గిల రవీందర్, గంగరాజం, ఉపాధ్యాయులు గోనె సత్తయ్య, రోజా, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# రంగంలో దిగిన దక్షిణ మధ్య రైల్వే



**శ్రీశైలం:**శ్రీశైలం ఎడమగట్టు కాలువ సొరంగంలో చిక్కుకుపోయిన వారి కోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. మొత్తం ఎనిమిది మంది ఉద్యోగులను సురక్షితంగా బయటికి తీసుకుని రావడానికి గత ఆరు రోజులుగా నిరంతరాయంగా శ్రమిస్తోన్నారు నిపుణులు. సంఘటన స్థలానికి చేరుకోవడానికి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియో గిస్తోన్నారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎప్పటికప్పుడు ఈ పనుల గురించి ఆరా తీస్తోన్నారు. స్వయంగా ఎస్ఎల్‌బీసీ వద్ద మకాం వేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని పర్యవేక్షిస్తోన్నారు. రెండు రోజుల్లో సహాయక చర్యలను పూర్తి అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.సహాయక చర్యల్లో భాగంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు సైతం రంగంలోకి దిగారు. ప్రత్యేకంగా నిపుణులు ఇందులో పాల్గొంటోన్నారు. మెటల్ కట్టింగ్‌లో అపారమైన అనుభవం ఉన్న ఉద్యోగులు సహాయక చర్యల్లో పాలుపంచుకుంటోన్నారు. ప్లాస్మా కట్టర్, బ్రోకో కటింగ్ మెషిన్ వంటి పరికరాలను ఉపయోగించి భారీ లోహాలను కత్తిరించడంలో వారికి ఎంతో నైపుణ్యం ఉంది.
సహాయక చర్యలకు ఆటంకంగా పరిణమిస్తోన్న ఇనుము, ఉక్కు ఇతర మెటల్ పరికరాలను తొలగించడం, వాటిని కట్టింగ్ చేయడంలో అనుభవం ఉన్న నిపుణుల బృందాన్ని ఎల్ఎల్‌బీసీ సొరంగం వద్దకు పంపించినట్లు దక్షిణ మధ్య రైల్వే చీఫ్ పబ్లిక్ రిలేషన్ అధికారి ఏ శ్రీధర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ చేసిన విజ్ఞప్తి మేరకు తాము ఈ సహాయక చర్యల్లో భాగస్వామ్యులైనట్లు చెప్పారు.మొత్తం రెండు టీమ్‌లు రంగంలోకి దిగాయి. ఇందులో ఒక టీమ్‌కు దక్షణ మధ్య రైల్వే డివిజినల్ మెకానికల్ ఇంజినీర్ ఎస్ మురళి సారథ్యాన్ని వపి -స్తోన్నారు. ఇందులో- ఒక సీనియర్ ఇంజినీర్, 13 మంది వెల్డర్లు, ఇద్దరు టెక్నీషియన్లు ఉన్నా రు. వీరందరూ కూడా సికింద్రాబాద్, లల్లాగూడ, రాయనపాడు వర్క్‌షాప్‌లకు చెందిన ఉద్యోగులు.

# ఏపీ బడ్జెట్ లో ఉద్యోగులకు దక్కిందేంటి

**అమరావతి:**ఏపీ ప్రభుత్వం 2025-26 వార్షిక బడ్జెట్ ను ప్రవేశ పెట్టింది. రూ 3.22 లక్షల కోట్ల భారీ అంచనాలతో బడ్జెట్ ను ప్రతిపాదించింది. పలు కీలక రంగాలకు కేటాయింపుల్లో ప్రాధాన్యత ఇచ్చింది. సూపర్ సిక్స్ పథకాల్లో రెండింటి అమలు దిశగా నిధులు కేటాయించింది. ఇక, గత ప్రభుత్వంలో ఆర్దిక లోపాలు.. వ్యవస్థల నిర్వహణలో వైఫల్యాల గురించి ఆర్దిక మంత్రి పయ్యావుల తన ప్రసంగంలో వివరించారు. తమ ప్రభుత్వ లక్ష్యాలను స్పష్టం చేసారు. ఈ బడ్జెట్ పైన ప్రభుత్వ ఉద్యోగులు ఆశతో చూసారు. మరి.. ఈ బడ్జెట్ లో ఉద్యోగులకు దక్కిందేంటి.బడ్జెట్ ప్రసంగంలోఆర్దిక మంత్రి పయ్యావుల కేశవ్ తన బడ్జెట్ ప్రసంగంలో రాష్ట్రంలో ఆర్దిక పరిస్థితిని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఆర్దిక నిర్వహణ లో జరిగిన లోపాలను ప్రస్తావించారు. 1995 లో నాడు చంద్రబాబు సీఎం అయిన సమయంలో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితిని గుర్తు చేసారు. ఏపీలో గత ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు సరిగ్గా చెల్లించలేదని చెప్పుకొచ్చారు. తాము అధికారం లోకి వచ్చిన తరువాత ఒక్కొక్కటి సరి చేసుకుంటూ ఆర్దిక వ్యవస్థను గాడిలో పెడుతున్నామని సభ లో వివరించారు. ఈ సమస్యలతో బడ్జెట్ ప్రవేశ పెట్టటం కూడా కష్టమేనని వ్యాఖ్యానించారు. కాగా, తొలి సారి మూడు లక్షల కోట్లకు పైగా అంచనాలతో బడ్జెట్ ను ప్రతిపాదించారు.




ఉద్యోగుల ఆశలపైఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తొమిమ్మిది నెలలకు పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెడుతుండటంతో తమకు సంబంధించిన అంశాల పైన స్పష్టత వస్తుందని ప్రభుత్వ ఉద్యోగులు ఆశించారు. రాష్ట్ర ఆర్దిక పరిస్థితి కారణంగా పీఆర్సీతో సహా.. పెండింగ్ బకాయిలు.. అదే విధంగా రావాల్సిన డీఏల పైన ఉద్యోగులు ఒత్తిడి చేయలేదు. ఈ బడ్జెట్ లో ఉద్యోగుల కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటారనే అంచనాతో ఉద్యోగులు కనిపించారు. జగన్ 2024 ఎన్నికల ముందు పీఆర్సీ కమిషన్ ప్రకటించారు. ఎన్నికల్లో కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత పీఆర్సీ కమిష నర్ రాజీనామా చేసారు. కొత్త పీఆర్సీ ఏర్పాటు కాలేదు. ఇక.. ఈ బడ్జెట్ లో తమకు అనుకూలంగా ప్రకటనలు ఉంటాయని ఉద్యోగులు నిరీక్షించినా ఫలితం కనిపించలేదు.బడ్జెట్ లో ఆర్దిక మంత్రి ప్రధానంగా తాము ఏ రకంగా ఆర్దిక వ్యవస్థను సరి దిద్దుతున్నామనే అంశం వివరించటానికే ప్రాధాన్యత ఇచ్చారు. డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించామని వెల్లడించారు. నిరుద్యోగ భృతిపై స్పష్టమైన ప్రకటన జారీ చేస్తారని భావించినా.. ఆ ఊసే లేదు. స్వర్ణాంధ్ర -2047 లక్ష్యాలను వివరించారు. ఉద్యోగులకు సంబంధించి ప్రత్యేకం గా ఎలాంటి ప్రకటన చేయలేదు. అయితే, ఉద్యోగులు ప్రభుత్వంతో తాము చర్చలు చేస్తామని.. తమకు రావాల్సిన అంశాలను దక్కించుకుంటామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యో గాల నోటిఫికేషన్లు - భర్తీ గురించి ప్రస్తావన లేదు. దీంతో, బడ్జెట్ పైన భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# జగన్ కంటే డబుల్ ఇస్తామని చెప్పి..



**అమరావతి:**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూ టమి ప్రభుత్వం.. ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ ఘాటు విమర్శలు సంధించింది. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేరేలా కనిపించట్లేదని పేర్కొంది.ఈ బడ్జెట్‌పై తాజాగా వైఎస్ ఆర్సీపీ శాసన మండలి సభ్యురాలు వరుదు కళ్యాణి మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై పలు విమర్శనాస్త్రాలను సంధించారు. శుక్రవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆమె బడ్జెట్ కేటాయింపులపై మాట్లాడారు. ఈ ఏడాది బడ్జెట్ రాష్ట్ర ప్రజలను పూర్తిగా నిరాశపరిచిందని అన్నారు.గత బడ్జెట్‌లో కూడా చంద్రబాబు- పవన్ కల్యాణ్ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసిందని వరుద కళ్యాణి గుర్తు చేశారు. నమ్మి ఓట్లు వేస్తే ఇంత దారుణంగా మోసం చేస్తారా అంటూ ఆమె ధ్వజమెత్తారు. వైఎస్ జగన్ కంటే డబుల్ ఇస్తామని ఎన్నికల్లో నమ్మించి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మహిళలను నిలువునా మోసం చేశారని ఆరోపించారు.మహిళా శక్తికి నిధులు కేటాయించామని హోమ్ శాఖ మంత్రి వంగలపూడి అనిత గత బడ్జెట్‌లోనే చెప్పారని అన్నారు. నెలకు 1,500 రూపాయలు ఇస్తామని చెప్పి బడ్జెట్‌లో రూపాయి కూడా కేటాయించలేదంటూ వరుద కళ్యాణి నిప్పులు చెరిగారు. నిరుద్యోగ భృతికి కేటాయింపులు లేవని, ఉచిత బస్సు ఊసే లేదని ధ్వజమెత్తారు.తల్లికి వందనం, అన్నదాత సుఖీభవకు నిధుల కేటాయింపుల్లో భారీగా కోత విధించారని వరుదు కళ్యాణి తప్పుపట్టారు.

# గోరంట్ల మాధవ్ కు మరో షాక్ అంతర్యుద్ధం వార్నింగ్ ఎఫెక్ట్



**అమరావతి:**ఏపీలో గత వైసీపీ ప్రభుత్వంలో ఎంపీగా పనిచేసిన మాజీ సీఐ గోరంట్ల మాధవ్ మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలతో చిక్కుల్లో పడ్డారు. ఇప్పటికే ఆయనపై అత్యాచార బాధి తురాలి పేరు బయటపెట్టారంటూ విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు విచారణకు రావాలని నోటీసులు ఇచ్చారు. అదే సమయంలో ఆయన చేసిన మరో కామెంట్స్ మరింత ఇబ్బందుల్లోకి నెట్టాయి. దీంతో మరో కేసు నమోదుకు అనంతపురం పోలీసులు సిద్ధమవుతున్నారు.గత వైసీపీ ప్రభుత్వంలో రేప్ కు గురైన బాధితుల పేర్లు బయటపెట్టారంటూ ఆయనపై అప్పటి మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు అయింది.

# జగన్ కి నో పవర్ విజయమ్మ పవర్ ఫుల్ స్టేట్మెంట్ !

**గుంటూరు :**వైసీపీ అధినేత మాజీ సీఎం వైఎస్ జగన్ విషయంలో ఆయన సొంత తల్లి వైఎస్ విజయమ్మ సంచలనమైన స్టేట్మెంట్ నే ఇచ్చారు. జగన్ కి నో పవర్ అని ఒక్క మాటలో తేల్చేశారు. ఇంతకీ ఏ సందర్భంలో ఎందుకు ఆమె ఈ విధంగా అన్నారు అన్నది చూస్తే కనుక ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉన్న సరస్వతి పవర్ ల్యాండ్స్ కి సంబంధించిన వివాదం ఎన్సీఎల్టీలోలో న్యాయ విచారణకు వచ్చిన సంగతి విధితమే.తాను సరస్వతి పవర్ ల్యాండ్స్ లో షేర్లను తన చెల్లెలు వైఎస్ షర్మిలకు ప్రేమతో సరస్వతి పవర్ లో రాసిచ్చానని ఇప్పుడు తనకు ఆమెపైన ఎలాంటి ప్రేమ లేదని అందుకే తన కంపెనీ షేర్లు మొత్తం వెనక్కి ఇస్తూ తన పేరిట బదిలీ చేయాలని కోరుతూ వైఎస్ జగన్ ఎన్సీఎల్టీలో పిటిషన్ వేశారు.దీని మీద విచారణ జరుగుతోంది. ఇక వైఎస్ విజయమ్మ ఈ కేసులో తన తరఫున దాఖలు చేసిన అఫిడవిట్ లో కుమారుడు జగన్ మీద అలాగే కోడలు భారతి మీద కూడా విమర్శలు చేసినట్లుగా చెబుతున్నారు. అసలు సరస్వతి పవర్ ల్యాండ్స్ అన్న కంపెనీ తనదేనని విజయమ్మ అఫిడవిట్ లో పేర్కొనడం విశేషం. అంతే కాదు అందులో జగన్ కి కానీ భారతికి కానీ ఎలాంటి వాటాలు కానీ అధికారం కానీ లేనే లేవని ఆమె స్పష్టంగా ప్రకటించారు.మొత్తం షేర్లు తన పేరిట బదిలీ అయ్యాయని అందువల్ల కంపెనీ తనదని ఆమె వాదిస్తూ ఈ అఫిడవిట్ వేశారు ఏ మాత్రం అధికారం అర్హత లేని జగన్ పిటిషన్ ఎలా వేస్తారని ఆమె ప్రశ్నించారు. అందువల్ల ఆ పిటిషనే అనర్హమైనది అని ఆమె



అంటున్నారు.ఇక చూసుకుంటే ఈ మొత్తం వ్యవహారంలో షర్మిలను అనవసరంగా లాగుతున్నారని విజయమ్మ జగన్ భారతీల మీద ఆరోపణలు చేశారు. అలాగే ఎన్సీఎల్టీని తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె ఆరోపించడం విశేషం. జగన్ షర్మిలల మధ్య ఆస్తుల తగదా ఉంటే మధ్యలో తనను తెచ్చి కోర్టులో నిలబెట్టారని విజయమ్మ ఆవేదన వ్యక్తం చేశారు.ఏ తల్లికీ ఇటువంటి పరిస్థితి రాకూడదని ఆమె వాపోయారు. తాను ఉన్న ఈ నిస్సహాయ స్థితికి ఆమె తీవ్ర ఆవేదన చెందారు. ఈ రకమైన పరిస్థితిని తీసుకుని రావడం జగన్ కి భారతికి తగదని ఆమె అఫిడవిట్ లో పేర్కొన్నారు.ఇక సరస్వతి ల్యాండ్ పవర్స్ లో తనకు వచ్చిన వాటాలు అన్నీ చట్టబధమైనవి అని ఆమె స్పష్టం చేశారు. అటువంటిది ఇందులోని వాటాలను షర్మిల భవిష్యత్తు కోసం ఇచ్చాను అని జగన్ చెప్పడం అబద్ధమని ఆమె అఫిడవిట్ లో గట్టిగా చెప్పారు. ఇక సరస్వతి పవర్ కంపెనీలో తనకే మొత్తం 99.75 శాతం వాటాలు ఉన్నాయని జగన్ కి కానీ భారతికి కానీ వాటాలే లేవని ఆమె స్పష్టం చేశారు.మరో వైపు చూస్తే గతంలో జగన్ ఈ విషయం మీద కేసు వేసినపుడు షర్మిలకు అప్పట్లో ఒక అన్నగా అభిమానంతోనే సరస్వతి పవర్ రాసిచ్చానని అయితే ఆమె తన అభిమానాన్ని కోల్పోయారని ఆయన కేసు వేస్తూ కోర్టుకు నివేదించారు. అందుకే తన కంపెనీ తనకు ఇప్పించాలని జగన్ ఎన్సీఎల్టీలో పిటిషన్ వేశారు. అంతే కాదు ఇదంతా తన కుటుంబంలో జరిగిన ఓ ఎంవోయూ ఆధారంగానే తన తల్లి విజయమ్మ పేరుతో ఉన్న వాటాలను బదిలీ చేసినట్లుగా చెప్పారు. కానీ అనధికారికంగా తన తల్లి వాటాలను బదిలీ చేశారని జగన్ ఆరోపించారు.మొత్తం మీద చూస్తే ఈ వివాదం ఆసక్తిని కలిగిస్తోంది. తల్లి చెల్లెలు మీద కోర్టుకు జగన్ వెళ్ళారని ఆయన కు రక్త బంధాలు లేవని ఒక వైపు ప్రత్యర్థి పార్టీలు విమర్శిస్తున్న నేపథ్యం ఉంది. మరో వైపు పీసీసీ ఏపీ చీఫ్ హోదాలో షర్మిల సైతం జగన్ మీద విమర్శలు చేస్తున్నారు. ఇపుడు ఎన్సీఎల్టీలో వేసిన పిటిషన్ లో విజయమ్మ ఏకంగా కుమారుడు జగన్ మీద కోడలు మీద తీవ్ర వ్యాఖ్యలే చేయడం సంచలనం రేపుతోంది. దీని మీద అంతా చర్చకు ఆస్కారం ఏర్పడుతోంది. చూడాలి మరి ఈ కేసు ఏ మలుపు తిరుగుతుందో.

# ఆలపాటి-లక్ష్మణరావు.. గెలుపు గుర్రం ఎవరు ..!



**గుంటూరు, కృష్ణా జిల్లా:**పైకి ప్రశాంతమైన ప్రచారం.. కానీ అంతర్గతంగా నాయకుల మధ్య ఉత్కంఠ! కూటమి పార్టీల్లోనూ ఏ నాయకుడు ఎవరికి సహకరిస్తున్నాడన్న చర్చ!! గ్రాడ్యుయేట్ ఓటరు ఎలాంటి తీర్పు ఇస్తాడోనన్న ఆసక్తి! వెరసి.. ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు.. చివరి దశలో ఉత్కంఠకు గురి చేశాయి. ఆఖరుకు ప్రశాంతంగా ముగిశాయి. ఎత్తులు.. పై ఎత్తులు.. సాధారణ ఎన్నికల్లో ఉన్నట్టుగానే.. ఈ ఎన్నికల్లోనూ స్పష్టంగా కనిపించాయి.దీనిలో ఎవరూ తక్కువ కాదన్నట్టుగానే ఎన్నికల ప్రచారం కూడా జరిగింది. మొత్తంగా.. ఉమ్మడి రెండు జిల్లాల్లో 3.47 లక్షల మంది ఓటర్లు ఇక్కడ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నుకున్నారు. సాయంత్రం 4గంటల తర్వాత కూడా.. లైన్‌లో ఉన్నవారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. అయితే.. గతానికి భిన్నంగా ఇక్కడ ఓటింగ్ శాతం తగ్గిందని పార్టీలు అంచనా వేస్తున్నాయి. ఇక, బరిలో 25 మంది ఉన్నప్పటికీ.. ప్రధాన పోటీ మాత్రం ఇద్దరి మధ్యే సాగింది.కూటమి బలపరచిన మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పీడీఎఫ్ తరఫున మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుల మధ్యే హోరా హోరీగా సాగింది. ఇద్దరూ కూడా ఉద్ధండులే కావడం గమనార్హం. మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన ఆలపాటి ఒకసారి మంత్రిగా కూడా పనిచేశారు. ఈయనకు కూటమి నేతల సహకారం ఉంది. ఇక, కేఎస్ లక్ష్మణరావు.. మూడుసార్లు ఎమ్మెల్సీగా గతంలో విజయం దక్కించుకున్నా రు. ఈయనకు కూడా ఉద్యోగ, ఉపాధ్యాయ వర్గాల్లో మంచి పేరుంది.పైగా.. వైసీపీ మద్దతు ప్రకటించింది. దీంతో ఆలపాటి-లక్ష్మణరావుల మధ్య ఈ ఎన్నిక అత్యంత ఉత్కంఠ గా మారింది. తుది ఎన్నికల పోలింగ్ అంచనాను బట్టి 66 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు తెలిపా రు. ఇది కూడా.. ఉమ్మడి కృష్ణాలోనే ఎక్కువగా పోలింగ్ నమోదైంది. దీనిని బట్టి.. ఆలపాటికి మొగ్గు ఎక్కువగా ఉంటుందన్న అంచనాలు వస్తున్నాయి. కేఎస్ లక్ష్మణరావుకు వైసీపీ మద్దతు ప్రకటించనంత వరకు బాగానే ఉందని.. వైసీపీ ఎంట్రీతో కొంత డ్యామేజీ జరిగిందన్న చర్చ నడుస్తోంది. అయినప్పటికీ ఉద్యోగ వర్గాలు.. కేఎస్‌కు అనుకూలంగానే ఉన్నట్టు తెలిసింది. హోరా హోరీగా సాగిన ఈ పోరులో .అవకాశం ఉంది.

# ఏపీ వార్షిక బడ్జెట్ లో కీలక కేటాయింపులు ఇవే.. మంత్రి షాకింగ్ కామెంట్స్!

**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి 2025-26 వార్షిక బడ్జెట్ కు ఏపీ క్యాబినెట్ ఆమొదం తెలిపింది. అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో రాష్ట్ర మంత్రివర్గ భేటీ జరగగా.. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్ పత్రాలు అందజేశారు. అనంతరం.. మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ క్రమంలో.. బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు.అవును... 2025-26 వార్షిక బడ్జెట్ కు ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అనంతరం.. శాసనసభలో వార్షిక బడ్జెట్ ను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా... రూ.3.22 లక్షల కోట్లతో ఆయన ఈ బడ్జెట్ ను సభ ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా... బడ్జెట్ లో వ్యవసాయానికి రూ.48 వేల కోట్లు కేటాయించారు.ఇదే సమయంలో... అన్నదాత సుఖీభవ కోసం రూ.6,300 కోట్లు, పోలవరం ప్రాజెక్ట్ కోసం రూ.6,705 కోట్లు కేటాయించారు. ఇదే సమయంలో 2025-26 విద్యా సంవత్సరం నుంచి అమలయ్యేలా తల్లికి వందనం కోసం రూ.9,407 కోట్లు కేటాయించడం గమనార్హం. అదేవిధంగా.. ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమానికి భారీగానే కేటాయింపులు చేశారు!ఈ సందర్భంగా స్పందించిన మంత్రి పయ్యవుల కేశవ్... రాష్ట్ర రుణ సామర్థ్యం సున్నాకు చేరుకుందని.. అప్పు తీసుకొనే శక్తి లేని ఏకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలిందని అన్నారు. రాష్ట్ర విభజన కారణంగా రాజధానిని కోల్పోయిన ఏపీకి అమరావతిని ప్రజా రాజధానిగా చేసుకున్నామని.. ప్రజల ఆకాంక్షల మేరకు అక్కడ పనులు పెద్ద ఎత్తున చేపడతామని చెప్పారు. వైసీపీ హయాంలో అన్ని వ్యవస్థలు విధ్వంసం అయిపోయాయని.. ఏపీ ఆర్థిక శాఖ మంత్రి



పయ్యావుల కేశవ్ అన్నారు. ముఖ్యంగా రూపాయి అప్పు కూడా పుట్టని పరిస్థితి ఏర్పడిందని.. ఈ విషయాన్ని నీతి ఆయోగ్ కూడా స్పష్టం చేసిందన్నారు. ఒకవైపు అప్పటి కే గుట్టలుగా పేరుకుపోయిన అప్పులు.. మరోవై పు.. ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తం. ఇలాంటి సమయంలో కూటమి అధికారంలోకి వచ్చిందన్నారు. అత్యంత విపత్కర పరిస్థితిలో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి చంద్రబాబు.. రాష్ట్రాన్ని ఎలా ముందుకు తీసుకువెళ్లాలనే అంశంపై అంతర్మథనం చెందారన్నారు.
అయితే.. అమెరికా వేసిన అణుబాంబుల ధాటికి మసైపోయిన హిరోషిమా లేచి నిలబడినట్టుగా.. ఏపీని నిలబెట్టాలని హిరోషిమాను స్ఫూర్తిగా తీసుకుని పనిచేసినట్టు మంత్రి వివరించారు తాజాగా ఏపీ అసెంబ్లీలో 2025-26 వార్షిక బడ్జెట్‌ను మంత్రి ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా ఆయా పద్దులను వివరిస్తూ.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేంద్రం ఇచ్చిన నిధులను కూడా వైసీపీ ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. పంచాయతీల అధికారాలను కేంద్రీకృతం చేసి.. పంచాయతీ సర్పంచులను బిచ్చగాళ్లుగా మార్చిందని దుయ్యబట్టారు.గత ప్రభుత్వం ప్రశాంతతను దూరం చేసి.. ప్రజలను భయం గుప్పిట్లోకి నెట్టిందన్న మంత్రి పయ్యావుల.. తాము రాగానే శాంతి భద్రతలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ పోలీసు వ్యవస్థను గాడిలో పెడుతున్నామన్నా రు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు %-%బ్రాండ్ ఏపీ%-% నినాదంతో పెట్టుబడులను దూసుకువచ్చే ప్రయత్నంలో సఫలమైనట్టు తెలిపారు. ఇప్పటికే అనేక కంపెనీలు ఒప్పందాలు చేసుకున్నాయని, భవిష్యత్తులోనూ అనేక కంపెనీలు రానున్నాయని వివరించారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్లు పెరిగిపోయాయని.. అదేసమయంలో వైసీపీ హయాంలో పారిశ్రామిక వేత్తలువెళ్లిపోవడంతో పారిశ్రామిక డ్రాపౌట్లు కూడా పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక, ఇప్పుడు సభకు డ్రాపౌట్ ద్వారా.. వైసీపీ తర్వలోనే ప్రజా జీవితం నుంచికూడా డ్రాపౌట్ అయ్యే రోజు త్వరలోనే ఉందని పయ్యావుల వ్యాఖ్యానించారు. చెత్తపన్ను రద్దు చేయడంతోపాటు.. పంచాయతీలకు ఏప్రిల్ 1 నుంచిసంపూర్ణ అధికారాలు ఇవ్వనున్నట్టు చెప్పారు.
ఈ సందర్భంగా... ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో మహారాష్ట్రకు ముంబై, తెలంగాణకు హైదరాబాద్ నగరాల మదిరిగా, వాటికి సరితూగేలా అమరావతిని అభివృద్ధి చేస్తామని పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

# రఘువర్మకే పట్టం.. కూటమి సక్సెస్ అయ్యిందా..!

**ఉత్తరాంధ్ర:**ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించిన జరిగిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏపీటీఎఫ్(ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్) తరఫున పోటీలో నిలిచిన పాకాలపాటి రఘువర్మ విజయం దక్కించుకుంటారన్న సంకేతాలు వస్తున్నాయి. పోలింగ్ అనంతరం.. జరిగిన సర్వేలో మెజారిటీ ఉపాధ్యాయ ఓటర్లు.. ఆయనకే అనుకూలంగా వ్యాఖ్యానించారు. ఇక, ఈ పోటీలో మాజీ ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు పీఆర్టీయూ తరఫున పోటీ చేస్తున్నారు.అదేవిధంగా మరో ముఖ్య నేత కోరెడ్ల విజయగౌరి యూటీఎఫ్ నుంచి బరిలో ఉన్నారు. మరో ఏడుగురు స్వంతంత్రులుగా కూడా పోటీ చేస్తున్నా.. ప్రధాన పోటీ మాత్రం ఈ ముగ్గురి మధ్యే కొనసాగింది. అయితే.. చివరి నాలుగు రోజులు మాత్రం కూటమిమద్దతో రఘువర్మకు సానుకూల సంకేతాలు వచ్చాయి. మంత్రు లు, నాయకులు కూడా ఆయనకు అనుకలంగా ప్రచారం దుమ్మురేపారు. ఒకవైపు సోషల్ మీడి యాలోనూ.. మరో వైపు క్షేత్రస్థాయిలోనూ పర్యటించిన నాయ కులు రఘువర్మకు అనుకూలంగా చక్రం తిప్పారు.ఇక, ఓటింగ్ విషయానికి వస్తే..



గురువారం ఉదయం 8గంటలకు ప్రారం భమైన పోలింగ్ మధ్యాహ్నాన్ని బాగానే పుంజకుంది. మధ్యాహ్నం 2 గంటల సమయానికే 86 శాతం పోలింగ్ నమోదైనట్టు అధికారులు చెప్పారు.

# రోహిత్ కు గాయం..న్యూజిలాండ్ తో మ్యాచ్ లో భారత కెప్టెన్ అతడే?



చాంపియన్స్ ట్రోఫీలో సులువుగా విజయాలు సాధిస్తూ ముందుకు దూసుకెళ్తోంది టీమ్ ఇండియా. వచ్చే ఆదివారం న్యూజిలాండ్ తో చివరి లీగ్ మ్యాచ్ లో తలపడనుంది. ఇప్పటికే మన జట్టు సెమీఫైనల్స్ కు చేరుకుంది. అటు న్యూజిలాండ్ కూడా సెమీస్ కు అర్హత సాధించింది. అయితే, ఈ రెండు జట్ల మధ్య జరిగే మ్యాచ్ విన్నర్ టేబుల్ టాపర్ గా నిలుస్తుంది. తద్వారా గ్రూప్ బిలో రెండో స్థానంలోని జట్టుతో సెమీస్ ఆడుతుంది. ఈ నేపథ్యంలో చివరి లీగ్ మ్యాచ్ రెండు జట్లకూ చాలా కీలకం.కెప్టెన్ ఆడతాడా..?న్యూజిలాండ్ తో మ్యాచ్ లో ఆదివారం కెప్టెన్ రోహిత్ శర్మ బరిలో దిగే అవకాశాలు లేనట్లేనని తెలుస్తోంది. తొడ కండరాలు పట్టేయడంతో రోహిత్ ప్రాక్టీస్ కు దూరంగా ఉన్నాడు. సెమీస్ కు ముందుజాగ్రత్తగా అతడికి న్యూజిలాండ్ తో మ్యాచ్ లో విశ్రాంతి ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ లేదా స్పిన్ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ ను ఆడించే చాన్సుంది.పాకిస్థాన్ తో మ్యాచ్ లోనే రోహిత్ కు కండరాలు పట్టేశాయి. ఫీల్డింగ్ చేస్తున్నప్పుడు బంతిని ఆపేందుకు బౌండరీ వరకు పరుగెత్తిన రోహిత్ అసౌకర్యానికి గురయ్యాడు. దీంతో తాత్కాలిక కెప్టెన్ గా వైస్ కెప్టెన్ శుబ్ మన్ గిల్ బాధ్యతలు నిర్వర్తించాడు. రోహిత్ తిరిగొచ్చి కెప్టెన్సీ చేసినా.. తర్వాత రెండు రోజులు ప్రాక్టీస్ చేయలేదు. స్ట్రెంథ్, కండిషనింగ్ కోచ్, ఫిజియోథెరపిస్ట్ లతో గడిపాడు.గిల్ కే కెప్టెన్సీ..రోహిత్ గనుక ఆడకుంటే గిల్ పూర్తిస్థాయిలో కెప్టెన్సీ చేసే చాన్సుంది. చాంపియన్స్ ట్రోఫీకే గిల్ ను తొలిసారిగా వైస్ కెప్టెన్ గా నియమించారు. దీంతోనే అతడు న్యూజిలాండ్ తో మ్యాచ్ లో కెప్టెన్ గా చేసే చాన్సుంది. గిల్ ఇప్పటికే గత ఏడాది టి20 జట్టు జింబాబ్వే టూర్ లో కెప్టెన్సీ చేశాడు. తొలిసారిగా వన్డే సారథ్యమూ చేపట్టనున్నారు.పెద్ద టోర్నీల సందర్భంగా ఈ తరం స్టార్ ప్లేయర్లు జట్టుకు దూర ంగా ఉండే ప్రయత్నం చేయడం లేదు. రోహిత్ సహజంగా 100 శా తం న్యూజిలాండ్ తో మ్యాచ్ ఆడేందుకే చెప్పొచ్చు.

# ఆఫ్ఘనిస్థాన్-ఆస్ట్రేలియా మ్యాచ్‌కు వర్ష గండం! అదే జరిగితే..




ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా లాహోర్ వేదికగా జరగనున్న ఆఫ్ఘనిస్థాన్ వర్సెస్ ఆస్ట్రేలియా మ్యాచ్‌పై ప్రస్తుతం అందరి దృష్టి నెలకొంది. వర్షం పడే అవకాశం మెండుగా ఉన్న నేపథ్యంలో మ్యాచ్ రద్దైతే ఎవరికి లాభం అన్న చర్చ జరుగుతోంది. ఇంగ్లండ్‌పై విజయంతో దూకుడుమీదున్న ఆఫ్ఘనిస్థాన్ కొత్త చరిత్ర సృష్టించేందుకు పలు వ్యూహాలతో రెడీగా ఉంది. మరోవైపు, కీలక ప్లేయర్లు లేకున్నా ముఖ్యమైన మ్యాచ్‌ల్లో ప్రత్యర్థులకు చుక్కలు చూపించే టీమ్ ఆస్ట్రేలియా గేమ్ ఎలా ఉండబోతోంది అన్న ఉత్కంఠ కొనసాగుతోంది (%ూటస్త్రష్ఘుఅ ఎం ాబర్తీఘ్రీఖు జష్ఘుఎజూఊశీఅం ఎతీశీజూష్ట్రం 2025).లాహోర్‌లో వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ నివేదికలు చెబుతున్నాయి. స్థానిక శాఖ ప్రకారం, అయితే, రోజు గడిచే కొద్దీ వర్షాపాతానికి అవకాశాలు తగ్గుతాయి. సోషల్ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం అక్కడ ఆకాశం మేఘావృతం అయివుంది. దీంతో, తదుపరి ఏం జరుగుతుందని కచ్చితంగా చెప్పలేని పరిస్థితి.'వన్ లాస్ట్ టైమ్' !ఛాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ బీలో ప్రస్తుతం ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా పాయింట్ల పట్టికలో టాప్‌లో ఉన్నాయి. ఒకే వేళ వర్షం కారణంగా మ్యాచ్ రద్దైతే ఆస్ట్రేలియా, ఆఫ్ఘనిస్థాన్‌కు చెరో ఒక పాయింట్ దక్కుతుంది. దీంతో, ఆస్ట్రేలియా 4 పాయింట్లు, ఆఫ్ఘనిస్థాన్ మూడు పాయింట్లకు చేరుకుంటాయి. అంటే, ఆఫ్ఘనిస్థాన్ సెమీస్ బెర్త్ కోల్పోవాల్సి వస్తుందన్న మాట. ఇంగ్లండ్‌తో దక్షిణాఫ్రికా మ్యాచ్ ఓడిపోయినా సెమీస్ ఫలితంపై పెద్దగా ప్రభావం ఉందని, ఆస్ట్రేలియా సెమీస్‌లో కాలుపెట్టడం ఖాయమని నిపుణులు చెబుతున్నారు.మ్యాచ్ జరిగితే మాత్రం ఇరు దేశాల మధ్య ఆట రసవత్తరంగా ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి. అంచనాలేమీ లేకుండా ఆటలో దిగిన ప్రత్యర్థులను సర్‌ప్రైజ్ చేయడం ఇటీవల కాలంలో ఆఫ్ఘనిస్థాన్‌కు పరిపాటిగా మారింది. తాము ఇక ఎంత మాత్రం పసికూనలం కాదని ఇప్పటికే ఆ జట్టు పలుమార్లు రుజువు చేసుకుంది. ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ విశ్వరూపమే చూపించింది. 177 పరుగులతో ఇబ్రహీమ్ జద్రాన్, 5 వికెట్లు తీసిన అజ్మతుల్లా ఓమర్‌జాయ్, హాషీదీ సారథ్యం వెరసి ఆఫ్ఘనిస్థాన్‌కు విజయం కట్టపెట్టాయి.

టీమిండియా భారీ విరాళం.. మనసులు గెలిచారు బాస్ఇక ఆస్ట్రేలియాలో కీలక ప్లేయర్లు మిస్సైనా కూడా కంగారూలను తక్కువగా అంచనా వేయలేకూడదేందుకు చరిత్రలో ఎన్నో ఉదంతాలు ఉన్నా యి. అయితే, కంగారుల పేస్ లైనప్ కాస్త బలహీనంగా ఉంది. మిడిల్ ఆర్డర్‌లో కూడా తడ బాటు కనిపిస్తుండటంతో ఆఫ్ఘనిస్థాన్.. తన ప్రత్య ర్థి లోటుపాట్ల ప్రయోజనం పొందేందుకు తప్పనిసరిగావిశ్లేషకుల అభిప్రాయం.

# ఎవరిదో సెమీస్ బెర్త్?

లాహోర్: చాంపియన్స్ ట్రోఫీ గ్రూప్ 'బి'లో తొలి సెమీస్ బెర్త్‌కు రంగం సిద్ధమైంది. శుక్రవారం ఆస్ట్రేలియా–అఫ్గానిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌లో గెలిచిన జట్టు నాకౌట్‌కు వెళ్తుంది. ఆసీస్ ఖాతాలో మూడు పాయింట్లు ఉండగా.. ఇంగ్లండ్‌పై సంచలన విజయంతో అఫ్గాన్ రెండు పాయింట్లతో ఈ రేసులో నిలిచింది. అయితే వర్షం కారణంగా మ్యాచ్ రద్దయితే ఆసీస్ నాలుగు పాయింట్లతో ముందుకెళ్లే అవకాశముంటుంది. కానీ మూడు పాయింట్లతో నిలిచే అఫ్గాన్ దాదాపు నిష్క్రమించినట్టే. ఒకవేళ ఇంగ్లండ్ జట్టు దక్షిణాఫ్రికా (3 పాయింట్లు)పై అతి భారీ విజయం సాధిస్తే.. రన్‌రేట్ ప్రకారం అఫ్గాన్‌కు చాన్స్ ఉంటుంది. ప్రస్తుతానికైతే షాహిదీ సేన ఎనలేని ఆత్మవిశ్వాసంతో ఉంది. బుధవారం అసాధారణ ఆటతీరుతో పటిష్ట ఇంగ్లండ్‌కు ఓటమి రుచి చూపించింది. 200 పరుగులు కూడా కష్టమే అనుకున్న చోట జద్రాన్ వీరోచిత శతకంతో ఏకంగా 300 స్కోరు దాటగలిగింది. అదే ఊపులో ఆసీసను కూడా మట్టికరిపించాలన్న ఆశయంతో ఉన్నారు. 2023 వన్డే వరల్డ్‌కపలో మ్యాక్స్‌వెల్ డబుల్ సెంచరీతో ఆసీస్ టీమ్ అఫ్గాన్‌ను చిత్తుగా ఓడించింది.నేటి మ్యాచ్‌లో ప్రతీకారం తీర్చుకుని ఈ ఫార్మాట్‌లో కంగారూలపై తొలి విజయం అందుకోవాలనుకుంటోంది. అటు ఆసీస్ జట్టు టోర్నీలో ఒక్క మ్యాచే పూర్తిగా ఆడగా, వర్షంతో సౌతాఫ్రికా మ్యాచ్ రద్దయ్యింది. కమిన్స్, స్టార్క్, హాజెల్‌వుడ్, మార్ష్ లేకపోయినా బలంగానే కనిపిస్తోంది. ఇంగ్లండ్‌పై 352 పరుగుల ఛేదనను సునాయాసంగా పూర్తి చేయగలిగింది. పైగా వారం రోజులపాటు విశ్రాంతి లభించడంతో ఆసీస్ ప్లేయర్లు తాజాగా బరిలోకి దిగబోతున్నారు.



హెడ్, స్మిత్ బ్యాట్ ఝుళిపించాల్సి ఉంది. లబుషేన్, ఇన్‌గ్లిస, క్యారీ, మ్యాక్స్‌వెల్‌లతో మిడిలార్డర్ అత్యంత పటిష్టంగా కనిపిస్తోంది.

# బంగారం ధరలు రోజూ ఒకేలా ఎందుకుండవు.. ఈ 5 అంశాలే ప్రధాన కారణం..

రోజు మారిపోగానే బంగారం ధర కూడా మారిపోతూ ఉంటుంది. ఒక్కోసారి ఉన్నట్టుండి ఊహించనంత ఎక్కువగా పెరిగిపోతుంది. ఎందుకిలా జరుగుతుంది.. ఏ కారణాల వల్ల గోల్డ్ రేట్లు రోజుకో విధంగా ఉంటాయి.. బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి అని ఎందుకంటారు.. వీటన్నింటికి కారణం ఈ 5 అంశాలే అంటున్నారు మార్కెట్ నిపుణులు.ప్రతిరోజూ బంగారం ధరలు చెక్ చేసుకునే అలవాటు చాలామందికి ఉం టుంది. కానీ, ఇలా గోల్డ్ రేట్లు రోజుకో విధంగా ఎందుకుంటాయని ఎప్పుడైనా ఆలోచించారా.. హఠాత్తుగా ఒక్కరోజులోనే అమాంతం ధర పైకి ఎగబాకటం.. ఇంకోరోజు తగ్గటం.. ఇలా బంగారం ధరల్లో ప్రతి రోజూ హెచ్చుతగ్గులు నమోదు కావడానికి కారణమేంటి.. మార్కెట్ పరిస్థితి ఎలా ఉన్నా బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా ఇన్వెస్టర్లు ఎందుకు భావిస్తారు. ఈ 5 అంశాలే అందుకు ప్రధాన కారణం.1. అంతర్జాతీయ బంగారం ధరలు : భారతదేశంలో బంగారం ధరలను నిర్ణయించడంలో అంతర్జాతీయ బంగారం ధరలు



గణనీయమైన పాత్ర పోషిస్తాయి. ఎందుకంటే, బంగారాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ ట్రేడ్ చేస్తారు.

# ఒకడేమో దారుణశస్త్రం.. ఒకడేమో మారణశాస్త్రం.. ఇక ప్రచండ యుద్ధమే




ఒకడేమో దారుణశస్త్రం.. అడ్డొచ్చిన బౌలర్లను చితక్కొడుతూ టీమ్‌ను సింగిల్ హ్యాండ్‌తో గెలిపించే బ్యాటర్. వికెట్ల వెనుకా మెరుపు వేగంతో కదులుతూ బ్యాటర్ల వెన్నులో వణుకు పుట్టించే వికెట్ కీపర్. అక్కడితే అయిపోలేదు.. కెప్టెన్‌కు అండగా ఉంటూ టీమ్ గెలుపు కోసం వ్యూహాలు రచించే అపర మేధావి. మొత్తానికి జట్టును అంతా తానై నడిపించే సారథి. మరొకడేమో మారణశాస్త్రం.. గింగిరాలు తిరిగే బంతులతో అవతలి జట్లను ఉక్కిరిబిక్కిరి చేసే స్పిన్నర్. ఎంతటి తోపు బ్యాటర్లనైనా కన్ఫ్యూజ్ చేసి ఔట్ చేసే తెలివైన బౌలర్. అలాంటి ఈ ఇద్దరూ కలిస్తే.. అదీ ఒకే జట్టు తరఫున ఆడితే ఎలా ఉంటుందో ఊహించుకోండి. ఈసారి ఐపీఎల్‌లో అదే జరగబోతోంది. మరి.. ఎవరా ద్వయం? వాళ్లకు అంత బిల్డప్ అవసరమా? అనేది ఇప్పుడు చూద్దాం..చేయి చేయి కలిపి..లెజెండరీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని, దిగ్గజ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మళ్లీ కలిశారు. చేయి చేయి కలిపి బరిలోకి దిగారు. వచ్చే ఐపీఎల్ కోసం వీళ్లిద్దరూ కలసి ప్రాక్టీస్ చేశారు. కొన్నాళ్లుగా ఇతర జట్లకు ఆడుతూ వస్తున్న అశ్విన్ తిరిగి తన సొంత గూడు చెన్నై సూపర్ కింగ్స్‌కు చేరుకున్నాడు. దీంతో ఇద్దరు లెజెండ్స్ కలసి గ్రౌండ్‌లో సందడి చేశారు. చెన్నైలో జరుగుతున్న సీఎస్‌కే క్యాంప్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్, ఫీల్డింగ్ డ్రిల్స్, బౌలింగ్ సాధన చేస్తూ దర్శనమిచ్చారు.పాత రోజుల్ని గుర్తుకుతెస్తూ..సాధారణంగా ధోని ఉంటేనే సీఎస్‌కేను ప్రత్యర్థులు ఆపలేరు. అలాంటిది కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, రవీంద్ర జడేజా, అశ్విన్ లాంటి తురుపుముక్కలు అతడికి తోడుగా ఉంటే ఇంక కప్పు కొట్టకుండా అడ్డుకోవడం కష్టమేననే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. పాత దోస్తులు మళ్లీ కలుసుకోవడం, మళ్లీ ఎల్లో జెర్సీ వేసుకోనుండటం చాలా ఎగ్జయిటింగ్‌గా ఉందని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. వీళ్ల జోరును ఆపడం ఎవరి తరం? అని క్వశ్చన్ చేస్తున్నారు. పాత రోజులు గుర్తుకొస్తున్నాయని.. ధోని–అశ్విన్–జడేజా త్రయాన్ని గ్రౌండ్‌లో చూసేందుకు వెయిట్ చేయలేకపోతున్నామని కామెంట్స్ చేస్తున్నారు.

# స్టన్నింగ్ యార్కర్.. బుమ్రాను గుర్తుచేసిన ఆసీస్ పేసర్



చాంపియన్స్ ట్రోఫీ–2025లో ఆస్ట్రేలియా–ఆఫ్ఘానిస్థాన్ మధ్య ఆసక్తికర పోరు జరుగుతోంది. సెమీఫైనల్ బెర్త్‌ను ఖాయం చేసే మ్యాచ్‌కు గడాఫీ స్టేడియం ఆతిథ్యం ఇస్తోంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన టీమ్ నాకౌట్ చేరే అవకాశం ఉండటంతో రెండు జట్లు ఢీ అంటే ఢీ అంటూ తలపడుతున్నాయి. తగ్గేదేలే అంటూ ఫైట్ చేస్తున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ నెగ్గిన ఆఫ్గాన్ తొలుత బ్యాటింగ్ చేయాలని డిసైడ్ అయింది. అయితే ఆరంభంలోనే ఆ టీమ్‌కు గట్టి షాక్ తగిలింది. కంగారూ యంగ్ పేసర్ స్పెన్సర్ జాన్సర్ కళ్లుచెదిరే యార్కర్‌తో ఆఫ్ఘాన్ ఓపెనర్ రెహ్మానుల్లా గుర్బాజ్ (0)ను వెనక్కి పంపించాడు.బిత్తరపోయాడుజినమ్మశక్యం కాని యార్కర్‌తో గుర్బాజ్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు స్పెన్సర్ జాన్సన్. అతడు వేసిన బంతి గాల్లో స్వింగ్ అవుతూ సరిగ్గా వికెట్లకు ముందు బ్లాక్ హోల్‌లో ల్యాండ్ అయింది. డిఫెన్స్ చేయడానికి కూడా వీలు లేకుండా నేరుగా ల్యాండ్ అవగానే వికెట్లను చెల్లాచెదురు చేసింది. బంతి గాల్లో దిశను మార్చుకొని రావడం, బ్యాట్ కిందకు తీసుకురావడంలో గుర్బాజ్ ఆలస్యం చేయడంతో పడిన వెంటనే వికెట్లను గిరాటేసింది. దీంతో అసలు ఏం జరిగిందో తెలియక ఆఫ్ఘాన్ ఓపెనర్ బిత్తరపోయాడు. ఇదేం బంతి రా నాయనా అంటూ విచిత్రమైన ఎక్స్‌ప్రెషన్ ఇచ్చాడు. ఈ డెలివరీ చూసిన నెటిజన్స్.. బుమ్రాను జాన్సన్ గుర్తుచేశాడని అంటున్నారు. అతడిలాగే స్టన్నింగ్ యార్కర్ వేశాడని చెబుతున్నారు. అయితే ఆసీస్ ఫ్యాన్స్ మాత్రం ఈ బాల్ స్టార్క్ వేసే డెలివరీ అని.. సీనియర్ బౌలర్‌ను జాన్సన్ గుర్తుచేశాడని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ప్రస్తుతం ఆఫ్ఘాన్ 27 ఓవర్లలో 3 వికెట్లకు 131 పరుగులతో ఉంది. సెదీఖుల్లా అతల్ (69 నాటౌట్), హష్మతుల్లా షాహిది (10 నాటౌట్) క్రీజులో ఉన్నారు.

# కివీస్‌తో మ్యాచ్‌కు రోహిత్ దూరం.. టెన్షన్ వద్దు.. రీజన్ వేరే ఉంది



చాంపియన్స్ ట్రోఫీలో బుల్లెట్ పేస్‌తో దూసుకెళ్తోంది టీమిండియా. ఎదురొచ్చిన ప్రత్యర్థిని బుల్డోజర్‌లా తొక్కుకుంటూ వెళ్తోంది. కప్పు కొట్టడమే ధ్యేయంగా తగ్గేదేలే అంటోంది భారత్. రప్పా రప్పా అం టూ అపోజిషన్ టీమ్స్‌ను ఓ పట్టు పడుతోంది. తొలుత బంగ్లాదేశ్‌ను చిత్తు చేసిన రోహిత్ సేన.. మలి మ్యాచ్‌లో దాయాది పాకిస్థాన్‌ను మట్టికరిపించింది. చివరి లీగ్ మ్యాచ్‌కు సిద్ధమవుతోంది మెన్ ఇన్ బ్లూ. సెమీఫైనల్స్‌కు ముందు జరిగే ఈ మ్యాచ్‌లో సారథి రోహిత్ శర్మ ఆడటం లేదని తెలుస్తోంది. అసలు హిట్‌మ్యాన్ ఎందుకు బరిలోకి దిగడం లేదు? అతడి స్థానంలో ఎవర్ని ఆడిస్తారు? అనేది ఇప్పుడు చూద్దాం..రీప్లేస్‌మెంట్ ఎవరు.. తొడ కండరాల నొప్పితో బాధపడుతున్న రోహిత్ శర్మ న్యూజిలాండ్‌తో పోరులో రెస్ట్ తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. బుధవారం టీమ్ మొత్తం ప్రాక్టీస్ చేయగా.. రోహిత్ మాత్రం నెట్స్‌కు రాలేదు. ఫిజియోథెరపిస్ట్, స్ట్రెంగ్త్ అండ్ కండీషనింగ్ కోచ్‌తో కలసి కనిపించాడు. మున్ముందు సెమీస్, ఫైనల్స్ లాంటి కీలక మ్యాచులు ఉన్న నేపథ్యంలో విశ్రాంతి తీసుకోవాలని హిట్‌మ్యాన్ భావిస్తున్నాడట. అతడికి రెస్ట్ ఇస్తే తిరిగి డబుల్ ఎనర్జీతో గ్రౌండ్‌లోకి అడుగు పెడతాడని టీమ్ మేనేజ్‌మెంట్ భావిస్తోందని తెలిసింది. రోహిత్ స్థానంలో పించ్ హిట్టర్ రిషబ్ పంత్‌ను రీప్లేస్ చేస్తారని సమాచారం. పంత్‌ను కాదనుకుంటే స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను కూడా ఆడించే అవకాశాలు ఉన్నట్లు వినిపిస్తోంది.గెలవాల్సిందే..సండే ఫైట్‌లో కివీస్‌తో అమీతుమీ తేల్చుకునేందుకు రెడీ అవుతోంది భారత్. ఆల్రెడీ సెమీస్‌కు క్వాలిఫై అయినందున ఈ మ్యాచ్ రిజల్ట్‌తో రెండు జట్లకు పెద్దగా ఒరిగేదేమీ లేదు. కానీ నాకౌట్ ఫైట్‌కు మరింత ఆత్మవిశ్వాసంతో వెళ్లడం, జట్టులోని బలహీనతలను అధిగమించడం, టీమ్ కాంబినేషన్‌పై మరింత క్లారిటీ కోసం ఈ మ్యాచ్‌ను వినియోగించుకోవాలని చూస్తున్నాయి భారత్–కివీస్.

# సముద్ర తీరంలో ఓ ఊరు.. అక్కడేం జరిగింది



జీవీ ప్రకాష్ కుమార్ హీరోగా నటించిన తాజా సినిమా 'కింగ్స్టన్' తొలి భారతీయ సీ అడ్వెంచర్ ఫాంటసీ సినిమాగా 'కింగ్స్టన్' తెరకెక్కింది. కమల్ ప్రకాష్ దర్శకత్వం వహించారు. జీవీ ప్రకాష్ కుమార్ స్వయంగా నిర్మించడం విశేషం. ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకుల ముందుకు గంగ ఎంటర్టైన్మెంట్స్ అధినేత మహేశ్వర్ రెడ్డి తీసుకొస్తున్నారు. తెలుగు, తమిళ భాషల్లో మార్చి 7న సినిమా థియేటర్లలోకి రానుంది. తాజాగా తెలుగు ట్రైలర్ విడుదల చేశారు.అనగనగా ఓ ఊరు... అది సముద్ర తీరంలో ఉంది. ఆ ఊరిలో ఏదో ఉందని, ఇంకేదో జరుగుతోందని ప్రచారం జరుగుతోంది. 'ఒకరి అత్యాశ ఈ ఊరిని నాశనం చేసింది. మళ్ళీ నువ్వు ఆ తప్పు చేయకు' అని ఎందుకు ఒకరు చెప్పారు... సముద్రంలోకి హీరో ఎందుకు వెళ్ళాడు? ఆ తర్వాత 'ఒడ్డున ఎవరి కోసమో చావడం కంటే ఇక్కడ ఊరి కోసం చావాలి' అని హీరో ఎందుకు చెప్పాడు? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. సముద్రంలోకి హీరో వెళ్ళినప్పుడు అతని దగ్గరకు వచ్చిన దెయ్యాల కథ ఏమిటి? అనేది ఆసక్తికరం. సముద్రంలో సాహసాలను, దెయ్యాలను, ఫాంటసీని కలగలిపి ఒక రకమైన ఉద్వేగాన్ని కలిగించే విధంగా ఈ సినిమా ఉంటుందనే భావాన్ని కలిగించేలా ట్రైలర్ ఉంది. జీవీ ప్రకాష్ కుమార్ సరసన దివ్యభారతి హీరోయిన్ రోల్ చేసిన ఈ సినిమాలో చేతన్, అళగన్ పెరుమాళ్, ఎలాంగో కుమార్ వేల్, రాజేష్ బాలాచంద్రన్, అరుణాచలేశ్వరన్ ఇతర ప్రధాన తారాగణం. సినిమాటోగ్రఫీ: గోకుల్ బినోయ్, మ్యూజిక్: జీవీ ప్రకాష్ కుమార్, నిర్మాణ సంస్థలు: ప్యారలల్ యూనివర్స్ పిక్చర్స్, జి స్టూడియోస్.

# మార్చిలో ఓటీటీ లవర్స్‌కు పండగే.. టాప్ తెలుగు మూవీస్ అన్నీ ఈనెలలోనే..!

ప్రస్తుతం ఓటీటీ, వెబ్ సిరీస్ ల జోరు కొనసాగుతోంది. ఎప్పటిలాగే ఈ వారంలో కూడా రిలీజ్ అయ్యే సినిమాల కోసం మూవీ లవర్స్ ఎదురుచూస్తూ ఉన్నారు. మరి ఈ మార్చిలో రానున్న బ్లాక్ బస్టర్ తెలుగు సినిమాలపై ఓ లుక్కేయండి.

బ్లాక్ బస్టర్ పొంగల్..విక్టరీ వెంకటేష్ లేటెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీ "సంక్రాంతికి వస్తున్నాం" మార్చి 1న ఓటీటీలో రిలీజ్ కానుంది. ఈ మూవీ జీ5లో స్ట్రీమింగ్ కానుంది. విశేషం ఏంటంటే.. అదే రోజు సాయంత్రం 6 గంటలకు జీ తెలుగు టెలివిజన్?లోనూ ఈ మూవీ ప్రసారం కానుంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద రూ.300 కోట్లు పైగా కలెక్ట్ చేసి వెంకటేష్ కెరీర్ లోనే బిగ్గెస్ట్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాలో వెంకటేష్ సరసన ఐశ్వర్య రాజేష్ మరియు మీనాక్షి చౌదరి నటించారు.బుజ్జితల్లి వచ్చేది ఆరోజే..యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య, డాన్సింగ్ క్వీన్



సాయి పల్లవి కాంబోలో వచ్చిన చిత్రం తండేల్. ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది. ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం నమోదు చేసుకుంది. అయితే ఈ మూవీ ఓటీటీ రిలీజ్ పై అధికారిక ప్రకటన రాలేదు. కానీ మార్చి 7న ఓటీటీ రిలీజ్ అంటూ సోషల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. అయితే ఈ సినిమాను తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కు తీసుకొస్తామని ఇటీవల నెట్?ఫ్లిక్స్ వెల్లడించింది. ఇక తండేల్ శాటిలైట్ రైట్స్ హక్కులను జీ తెలుగు ఛానెల్ సొంతం చేసుకుంది.'లైలా' రిలీజ్..విశ్వక్ సేన్, ఆకాంక్ష శర్మ జంటగా రామ్ నారాయణ్ దర్శకత్వంలో సాహు గారపాటి నిర్మించిన చిత్రం 'లైలా'. వాలంటైన్స్ డే సందర్భంగా ఫిబ్రవరి 14న సినిమా రిలీజైంది. అయితే నెగిటివ్ టాక్ తెచ్చుకుని ఫ్లాఫ్ గా నిలిచింది. ఈ సినిమా ప్రైమ్ వీడియోలో స్ట్రీమింగ్ కి రానుంది. త్వరలో లైలా ఓటీటీ ప్రీమియర్ డేట్ అనౌన్స్ చేసే అవకాశం ఉంది.మజాకా' ఓటీటీ:టాలీవుడ్ యంగ్ యాక్టర్ సందీప్ కిషన్ 'మజాకా' మూవీ శివరాత్రి ఫిబ్రవరి 26న సందర్భంగా రిలీజై బాక్సాఫీస్ వద్ద యావరేజ్ గా నిలించింది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్?ఫామ్ జీ5 సొంతం చేసుకుంది. ఈ మూవీ మార్చి లాస్ట్ వీక్ లో ఓటీటీలోకి వచ్చే అవకాశం ఉంది.బ్రహ్మాజీ 'బాపు' :బ్రహ్మాజీ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'బాపు'. ఆమని, బలగం సుధాకర్ రెడ్డి, ధన్య బాలకృష్ణ, మణి ఏగుర్ల, అవసరాల శ్రీనివాస్ పోషించారు.

# పట్టు సడలిన 'సుళల్ - సీజన్ - 2'





ఓటీటీల్లో సీజన్స్ సైతం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. వాటిలో తమిళంలో తెరకెక్కిన 'సుళల్- ద వర్టెక్స్' సీజన్ 1లో జనాన్ని భలేగా మురిపించింది. 2022లో ఎనిమిది ఎపిసోడ్స్ లో అలరించిన 'సుళల్' ఇప్పుడు మరో ఎనిమిది ఎపిసోడ్స్ తో ఫిబ్రవరి 28న జనం ముందు నిలచింది. ఎప్పటిలాగే పలు భారతీయ భాషల్లో ఈ సిరీస్ ను వీక్షించే వీలుంది. అప్పుడు ఇప్పుడు ఈ వెబ్ సిరీస్ కు అమేజాన్ ప్రైమ్ వీడియో వేదికగా నిలచింది. పుష్కర్-గాయత్రి తమ రచనతో క్రియేట్ చేసిన ఈ క్రైమ్ థ్రిల్లర్ బ్రమ్మ.జి (%దీథుఎమ్ఖ +%), అనుచరణ్ మురుగైయన్ దర్శకత్వంలో రూపొందింది.సంబలూర్ అనే గ్రామవాసులు ఏడాదికి ఓ సారి పది రోజుల పాటు అంకాళమ్మ ఉత్సవాలు నిర్వహిస్తూంటారు. ఆ ఉత్సవాల పదిరోజుల్లోనే కథ సాగేలా సీజన్ 1 రూపొందింది. మూడేళ్ళ క్రితం జనం ముందు నిలచిన 'సుళల్' విశేషాదరణ చూరగొంది. అందువల్ల ఇప్పుడు సీజన్ 2ను కూడా వీక్షకులు బాగానే ఆదరిస్తున్నారు. తన చెల్లెలి జీవితం నాశనం చేసిన వాడిని ఇన్ స్పెక్టర్ చక్రవర్తి రివాల్వర్ తీసుకొని నందిని అంతం చేస్తుంది. ఆమెను అరెస్ట్ చేయడంతో సీజన్ 1లోని చివరి భాగం ముగుస్తుంది.సీజన్ 2 మొదటి భాగంలోనే కాళీపట్నం సెంట్రల్ జైలులో నందిని (ఐశ్వర్య రాజేశ్) జీవనంతో మొదలవుతుంది. ఆమెను ఎలాగైనా బయటకు తీసుకురావాలని చక్రవర్తి (కదిర్) ఆశిస్తూంటాడు. తన చెల్లిని నాశనం చేసిన వాడిని ఆమె చంపడంలో తప్పు లేదన్నది అతని భావన. చక్రవర్తిని కన్నతండ్రిలా చూసుకొనే లాయర్ చెల్లప్ప (లాల్) తాను నందిని తరపున వాదించి, ఆమెను ఎలాగైనా బయటకు తీసుకు వస్తానని చెబుతాడు. ఆశ్చర్యంగా చెల్లప్ప హత్యకు గురవుతాడు. ముత్తు అనే ఆమె దగ్గర హత్యాయుధం లభించడంతో చక్రవర్తి, మరికొందరు పోలీసులతో ఆమెను అరెస్ట్ చేస్తాడు. అయితే వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఏడు మంది అమ్మాయిలు చెల్లప్పను నేను చంపానంటే కాదు నేను చంపానంటూ వస్తారు. మరి ఇంతకూ చెల్లప్పను చంపింది ఎవరు? వివిధ ప్రాంతాలకు చెందిన ఎనిమిదిమంది అమ్మాయిలకు, చెల్లప్ప హత్యకు సంబంధమేంటన్నదే మిగిలిన కథ.సీజన్ 1లో లాగే, సీజన్ 2లో ఆరంభం నుంచీ 'సుళల్' ఆకట్టుకుంటూ సాగింది. అయితే మొదటి నాలుడు ఎపిసోడ్స్ ఎంతో రంజుగా సాగడంతో స్పీడుగా ఉన్నట్టు అనిపిస్తుంది. ఆ తరువాతి ఎపిసోడ్స్ చూసేవారి సహనాన్ని పరీక్షించేలా రూపొందాయి. దర్శకులు బ్రమ్మ, అనుచరణ్ టేకింగ్ కు వంక పెట్టలేం కానీ, చివరి నాలుగు ఎపిసోడ్స్ లో కథనం మరీ పేలవంగా ఉండడంతో నత్తనడకలా అనిపిస్తుంది. అంతేకాదు పలు సన్నివేశాల్లో పలు లూప్ హెూల్స్ కనిపిస్తూంటాయి.

# దిల్ రాజుతో బన్నీ మూవీ అదేనా



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు విడదీయరాని బంధం ఉంది. తొలి చిత్రం 'గంగోత్రి' తర్వాత అల్లు అర్జున్ తో 'ఆర్య' మూవీని నిర్మించి మంచి విజయాన్ని కట్టబెట్టాడు దిల్ రాజు. ఆ తర్వాత దిల్ రాజు బ్యానర్ లో 'పరుగు, ఎవడు, డి.జె. దువ్వాడ జగన్నాథమ్' చిత్రాలను బన్నీ చేశాడు. అప్పట్లోనే అల్లు అర్జున్ హీరోగా 'ఐకాన్ : కనబడుట లేదు' అనే సినిమా నిర్మించబోతున్నట్టు దిల్ రాజు ప్రకటించాడు. దానిని శ్రీరామ్ వేణు డైరెక్ట్ చేస్తారనీ అన్నారు. కానీ ఎందుకో అది మాత్రం పట్టాలెక్కలేదు. ఇటీవల విడుదలైన 'పుష్ప-2' బన్నీ ఇమేజ్ అమాంతంగా పెరిగిపోయింది. ఈ సినిమా వరల్డ్ వైడ్ రూ. 1871 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. అల్లు అర్జున్ తదుపరి చిత్రాలపై రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే... తాజాగా అల్లు అర్జున్... దిల్ రాజు బ్యానర్ లో సినిమా చేయడానికి పచ్చజెండా ఊపాడని తెలుస్తోంది. ఇది 'ఐకాన్' మూవీనేనా... లేకపోతే వేరే కథను తీసుకుంటారా అనేది తెలియాల్సి ఉంది. అసలు ఇప్పుడున్న కమిట్ మెంట్స్ మధ్యలో దిల్ రాజుకు బన్నీ డేట్స్ ఇవ్వడమే పెద్ద విషయం అనీ అంటున్నారు. ఈ యేడాది దిల్ రాజు నిర్మించిన రెండు సినిమాలు 'గేమ్ ఛేంజర్', 'సంక్రాంతికి వస్తున్నాం' విడుదల కాగా, మొదటి సినిమా నిర్మాతగా దిల్ రాజుకు చుక్కలు చూపించింది. రెండో సినిమా ఘన విజయం సాధించి, దిల్ రాజు ప్రొడక్షన్ హౌస్ కు కొత్త ఊపిరిలూదింది. ఇలాంటి పరిస్థితుల్లో అల్లు అర్జున్... దిల్ రాజుకు డేట్స్ ఇవ్వడమంటే గ్రేట్ అని సినిమా వర్గాలు చెప్పుకుంటున్నాయి.ఇదిలా ఉంటే... 'పుష్ప-2' రేంజ్ మామూలుగా లేదనే విషయం మరోసారి ప్రూవ్ అయ్యింది. అమెరికన్ పాపులర్ షో 'ఎన్.బి.ఎ.' గేమ్ లో ఛీర్ లీడర్స్ ఏకంగా 'పుష్ప -2'లోని వస్తున్నాయ్ పీలింగ్స్ పాటకు స్టెప్పులేసి అలరించారు. దానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారిపోయింది. ఇండియన్ సినిమా ఒకటి గ్లోబల్ స్టేజ్ లో ఏ పొజిషన్ కు చేరుకుందో చెప్పడానికి ఇదో గొప్ప ఉదాహరణ. ఈ నేపథ్యంలో అల్లు అర్జున్ ఎవరితో సినిమా చేసినా... అది సంచలనం అవుతుందనడంలో లేదు.

# మా జీవితానికి అద్భుతమైన బహుమతి



హీరోయిన్ కియారా అడ్వాణీ నటుడు సిద్ధార్థ్ మల్హోత్ర దంపతులు గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే తాము తల్లిదండ్రులు కాబోతున్నట్లు పరోక్షంగా వెల్లడించారు. బేబీ సాక్స్‌ను చేతుల్లో పట్టుకున్న ఫొటోను ఇన్‌స్టా వేదికగా షేర్ చేశారు. "మా జీవితానికి సంబంధించిన అద్భుతమైన బహుమతి త్వరలో రానుంది" అని ఇంస్టాగ్రామ్ వేదిక పోస్ట్ చేశారు. దీనికి బేబీ ఎమోజీని జత చేశారు. దీనిపై పలువురు నెటిజన్లు స్పందిస్తూ స్టార్ కపుల్‌కు అభినందనలు తెలుపుతున్నారు. రకుల్, కరీనా కపూర్, నేహా ధూపియా, ఏక్తా కపూర్ కియారా దంపతులకి శుభాకాంక్షలు తెలిపారు.'షేర్షా' సినిమా కోసం తొలిసారి వీరిద్దరూ కలిసి నటించారు. ఆ సినిమా చిత్రీకరణ సమయంలోనే స్నేహం ఏర్పడింది. కొంతకాలానికే అది ప్రేమగా మారడంతో కుటుంబ సభ్యుల సమక్షంలో 2023 ఫిబ్రవరి 7న పెళ్లి చేసుకున్నారు. వివాహం తర్వాత కూడా వీరిద్దరూ సినిమాల్లో యాక్ట్ చేస్తున్నారు. కియారా అడ్వాణీ నటించిన 'గేమ్ ఛేంజర్' సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చింది.

# మేడమ్ మీ నడుము చాలా బాగుంది



సోషల్ మీడియా వచ్చిన తరువాత ప్రపంచమే మన చేతిలో ఉన్నట్లుగా ఉంది పరిస్థితి. ఎక్కడ ఏం జరిగిన కూడా క్షణంలోనే సోషల్ మీడియా ద్వారా ప్రపంచం మొత్తం తెలిసిపోతుంది. అయితే సోషల్ మీడియా వల్ల కొన్ని ప్రమాదాలు కూడా ఉన్నాయి. సోషల్ మీడియా వచ్చిన తర్వాత ఎక్కడ నుంచి అయిన ఎవరి పైనైనా విమర్శలు చేయవచ్చు. ముఖ్యంగా సెలబ్రిటీలు అయితే సోషల్ మీడియా ద్వారా చాలా ఇబ్బందులు ఫేస్ చేస్తున్నారు. సోషల్ మీడియా వచ్చిన తర్వాత అభిమానులకు, సినీ తారలకు మధ్య దూరం తగ్గిపోయింది. నేరుగా తమ అభిమాన సినీ తారలతో మాట్లాడే అవకాశం సోషల్ మీడియా కల్పిస్తోంది.దీంతో సెలబ్రిటీలను తమకు నచ్చిన ప్రశ్నలు అడిగేస్తున్నారు.సరిగ్గా ఇలాంటి పరిస్థితే హీరోయిన్ అనన్య నాగళ్లకు ఎదురైంది. మల్లేశం సినిమాతో అనన్య నాగళ్ల తెలుగు తెరకు పరిచయమయ్యింది. ఆ తర్వాత ప్లే బ్యాక్ (2021), వకీల్ సాబ్ (2021) సినిమాల్లో నటించింది. 2019లో సైమా ఉత్తమ మహిళా నటిగా ఎంపికైంది.ఆమె షాదీ అనే షార్ట్ ఫిల్మ్ లో నటించినందుకు గాను ఉత్తమ నటిగా సైమా అవార్డు అందుకుంది.ఈ ఏడేది పొట్టేల్, తంత్ర వంటి సినిమాలతో సందడి చేసింది.అనన్య నాగళ్ల సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత విషయాలతో పాటు సినిమా విశేషాలను, లేటెస్ట్ ఫొటో షూట్‌లను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటుంది.తాజాగా ఈ భామ ఓ ఇంటర్వ్యూలో మాట్లడుతున్న సమయంలో ఇప్పటి వరకు మీకు వచ్చిన బెస్ట్ కంప్లిమెంట్ ఏంటని యాంకర్ ప్రశ్నించారు.

# ఎట్టకేలకు అనురాగ్ కశ్యప్ టాలీవుడ్ ఎంట్రీ సినిమా థియేటర్లు




ప్రముఖ బాలీవుడ్ దర్శక నిర్మాత అనురాగ్ కశ్యప్ మంచి నటుడు కూడా ఉన్నాడు. చాలా చిత్రాలలో అతిథి పాత్రలు చేసిన అనురాగ్ అడపాదడపా కీలక పాత్రలను సైతం హిందీ చిత్రాలలో చేశాడు. అంతేకాదు... ఆరేడేళ్ళ క్రితమే తమిళ చిత్రసీమలోకి 'ఇమైక్కా నోడిగల్'తో ఎంట్రీ ఇచ్చాడు. ఆ తర్వాత 'లియో' అతిథి పాత్రలో మెరిసిన అనురాగ్ కశ్యప్ 'మహారాజ, విడుదలై -2' చిత్రాలలో కీలక పాత్రలు పోషించాడు. విశేషం ఏమంటే గత యేడాది మలయాళంలోనూ 'రైఫిల్ క్లబ్' అనే మూవీతో మల్లూవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చాడు అనురాగ్. అయితే... ఈయన టాలీవుడ్ ఎంట్రీ ఇవ్వడానికి మాత్రం చాలాకాలం పట్టిందనే చెప్పాలి. తాజాగా అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న 'డకాయిట్' మూవీలో ఓ పాత్రను అనురాగ్ కశ్యప్ పోషిస్తున్నాడు.సినిమా థియేటర్లుఅడివి శేష్ నటిస్తున్న పాన్ ఇండియా యాక్షన్ డ్రామా 'డకాయిట్'. ఇందులో తొలుత శ్రుతీహాసన్ హీరోయిన్ గా ఎంపిక చేసినా... ఇప్పుడు ఆ స్థానంలోకి మృణాల్ ఠాకూర్ వచ్చింది. ఈ సినిమాను అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తోంది. సునీల్ నారంగ్ దీనికి సహ నిర్మాత. ఈ మూవీని హిందీ, తెలుగు భాషల్లో ఏక కాలంలో దర్శకుడు షానీల్ డియో తెరకెక్కిస్తున్నాడు. హీరో అడివి శేష్ తో కలిసి డియో కథ, కథనాలను సమకూర్చాడు. ఈ చిత్రంలో ఇన్ స్పెక్టర్ స్వామిగా అనురాగ్ కశ్యప్ నటిస్తున్నాడు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656